# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | TGTEL/25/A1737 | వాస్తవాలే వార్తలుగా..

31.8.2025 ఆదివారం Sunday | సంపుటి (volume): 1 సంచిక (Issue): 80 | పేజీలు : 16 Pages : 16 | వెల రూ. 2.00 | Published from : Hyderabad Circulated to : Telangana








## చైనాలో మోదీకి ఘన స్వాగతం

- షాంఘై సదస్సు కోసం చైనాలోని టియాంజిన్‌కు చేరుకున్న ప్రధాని మోదీ
- విమానాశ్రయంలో ఘనంగా స్వాగతం పలికిన ప్రవాస భారతీయులు
- 'వందేమాతరం', 'భారత్ మాతా కీ జై' నినాదాలతో మార్మోగిన పరిసరాలు
- ఆదివారం చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌తో మోదీ భేటీ
- సోమవారం రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో కీలక సమావేశం
- సరిహద్దు ఉద్రిక్తతల తర్వాత జిన్‌పింగ్‌తో భేటీకి పెరిగిన ప్రాధాన్యం

3



# తెలంగాణ కేబినెట్ సంచలన నిర్ణయం

## రిజర్వేషన్ల పరిమితిని ఎత్తివేయాలని తీర్మానం

### సెప్టెంబర్‌లోగా స్థానిక ఎన్నికల నిర్వహణకు అంగీకారం

### ఎమ్మెల్సీలుగా కోదండరామ్, అజారుద్దీనల పేర్లు సిఫార్సు

తెలంగాణ కేబినెట్ సంచలన నిర్ణయం తీసుకుంది. రిజర్వేషన్ల పరిమితిని ఎత్తివేయాలని నిర్ణయించింది. పంచాయతీ రాజ్ చట్టం2018 సవరణకు ఆమోదం తెలిపిన కేబినెట్.. రిజర్వేషన్ల పరిమితిపై గత ప్రభుత్వం తెచ్చిన ఆర్డినెన్స్ స్థానంలో ఈ అసెంబ్లీలో ప్రత్యేక బిల్లు ప్రవేశ పెట్టాలని నిర్ణయించింది. అసెంబ్లీ తర్వాత ప్రత్యేక జీవో తెచ్చి కులగణన ఆధారంగా తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని చూస్తోంది. మొత్తానికి స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయనే దానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెర దించింది.

**హైదరాబాద్, ఆగస్ట్ 30 :** తాజాగా స్థానిక సంస్థల ఎన్నికల కు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. సెప్టెంబర్‌లో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలో ఎన్నికల కమిషన్‌కు తెలంగాణ ప్రభుత్వం లేఖ రాసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో శనివారం భేటీ అయిన తెలంగాణ కేబినెట్ పలు కీలక నిర్ణయాలు చేసింది.

మిగతా 2 లో





## శాసనసభ షురూ!

- దివంగత ఎమ్మెల్యే గోపీనాథ్‌కు అసెంబ్లీ సంతాపం
- మాగంటి గోపీనాథ్మాస్ లీడర్ అంటూ రేవంత్ నివాళి
- మండలిలో దివంగత సభ్యులకు సంతాప తీర్మానం
- ఉభయ సభలు సోమవారానికి వాయిదా



02




02

## ఏడుగురు మావోల లొంగుబాటు

- ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్




04

## మరోమారు బంగారం, వెండి ధరల పెరుగుదల

10 గ్రాముల బంగారంపై రూ.1640

## పీపీటీ సంప్రదాయం ఎక్కడుంది?

### గతంలో మేం అడిగితే ఇవ్వలేదే అన్న భట్టి


### సమస్యలపై చర్చకు ఎప్పుడూ సిద్ధమన్న శ్రీధర్ బాబు

02

ప్రతిపక్షాలకు అసెంబ్లీలో పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చే సంప్రదాయం లేదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. భారత రాష్ట్ర సమితి హయాంలో తాము పీపీటీకి అవకాశం ఇవ్వాలని లేఖ ఇచ్చినట్లు గుర్తుచేశారు. అప్పుడు తమకు ఎందుకు అవకాశం ఇవ్వలేదని ప్రశ్నించారు.



## కాళేశ్వరంపై మరో పిటిషన్



పీపీటీకు భయం ఎందుకని హరీశ్ రావు ప్రశ్న

02

## రైతులపై స్పందన లేని సీఎం రేవంత్

బీజేపీఎల్పీ నేత ఏలేటి విమర్శలు



.. వివరాలు 3లో




## యూరియా కొరతపై బీఆర్ఎస్ ఆందోళన

- కమిషనర్‌కు వినతి పత్రం సమర్పణ
- సచివాలయం ముందు ఆకస్మిక ధర్నా
- కేటీఆర్, హరీష్ తదితరులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

03



## రెండు రోజులంటే ఎలా?

- కాళేశ్వరంతో చర్చకే ప్రాధాన్యం
- వరదలపై చర్చిద్దామంటే బురదరాజకీయం
- అందుకే బిఎసి నుంచి వాకౌట్ చేశాం
- బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు

# నేటి సాక్షి

TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..




## కాళేశ్వరంపై హరీశ్‌రావు మరోమారు పిటిషన్

**పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌కు భయమెందుకని ప్రశ్న**

**హైదరాబాద్, ఆగస్ట్ 30:** మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు మరోసారి హైకోర్టును ఆశ్రయించారు. కాళేశ్వరం కమిషన్ నివేదికను సస్పెండ్ చేయాలని మధ్యంతర పిటిషన్ దాఖలు చేశారు. అసెంబ్లీలో కాళేశ్వరం కమిషన్ నివేదికను ప్రవేశపెట్టకుండా చూడాలన్నారు. ఈ పిటిషన్ ప్రస్తుతం హైకోర్టు రిజిస్ట్రీ పరిశీలనలో ఉంది. కాళేశ్వరం కమిషన్ నివేదికను కొట్టివేయాలని గతంలోనూ కేసీఆర్, హరీశ్‌రావు పిటిషన్లు దాఖలు చేశారు. పిటిషన్ల ఆధారంగా గతంలో విచారణ చేపట్టిన హైకోర్టు.. నోటీసులు జారీ చేసి వాయిదా వేసింది. అక్టోబర్ ఈ పిటిషన్లపై తదుపరి విచారణ చేపట్టనుంది. తప్పులు చేశారో.. లేదో తేల్చాల్సింది మంత్రులు, కాంగ్రెస్ పార్టీ కాదని హరీశ్‌రావు అన్నారు. అది తేల్చాల్సింది కోర్టులు, ప్రజలు అని పేర్కొన్నారు. కాళేశ్వరంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌కు అవకాశం ఇవ్వట్లేదంటే.. అధికార పక్షం భయపడుతున్నట్లే అని పేర్కొన్నారు. వాస్తవాలు వినడానికి ప్రభుత్వం సిద్ధంగా లేదని విమర్శించారు. పీపీటీకి అవకాశం ఇవ్వడం లేదంటే.. వాస్తవాలను వినడానికి సిద్ధంగా లేరని అర్థం అవుతుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలు అన్ని గమనిస్తున్నారని గుర్తు చేశారు. మంత్రి శ్రీధర్ బాబు మాటలు చూస్తుంటే.. ఆయనకు వాస్తవాన్ని అంగీకరించడం ఇష్టం లేదని తెలుస్తోందని అన్నారు. ఏ విషయం గురించైనా నిజానిజాలు కోర్టులో తెలుస్తాయని హరీష్ రావు స్పష్టం చేశారు.

## పవర్ పాయింట్ సంప్రదాయం ఎక్కడుంది?

**గతంలో మేం అడిగితే ఇవ్వలేదే అన్న భట్టి**

**సమస్యలపై చర్చకు ఎప్పుడూ సిద్ధమన్న శ్రీధర్ బాబు**





**హైదరాబాద్, ఆగస్ట్ 30:** ప్రతిపక్షాలకు అసెంబ్లీలో పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చే సంప్రదాయం లేదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. భారత రాష్ట్ర సమితి హయాంలో తాము పీపీటీకి అవకాశం ఇవ్వాలని లేఖ ఇచ్చినట్లు గుర్తుచేశారు. అప్పుడు తమకు ఎందుకు అవకాశం ఇవ్వలేదని ప్రశ్నించారు. అప్పడు లేని సంప్రదాయం ఇప్పుడు ఎలా ఉ ంటుందన్నారు. ప్రభుత్వం రూ.6,500 కోట్ల వడ్డీ కట్టట్లేదనే భారత రాష్ట్ర సమితి వాదన సరికాదని పేర్కొన్నారు. మరి వడ్డీలు ఆ పార్టీ నేతలు కడుతున్నారా అని ప్రశ్నించారు. ప్రజలను ఎంతోకాలం తప్పుదోవ పట్టించలేరని అన్నారు. మరోవైపు శాసనసభలో కాళేశ్వరంపై పీపీటీకి అవకాశం ఇవ్వాలని భారత రాష్ట్ర సమితి నేతలు డిమాండ్ చేస్తున్నారు. తాము పూర్తి ప్రజాస్వామికంగా వ్యవహరిస్తామని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. అసెంబ్లీ సమావేశాల్లో చర్చకు అందరికీ పూర్తిస్థాయిలో అవకాశం ఇస్తామన్నారు. తప్పులు చేసినవారికి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఎందుకు అని భారత రాష్ట్ర సమితి నేతలను ప్రశ్నించారు. తెలంగాణలోనే కాదు.. దేశం మొత్తం యూరియా కొరత ఉందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. యూరియా కోసం సీఎం రేవంత్‌రెడ్డి కేంద్రానికి లేఖ రాశారని చెప్పారు. కేంద్ర మంత్రులతో మాట్లాడి ఒత్తిడి తెచ్చారన్నారు. తమ ఒత్తిడితోనే యూరియా కొంత సాధించినట్లు- వివరించారు. తెలంగాణ అభివృద్ధే లక్ష్యమని కాంగ్రెస్ ఎమ్మెల్సీ విజయశాంతి అన్నారు. ఆమె పార్టీ నేతలతో కలిసి గన్ పార్క్ వద్ద నివాళి అర్పించి మాట్లాడారు. పదేళ్ల పాలనలో కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని విమర్శించారు. వరదలతో నష్టపోయిన వాళ్లను ఆదుకోవాల్సిన అవసరం ఉంది. ఇందుకోసం అన్ని పార్టీలు ముందుకు రావాలి. కేసీఆర్ ఎందుకు అసెంబ్లీకి రావడం లేదు. ఫామ్ హౌస్‌లో ఉ ండటంలో అర్థం ఏమిటి? అసెంబ్లీకి రాను.. ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని కేసీఆర్‌ను చెప్పమనండని విజయశాంతి అన్నారు.

## ఏడుగురు మావోల లొంగుబాటు




**ములుగు,ఆగస్ట్30:** ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ సమక్షంలో శనివారం నిషేధిత సీపీఐ మావోయిస్టు పార్టీకి చెందిన ఏడుగురు సభ్యులు లొంగిపోయారు. జిల్లా పోలీసులు, సీఆర్పీఎఫ్ బెటాలియన్ అధికారులు ఆదివాసీ ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం సంయుక్తంగా పోరు కన్నా ఊరు మిన్న-మన ఊరికి తిరిగి రండి‘ పేరిట అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, పోలీసు శాఖ కల్పిస్తున్న పునరావాస సదుపాయాల గురించి వివరిస్తున్నారు. వీటి గురించి తెలుసుకున్న నిషేధిత మావోయిస్టు పార్టీలో వివిధ హోదాలలో పనిచేస్తోన్న నలుగురు మహిళలు సహా ఏడుగురు సభ్యులు నక్సలిజాన్ని విడిచిపెట్టి ప్రశాంతమైన జీవితం గడపాలనే ఉద్దేశంతో ఎస్పీ ఎదుట లొంగిపోయారు. వీరిలో ఏరియా కమిటీ- సభ్యుడు(ఆఈః) తాటి ఉంగి, ముగ్గురు పార్టీ సభ్యులు కొడ్మే సుక్కు, పోడి భీమ్, కుంజం వరలక్ష్మి, పద్మం మరో ఇద్దరు ఉన్నారు.

## గుత్తా అధ్యక్షతన బీఏసీ సమావేశం

**హైదరాబాద్,ఆగస్ట్30 :** తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అధ్యక్షతన, ఆయన ఛాంబర్‌లో బిజినెస్ అడ్వైసరి కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, శాసన సభ వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు , డిప్యూటీ- చైర్మన్ బండ ప్రకాష్ , శాసన మండలి ప్రతిపక్షనేత మధుసూధనాచారి, చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి , ఎమ్మెల్సీలు మహేష్ కుమార్ గౌడ్, నెల్లికంటి సత్యం , తెలంగాణ లేజిస్లేచర్ సెక్రెటరీ డా. నరసింహా చార్యులు తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో మండలిలో చర్చించాల్సిన ఎజెండాను ఖరారు చేశారు. మండలికి సంబంధించి ప్రత్యేకంగా బిఏసి సమావేశం నిర్నయం తీసుకోవడం విశేషం.

## శాసనసభ, మండలి సమావేశాలు ప్రారంభం



**హైదరాబాద్, ఆగస్ట్ 30:** తెలంగాణ శాసనసభ, మండలి సమావేశాలు ప్రారంభమయ్యాయి. నాలుగైదు రోజుల పాటు ఈ సమావేశాలు నిర్వహించే అవకాశాలున్నాయి. నూతనంగా ఎన్నికై- శాసనమండలి సభ్యులను మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి సభకు పరిచయం చేశారు. అలాగే ఇటీవల మృతిచెందిన మండలి మాజీ సభ్యులు మాగం రంగారెడ్డి, మాజీ ఎమ్మెల్సీలు రత్నాకర్, రంగారెడ్డి కు సభ నివాళి అర్పించిన అనంతరం సోమవారానికి వాయిదే పడింది. అసెంబ్లీలో మరోవైపు ఇటీవల మృతి చెందిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతికి సబ సంతాపం ప్రకటించింది. గోపీనాథ్ మృతిపట్ల సీఎం రేవంత్‌రెడ్డి శాసనసభలో సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు. విద్యార్థి రాజకీయాల్లో గోపీనాథ్ చురుగ్గా ఉండేవారని ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి గుర్తు చేసుకున్నారు. 1985 నుంచి 1992 వరకు తెలుగు యువత అధ్యక్షుడిగా పని చేశారని, ఎన్టీఆర్‌కు విశ్వాసపాత్రుడిగా గోపీనాథ్‌కు సత్సంబంధాలు ఉండేవన్నారు. విద్యార్థి నేతగా , ప్రజాప్రతినిధిగా, సినీ నిర్మాతగా రాణించారని చెప్పారు. గోపీనాథ్ తనకు మంచి మిత్రుడని, సన్నిహితుడని గుర్తు చేసుకున్నారు. గోపీనాథ్ తనకు చిన్ననాటి నుంచే మిత్రుడని పేర్కొన్నారు. ఆయన మృతి తనను వ్యక్తిగతంగా తీవ్రంగా కలిచివేసిందని గోపీనాథ్ కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. సంతాప తీర్మానం ప్రవేశపెట్టిన సందర్భంగా సీఎం రేవంత్ మాగంటి గోపీనాథ్ జీవన ప్రయాణాన్ని గుర్తు చేసుకున్నారు. రాజకీయంగా పార్టీలు వేరైనా.. వ్యక్తిగతంగా నాకు మంచి మిత్రుడని తెలిపారు. ఆయన విద్యార్థి దశ నుంచే రాజకీయాల్లో చురుకుగా ఉన్నారని అన్నారు. 1983లో ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీలో ఆయన తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించారని.. 1985 నుండి 1992 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తెలుగు యువత అధ్యక్షుడిగా సేవలందించారని తెలిపారు. 1987-88 లో హైదరాబాద్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ- డైరెక్టర్‌గా 1988-93లో జిల్లా వినియోగదారుల ఫోరం సభ్యుడిగా విశేష కృషి చేశారు. గోపీ ఎన్టీఆర్‌కు గొప్ప భక్తుడు. సినీరంగంలోనూ నిర్మాతగా రాణించారు. వరసగా మూడు సార్లు ఎమ్మెల్యేగా ఎన్ని-కై- ఘనత సాధించిన వారిలో మాగంటి గోపీనాథ్ ఒకరని అసెంబ్లీలో సీఎం రేవంత్ తెలియజేశారు. చూడటానికి ఆయన క్లాస్ గా కనిపించినా జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి ఆయన మాస్ లీడర్ అని అన్నారు. గోపీనాథ్ అకాల మరణం వారి కుటుంబానికి తీరని శోకాన్ని మిగిల్చిందని.. ఆయన ఆత్మకు శాంతి కలగాలని భగవంతుణ్ని ప్రార్థిస్తున్నట్లు- పేర్కొన్నారు. మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్‌లు మాట్లాడుతూ గోపీనాథ్‌తో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. గోపీనాథ్‌తో తనకు చిరకాల మిత్రుత్వం ఉందని శ్రీధర్ బాబు అన్నారు. తరవాత కెటిఆర్, ఇతర సభ్యులుఉమాట్లాడుతూ గోపీనాథ్ మృతికి సంతాపం ప్రకటించారు. అనంతరం సభ సోమవారానికి వాయిదా పడింది.

## పేదల కోసం తపించిన మహానేత సురవరం

- ఆయన ఆశయాలు కొనసాగించేందుకు కృషి
- సురవరం సంస్మరణ సభలో సీఎం రేవంత్ రెడ్డి




**హైదరాబాద్, ఆగస్ట్ 30:** పేదల జీవితాలలో మార్పు రావాలని.. వారి కోసం నిరంతరం శ్రమించిన గొప్ప నాయకుడు సురవరం సుధాకర్‌రెడ్డి అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తను నమ్మిన సిద్ధాంతాలను చివరి వరకు ఆచరించిన అవిశ్రాంత యోధుడని కొనియాడారు. సమాజంలో అనాగరికాలు రూపుమాపేలా ఆయన ఎన్నో చైతన్య కార్యక్రమాలు చేపట్టారన్నారు. రవీంద్రభారతిలో నిర్వహించిన సురవరం సుధాకర్‌రెడ్డి సంస్మరణ సభకు సీఎం హాజరయి మాట్లాడారు. మొదటితరంలో సురవరం ప్రతాపరెడ్డి, బూర్గుల రామకృష్ణారావు వంటి వారు పాలమూరు జిల్లాకు వన్నెతెచ్చారు. రెండో తరంలో జైపాల్‌రెడ్డి, సురవరం సుధాకర్‌రెడ్డి వంటివారు రాజకీయాల్లో రాణించారు. జైపాల్‌రెడ్డి దక్షిణ భారత్ నుంచి ఉత్తమ పార్లమెంటేరియన్‌గా ఎన్నికైన యువ ఎంపీగా ప్రజల్లో నిలిచిపోయారని అన్నారు. అదే కోవలో సురవరం సుధాకర్‌రెడ్డి కూడా గుర్తింపు తెచ్చుకున్ననేత అన్నారు. సిపిఐ కార్యార్శిగా, ఎంపిగా ఆయన చిరస్మరణీయ సేవలు అందించారని అన్నారు. ఆయన సిద్ధాంతాలు ప్రజలకు అర్థమయ్యేలా చేస్తాం. ప్రజలకు సురవరం సుధాకర్‌రెడ్డి ఎప్పుడూ గుర్తుండేలా మంత్రివర్గంలో చర్చించి నిర్ణయం తీసుకుంటాం అని అన్నారు. రాజకీయం అంటేనే అధికారం అన్నట్టుగా కొందరు వ్యవహరిస్తున్నారు. అధికారంలో ఉంటాం కానీ, ప్రతిపక్షంగా ఉండలేమన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. ఐదేళ్లు కూడా ప్రతిపక్షంగా వ్యవహరించేందుకు కొందరు ఇష్టపడట్లేదని పరోక్షంగా బిఆర్ఎస్‌పై విసుర్లు విసిరారు. కమ్యూనిస్టులు మాత్రం ఎన్నేళ్లు అయినా ప్రతిపక్షంలో ఉండేందుకు ఇష్టపడతారు. ప్రజల తరఫున మాట్లాడటం, పోరాడటం పెద్ద బాధ్యత. ప్రస్తుత రాజకీయాల్లో ప్రజల తరఫున పోరాడేందుకు నేతలు ముందుకు రావట్లేదు. సమస్యలపై పోరాడి.. ప్రజావ్యతిరేక ప్రభుత్వాలను దించడంలో కమ్యూనిస్టులు ముందున్నారని సీఎం వ్యాఖ్యానించారు. కేంద్రంలో ఏ ప్రభుత్వం దిగిపోయినా కమ్యూనిస్టులే కారణమని తన నమ్మకం తనదని సిఎం అన్నారు . రవీంద్ర భారతిలో సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభకు హాజరయ్యారు రేవంత్. సురవరం చిత్రపటానికి నివాళి అర్పించారు. కమ్యునిస్టులంటేనే ప్రతిపక్షమని అన్నారు. కమ్యూనిస్టు సిద్ధాంతం,ఆలోచన ఇంకా పెరగాలన్నారు రేవంత్. కమ్యునిజం అంటే లైబ్రరీలో దొరికే పుస్తకం కాదని.. కమ్యూనిస్టులంటేనే ప్రజల కోసం కొట్లాడే వాళ్లని అన్నారు. కమ్యూనిస్టులంటే ప్రజలకు ఓ భరోసా,నమ్మకం ఉ ందన్నారు. సురవరం ఉంటే ఓట్ చోరీపై మరింతగా పోరాడే వారరన్నారు. మహారాష్ట్రలో నాలుగు నెలల్లో కొత్తగా కోటి మంది ఓటర్లు పుట్టుకొచ్చారని ఆరోపించారు సీఎం రేవంత్. బీహార్ లో 65 లక్షల కొత్త ఓట్లు- వచ్చాయని చెప్పారు. ఓట్ల తొలగింపుతో ఈ సమస్యకు పరిష్కారం దొరకదన్నారు. సురవరం చివరి శ్వాస వరకు సీపీఐతోనే ఉన్నారని.. 65 సంవత్సరాల పాటు- ఎర్రజెండా నీడనే ఉన్నారని కొనియాడారు రేవంత్. సురవరం సామాజిక చైతన్యం ఉన్నవారన్నారు. సురవరం సుధాకర్ రెడ్డి సూచనతోనే తెలుగు యూనివర్శిటీకి సురవరం ప్రతాప్ రెడ్డి పేరు పెట్టామన్నారు. సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అధ్యక్షతన జరిగిన సభలో సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా, నారాయణ, మంత్రి జూపల్లి కృష్ణారావు, సీపీఎం నేత బీవీ రాఘవులు, తమ్మినేని వీరభద్రం, గుమ్మడి నర్సయ్య, ప్రొ.హరగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం, బీసీ బిల్లుపై నేడు చర్చ

**మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి**



**హైదరాబాద్,ఆగస్ట్30 :** అసెంబ్లీ సమావేశాలు ఎన్నిరోజులు నిర్వహించాలనే దానిపై ఆదివారం నిర్ణయం తీసుకుంటామని తెలంగాణ శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. శాసనసభ వ్యవహారాల కమిటీ- (బీఏసీ) సమావేశం ముగిసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. కాళేశ్వరం కమిషన్ నివేదికపై ఆదివారం సభలో చర్చ జరుగుతుందన్నారు. బీసీ రిజర్వేషన్ల బిల్లును ఆదివారం సభలో పెడతాం. కాళేశ్వరంపై సభలో భారత రాష్ట్రసమితి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చేందుకు స్పీకరే నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని అన్నారు. అన్ని అంశాలపై చర్చ చేయాలంటే.. నాలుగైదు రోజుల తర్వాత సభ నడుపుతాం. గణేష్ నిమజ్జనం, వరదల దృష్ట్యా సభను వాయిదా వేయాలని శ్రీధర్‌బాబు తెలిపారు. అయితే బీఏసీ సమావేశం నుంచి భారత రాష్ట్ర సమితి వాకౌట్ చేసింది. ఎరువుల కొరత, వరదలు, రైతుల సమస్యలపై చర్చ జరగాలని భారత రాష్ట్ర సమితి నేతలు డిమాండ్ చేశారు. స్పష్టమైన హామీ రాకపోవడంతో బీఏసీ నుంచి ఆ పార్టీ ఎమ్మెల్యేలు వాకౌట్ చేశారు.

## తెలంగాణ కేబినెట్ సంచలన నిర్ణయం


మొదటి పేజీ తరువాయి


స్థానిక ఎన్నికల రిజర్వేషన్లలో పరిమితి ఎత్తివేయాలని కూడా కేబినెట్ నిర్ణయించింది. గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా అజారుద్దీన్, కోదండరాం పేర్లను గవర్నర్‌కు క్యాబినెట్ సిఫార్సు చేసింది. అసెంబ్లీ కమిటీ- హాలులో జరిగిన ఈ మంత్రివర్గ సమావేశంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశంతోపాటు-, ఇటీ-వలి వర్షాలు, వరదలతో నష్టపోయిన రైతులను ఆదుకోవడంపైనా చర్చించారు. పంటలు, రోడ్లు, ఇతర నష్టాలపై కేంద్ర ఆర్థికశాఖ సాయం కోరుతూ తీర్మానం చేశారు. కేబినేట్ వివరాలను మంత్రి పొంగులేటి మీడియాకు వివరించారు. మరోవైపు సెప్టెంబర్ 30లోగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఇప్పటికే హైకోర్టు స్పష్టం చేసిన నేపథ్యంలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి కూడా క్యాబినెట్ నిర్ణయం తీసుకుందని అన్నారు. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు సెప్టెంబర్‌లోగా జరపాలని కోర్డు ఆదేశించింది. మొత్తం రిజర్వేషన్ల పరిమితి 50 శాతానికి మించకూడదని గత ప్రభుత్వం 2018 ఆర్డినెన్స్ తీసుకొచ్చింది. దీనిపై ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం ఆర్డినెన్స్ చేసి గవర్నర్ కు పంపింది. ప్రస్తుతం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు రాష్ట్రపతి దగ్గర పెండింగ్ లో ఉందన్నారు. ముస్లీం కోటా పేరుతో బీజేపీ బిల్లును అడ్డుకుంటోంది. రాష్ట్రపతి ఆమోదం తెలపకుండా ప్రధాని మోదీ సర్కార్ అడ్డుకుంటోంది. కేంద్ర ప్రభుత్వ తీరుకు నిరసనగా 42 శాతం రిజర్వేషన్లకు ఆమోదం తెలపాలని ఢిల్లీలో నిరసన కూడా తెలిపినట్లు వెల్లడంచారు. గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ లుగా కోదండరాం,



అజారుద్దీన్ పేర్లను సిఫారసు చేస్తూ తెలంగాణ కేబినెట్ ఆమోదం తెలిపింది. సుప్రీంకోర్టు తీర్పుతో కేబినెట్ మరోసారి గవర్నర్ కోటా ఎమ్మెల్సీల పేర్లను సిఫారసు చేసింది. అయితే కోదండరాం పేరుతో పాటు- ఈ సారి అమీర్ అలీ ఖాన్ స్థానంలో అజారుద్దీన్ కు స్థానం కల్పించాలని నిర్ణయించారు. ఎమ్మెల్సీలుగా కోదండరాం, ఆమిర్ అలీఖాన్ నియామకాన్ని సవాల్ చేస్తూ బీఆర్ఎస్ నేతలు దాసోజు శ్రవణ్, కుర్ర సత్యనారాయణ 2024 ఆగస్టులో సుప్రీంకోర్టులో సివిల్ అప్లికేషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. ఈ పిటిషన్ ను విచారించిన సుప్రీం కోర్టు.. గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకంలో ప్రొఫెసర్ కోదండరాం, ఆమిర్ అలీ ఖాన్ కేసు విషయంలో 2025 ఆగస్టు 13 న స్టే విధించింది. 2024 ఆగస్టు 14న తాము ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వుల తర్వాత జరిగిన పరిణామాలు ఆ ఉత్తర్వులకు వ్యతిరేకంగా ఉంటే ఎమ్మెల్సీల నియామకాన్ని రద్దు చేస్తామని వ్యాఖ్యానించింది. అయితే.. ఏదైనా తుది ఉత్తర్వులకు లోబడే [illegible]ందని స్పష్టం చేస్తూ.. తదుపరి విచారణను 2025 సెప్టెంబర్ 17కు వాయిదా వేసింది. ఈ క్రమంలో మరోసారి గవర్నర్ కోటా ఎమ్మెల్సీ పేర్లను సిఫారసు చేసింది తెలంగాణ కేబినెట్.. ఎమ్మెల్సీలుగా కోదండరాం, అజారుద్దీన్ పేర్లను ఖరారు చేసింది. అయితే ఈ సారి అమీర్ అలీ ఖాన్ ప్లేసులో అజారుద్దీన్ కు అవకాశం కల్పించింది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో అజారుద్దీన్ కు ఎమ్మెల్సీ ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది. దీంతో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ తరపున కొత్త అభ్యర్థికి అవకాశం రానుంది. ఇకపోతే బీసీ రిజర్వేషన్లపై కేబినెట్‌లో కీలక చర్చ జరిగిందని, అసెంబ్లీలో రిజర్వేషన్ బిల్లులను ఆమోదిస్తాం అని పొంగులేటి అన్నారు. భారీ వర్షాలతో కామారెడ్డి, మెదక్ జిల్లాల్లో భారీ నష్టం వాటిల్లింది. పంట, ఆస్తి, రహదారుల నష్టం అధికంగా జరిగింది. వరద నష్టాన్ని అంచనా వేయాలని అధికారులకు చెప్పాం. వర్షాల వల్ల జరిగిన నష్టం అంచనాల పై సెప్టెంబర్ 4న ఉన్నతాధికారుల సమావేశం నిర్వహిస్తాం అన్నారు. గోలల పాలసీ విధి విధానాలపై చర్చించాం. 2022 - 23 లో రబీ ధాన్యం సేకరణకు టెండర్లు పిలిచారు. మిల్లర్లకు ఇచ్చిన 7లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం రికవరీ కాలేదు.. వారి పై పీడీ యాక్ట్ పెట్టడాని-కై-నా ప్రభుత్వం వెనకాడదు. మత్స్య సహకార సంఘాలకు పర్సనల్ ఇంచార్జీలను నియమించాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. నేషనల్ హైడ్రాలజీ ప్రాజెక్ట్ కు కేబినెట్ ఆమోదం తెలిపిందని అన్నారు.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
ఆదివారం 31 ఆగస్టు 2025 కరీంనగర్ 3


# యూరియా కొరతపై బీఆర్ఎస్ ఆందోళన

- కమిషనర్‌కు వినతి పత్రం సమర్పణ
- సచివాలయం ముందు ఆకస్మిక ధర్నా
- కేటీఆర్, హరీష్ తదితరులను అదుపులోకి తీసుకున్న పోలీసులు



**హైదరాబాద్, ఆగస్ట్ 30:** రైతు సమస్యలు, పంట నష్టం, యూరియా కొరతపై వ్యవసాయ శాఖ కమిషనర్‌కు భారత రాష్ట్ర సమితి నేతలు వినతి పత్రం అందజేశారు. అనంతరం కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. అన్నదాతల సమస్యలను పరిష్కరించాలని బైఠాయించారు. దీంతో కేటీఆర్, హరీశ్‌రావు, నిరంజన్‌రెడ్డితో పాటు పార్టీ ఎమ్మెల్సీలు, నేతలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అంతకుముందు హరీశ్‌రావు మాట్లాడుతూ.. ఏ రాష్ట్రంలోనూ యూరియా సమస్య లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం వల్లే.. తెలంగాణలో కొరత ఏర్పడిందని చెప్పారు. గత ప్రభుత్వంలో కరోనా సమయంలోనూ ఇబ్బంది లేకుండా పంపిణీ చేసినట్లు వివరించారు. భాజపా, కాంగ్రెస్ ఒకరిపై ఒకరు నెపం వేసుకొని తప్పించు కుంటున్నారని దుయ్యబట్టారు. యూరియా పంపిణీ చేతకాకపోతే తప్పుకోవాలన్నారు. తాము రాజకీయాల కోసం రాలేదని.. రైతుల కోసం వచ్చినట్లు



పేర్కొన్నారు. యూరియా కోసం వెళ్తే రైతులపై దాడి చేస్తున్నారని నిరంజన్‌రెడ్డి విమర్శించారు. కొరత సమస్యపై ఒక్కరోజైనా సమీక్ష చేశారా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అన్నదాతలకు కష్టాలు మొదలైన సంగతి తెలిసిందే. నాటి నుంచి నేటి వరకు రైతులకు అండగా నిలుస్తూ.. వారి పక్షాన బీఆర్ఎస్ నేతలు పోరాడుతూనే ఉన్నారు. గత కొద్ది రోజుల నుంచి యూరియా కొరతపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రైతుల కష్టాలపై బీఆర్ఎస్ నేతలు స్పందిస్తూనే ఉన్నారు. ఇవాళ కూడా వ్యవసాయ శాఖ కమిషనర్‌కు యూరియా కొరతను తక్షణమే తీర్చాలంటూ రైతుల తరపున బీఆర్ఎస్ నేతలు వినతిపత్రం సమర్పించామని అన్నారు. ఆ తర్వాత ఎమ్మెల్యే హరీశ్‌రావు నేతృత్వంలో బీఆర్ఎస్ నాయకులు తెలంగాణ సచివాలయాన్ని ముట్టడించారు. సచివాలయం ప్రధాన గేటు- వద్ద బైఠాయించారు. యూరియా కొరత తీర్చాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ క్రమంలో సచివాలయం వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. యూరియా సంక్షోభానికి కారణం కాంగ్రెస్ పార్టీ అంటూ నినాదాలు చేశారు. పండగపూట కూడా రైతన్నలను రోడ్లపై నిలబెట్టింది ఈ ప్రభుత్వం అని ధ్వజమెత్తారు. గణపతి బప్పా మోరియా – కావాలయ్యా యూరియా అంటూ నినదించారు. రైతన్నలకు ఎరువులు సరఫరా చేయలేని కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే దిగిపోవాలని నినాదాలు చేశారు. రైతన్నలకు యూరియా వెంటనే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. రేవంత్ దోషం – రైతన్నకు మోసం అంటూ నినాదాలు చేశారు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు.

# రెండు రోజులంటే ఎలా?

- కాళేశ్వరంతో చర్చకే ప్రాధాన్యం
- వరదలపై చర్చిద్దామంటే బురదరాజకీయం
- అందుకే బిఎసి నుంచి వాకౌట్ చేశాం
- బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు



**హైదరాబాద్, ఆగస్ట్ 30:** రెండు రోజులే అసెంబ్లీ నడిపిస్తామని ప్రభుత్వం అంటోందని, ప్రజా సమస్యలపై చర్చించకుండా పారిపోతున్నారని మాజీ మంత్రి, భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. బీఏసీ నుంచి వాకౌట్ చేసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. వరదల గురించి చర్చిద్దామంటే బురద రాజకీయాలు చేస్తున్నారు. అసెంబ్లీ సమావేశాలు 15 రోజుల పాటు- నిర్వహించాలని బీఏసీలో కోరాం. వరద నష్టాలు, ఎరువుల కొరత, గురుకులాల్లో వందకుపైగా మరణాలు, విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ గురించి అసెంబ్లీలో చర్చించాలని కోరాం అని హరీశ్‌రావు తెలిపారు. వరదల మీద మాట్లాడుదామని అంటే.. వరదలు ప్రాధాన్యత కాదు బురద రాజకీయాలు మాట్లాడుకుందామని కాంగ్రెస్ ప్రభుత్వం అంటున్నదని హరీశ్‌రావు పేర్కొన్నారు. రెండే రోజులు అసెంబ్లీ జరిపి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పారిపోవాలని చూస్తుందని ఆయన ధ్వజమెత్తారు. వరదలు, ఎరువుల మీద చర్చించాలని బీఏసీ సమావేశంలో మేం కోరాం. కానీ ఆ రెండింటి మీద చర్చించరట. అందుకే బీఏసీ నుంచి వాకౌట్ చేశాం. పదేండ్ల బీఆర్ఎస్ హయాంలో లేని సమస్య ఇప్పుడు ఎందుకు వచ్చింది. వరదలు, యూరియా కొరతపై మాట్లాడాలని బీఆర్ఎస్ ప్రతిపాదించింది. ఈ రెండు అంశాలపై మాట్లాడాలని మేం కోరాం. వీటితో పాటు- గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ సరిగా లేక వైరల్ జ్వరాలతో బాధపడుతున్నారు. అంటు- రోగాల మీద, గురుకులాల్లో కనీస సౌకర్యాలపై, ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై, ఫోర్త్ సీటీ పేరు మీద జరుగుతున్న అక్రమాలు.. సీఎం కుటు-ంబ సభ్యుల పాత్రపై, ధాన్యం కుంభకోణంపై.. బాధ్యులపై, ప్రభుత్వ ఉద్యోగుల టీ-ఏ, డీఏలు, పీఆర్సీపై, గోదావరి బనకచర్ల ప్రాజెక్టు వల్ల తెలంగాణకు జరుగుతున్న అన్యాయంపై, హైడ్రా కూల్చివేతలు పేదలు పడుతున్న భాదలు, ప్రభుత్వ ఆస్పత్రుల్లో కనీస సౌకర్యాలపై చర్చించాలని కోరాం. వీటికి ప్రభుత్వం అంగీకరించలేదు. దురదృష్టం ఏంటంటే రెండే రోజులు అసెంబ్లీ జరుపుతామని అంటున్నారు. అంటే ఇవాళ రేపు, ప్రజా సమస్యల మీద చర్చించకుండా సభను వాయిదా వేసుకొని పారిపోతున్నారు అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. ప్రభుత్వ ధోరణి చూస్తే కాళేశ్వరం కమిషన్ రిపోర్టు పెట్టి బురద రాజకీయాలకు పాల్పడే ఆలోచనలో కనబడుతున్నారు. దాని మీద చర్చకు సిద్ధం.. పీపీటీకి అవకాశం ఇవ్వండి.. ఒక్క రోజు కాదు నాలుగు రోజులు మాట్లాడుకుందాం అని చెప్పాం. కానీ కష్టాల్లో ఉన్న రైతులు, వరద బాధితులపై మాట్లాడాలంటే ముందుకు రావడం లేదని కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీశ్‌రావు విమర్శలు చేశారు. రేపు ఒక్క రోజే బీసీ బిల్లు, కాళేశ్వరం రిపోర్టుపై చర్చించి.. తర్వాత అసెంబ్లీ వాయిదా వేసుకుని పోతారట. ప్రజా సమస్యలు, రైతు సమస్యలపై ప్రభుత్వానికి చీమకుట్టినట్టు- కూడా లేదు. ఎరువుల మీద చర్చించడానికి, వరద బాధితులను ఆదుకునేందుకు ముందుకు రావడం లేదు. ప్రజాపాలన అంటే ప్రతిపక్షాల గొంతు నొక్కడమేనా..? ఎజెండా నిర్ణయించకపోవడమేనా..? ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు. అర్థంపర్థం లేకుండా బీఏసీ సమావేశం జరిగింది. కేవలం బురద రాజకీయాలే తమకు ప్రాధాన్యత అన్న ధోరణిలో ప్రభుత్వం ఉందని హరీశ్‌రావు మండిపడ్డారు.

# గోదావరికి పోటెత్తిన వరద

## నీట మునిగిన బాసర వీధులు

ఆదిలాబాద్, ఆగస్ట్ 30: నిర్మల్ జిల్లా బాసర వద్ద గోదావరి నది ఉధృతంగా ప్రవహిస్తోంది. రెండు రోజులుగా వరద పెరగడంతో గోదావరి నుంచి సరస్వతి ఆలయం వరకు ప్రధాన రహదారి జలమయమైంది. వరదనీరు వ్యాసమహర్షి ఆలయానికి, ఆలయ ఆవరణలోని తితిదే గృహాల వరకు చేరుకుంది. ఆలయం వద్ద దుకాణాలు, ప్రైవేటు- లాడ్జీలు, సత్రాలన్నీ నీట మునిగాయి. దీంతో సరుకులు మొత్తం నీటిలో కొట్టుకు పోయాయని దుకాణదారులు విలపించారు. గంగాదేవి, సూర్యేశ్వర శివాలయం, అక్షర కాలనీ, ఎస్‌బీఐ, యూనియన్ బ్యాంక్‌లు జలమయమయ్యాయి. అక్షర కాలనీలో చిక్కుకున్నవారిని ట్రాక్టర్ల సహాయంతో సురక్షిత ప్రాంతాలకు తరలించారు. స్థానిక నాగభూషణ్ విద్యాలయంలో 30 మంది విద్యార్థులు, ఆరుగురు టీ-చర్లు చిక్కుకున్నారు. వరద చుట్టు-ముట్టడంతో భవనం పై అంతస్తుకు వెళ్లి తలదాచుకున్నారు. వారిని బయటకు తీసుకొచ్చేందుకు వెళ్లి మరో 8 మంది కూడా వరదనీటిలో చిక్కుకున్నారు.



# యూరియా కొరతపై బిఆర్ఎస్ డ్రామాలు

## వీరి రాజకీయాలను ప్రజలు గమనిస్తున్నారు

## మండిపడ్డ వ్యవసాయ మంత్రి తుమ్మల



**హైదరాబాద్, ఆగస్ట్ 30:** రాష్ట్రంలో యూరియా కొరత ఉందంటూ ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ చేసిన ఆందోళనపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ఫైర్ అయ్యారు. యూరియా కొరతకు కేంద్ర ప్రభుత్వం కారణమని మీకు తెలియదా అంటూ ప్రశ్నించారు. కేంద్రం వల్ల యూరియా కొరత ఉంటే మాపై విమర్శలు చేస్తారా అని బీఆర్ఎస్ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదంతా కావాలని చేస్తున్న డ్రామాగా ఆయన అభివర్ణించారు. రేవంత్ సర్కార్‌ను బద్నాం చేసేందుకే బీఆర్ఎస్ దిగజారుడు రాజకీయం చేస్తోందని విమర్శించారు. యూరియా స్లపైలో నిర్లక్ష్యంపై కేంద్ర ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ ఎందుకు ప్రశ్నించడం లేదన్నారు. యూరియాపై బీఆర్ఎస్ నేతలది కపట నాటకమని.. బీఆర్ఎస్ నాటకాలను రైతులు నమ్మరని అన్నారు. అనవసరంగా రైతులను రెచ్చగొడుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో యూరియా సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శనివారంబీఆర్ఎస్ నేతలు ఆందోళనకు దిగారు. ముందుగా వ్యవసాయ శాఖ కమిషనర్ కార్యాలయం ముందు ఆందోళనకు దిగిన బీఆర్ఎస్ నేతలు.. యూరియా సమస్యను పరిష్కరించాలని వ్యవసాయ శాఖ కమిషనర్‌కు వినతిపత్రం ఇచ్చారు. అనంతరం తెలంగాణ సచివాలయం ముందు బైఠాయించి ఆందోళన చేశారు. ఈ ధర్నాలో హరీష్ రావు, కేటీ-ఆర్, తదితరులు పాల్గొన్నారు. బీఆర్ఎస్ నేతలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బీఆర్ఎస్ ఆందోళనతో సచివాలయం దగ్గర కాసేపు ఉద్రిక్తత నెలకొంది. దీనిపై మంత్రి తుమ్మల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బిజెపికి అనుకూలంగా బిఆర్ఎస్ కావాలనే ఆందోళన చేస్తోందన్నారు. ఎరువులు సరఫరా చేయని కేంద్రాన్ని నిలదీయకుండా గతంలో తాము అంతా గొప్పలు చేశామని చెప్పుకోవడం సిగ్గుచేటని అన్నారు.



# సీఎం రేవంత్‌తో సీఎస్ భేటీ

**హైదరాబాద్,ఆగస్ట్30 :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు శాసనసభ చాంబర్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా రామకృష్ణా రావు సర్వీసును 7 నెలలు పొడిగిస్తూ ఇటీవల ఉత్తర్వులు జారీ అయిన నేపథ్యంలో ముఖ్యమంత్రి ని కలిశారు. తన సర్వీసును పొడగించినందుకు ఆయన సిఎంను కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

# రైతులపై స్పందన లేని సీఎం రేవంత్

## బీజేపీఎల్పీ నేత ఏలేటి విమర్శలు



**హైదరాబాద్, ఆగస్ట్ 30:** సీఎం రేవంత్ రెడ్డి గాలి మోటర్‌లో తిరుగుతూ గాలి మాటలు మాట్లాడుతున్నారని బీజేపీ శాసన సభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి విమర్శించారు. రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాల పెద్దఎత్తున పంట నష్టం జరిగిందని చెప్పారు. శాసనసభ సమావేశాల్లో భాగంగా అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద పార్టీ ఎమ్మెల్యేలతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. రైతులను కాపాడాలన్న కనీస ఇంకిత జ్ఞానం ముంఖ్యమంత్రికి లేదన్నారు. వేలాది ఎకరాల్లో పంట నష్టం, ప్రాణ నష్టం జరిగిందని, రైతులు నష్ట పోయారని చెప్పారు. ముఖ్యమంత్రికి ఏమాత్రం సోయి లేకుండా అందాల పోటీల మీద, మూసీ నదిపై రివ్యూలు నిర్వహిస్తూ కాలయాపన చేస్తున్నారని ధ్వజమెత్తారు. అసెంబ్లీలో చర్చకు రావాల్సిన అనేక సమస్యలు ఉన్నాయని, మూడు రోజులు మాత్రమే సభను నడపాల్సిన అవసరం ఎందుకొచ్చిందని ప్రశ్నించారు. దీనికి ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలన్నారు. సీఎం చర్చలకు భయపడుతున్నారా అని ప్రశ్నించారు. భేషరతుగా 4 వారాలపాటు- అసెంబ్లీ నిర్వహించాలని, ముఖ్యమంత్రికి దమ్ము, ధైర్యం లేక తప్పించుకు తిరుగుతున్నారని విమర్శించారు.


# గుండెపోటుతో కార్డియాలజీ వైద్యుడు మృతి

## విధుల్లో ఉండగానే కుప్పకూలి మృత్యువాత

**చెన్నై, ఆగస్ట్ 30:** విధుల్లో ఉండగానే తమిళనాడుకు చెందిన కార్డియాక్ సర్జన్ డా.గ్రాడ్లిన్ రాయ్ (39) గుండెపోటుతో ప్రాణాలు కోల్పోయిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. చెన్నైలోని ప్రైవేటు ఆసుపత్రిలో కార్డియాక్ సర్జన్‌గా పనిచేస్తున్న డా. గ్రాడ్లిన్ రాయ్ బుధవారం విధుల్లో భాగంగా ఆసుపత్రి వార్డుల్లో రౌండ్స్‌లో ఉండగా ఒక్కసారిగా గుండెపోటుతో కుప్పకూలిపోయాడు. అతడిని కాపాడడానికి సహోద్యోగులు ఎన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ ఫలితం లేకపోయిందని.. గ్రాడ్లిన్ రాయ్ ప్రాణాలు కోల్పోయారని ఆసుపత్రి అధికారులు పేర్కొన్నారు. కార్డియాలజీపై అవగాహన ఉండి.. అన్నిరకాల జాగ్రత్తలు తీసుకునే కార్డియాక్ సర్జన్ గుండె పోటుతో మరణించడం ఆందోళనకరమైన విషయమని సహచర డాక్టర్లు పేర్కొన్నారు. గ్రాడ్లిన్ రాయ్‌కు ఎలాంటి అనారోగ్య సమస్యలు కూడా లేవన్నారు. యువతలో హఠాత్తుగా సంభవిస్తున్న గుండెపోటు మరణాలకు ఒత్తిడి, దీర్ఘకాలిక పని గంటలే కారణమని పలువురు నిపుణులు అభిప్రాయం వ్యక్తంచేస్తున్నారు.

# ఉర్దూ జర్నలిస్టులకు కంప్యూటర్లు

## ఉర్దూ అకాడమీ చైర్మన్‌తాహిర్ బీన్ హమాస్.



**హైదరాబాద్, ఆగస్ట్ 30 :** ఉర్దూ జర్నలిస్టులకు ప్రభుత్వం నుండి 100 కంప్యూటర్లు సమకూర్చడానికి, వెనుకబడిన తరగతులు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అంగీకరించారని ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హమ్దన్ తెలిపారు. తెలంగాణ మీడియా అకాడమీ హైదరాబాదులో నిర్వహిస్తున్న ఉర్దూ జర్నలిస్టుల పునఃచరణ తరగతుల ప్రారంభ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మీడియా అకాడమీ చైర్మన్ కే.శ్రీనివాస్ రెడ్డి మార్గదర్శకత్వంలో రాష్ట్ర జర్నలిస్టులకు ముఖ్యంగా ఉర్దూ జర్నలిస్టుల నైపుణ్యాన్ని పెంచే విధంగా ఈ శిక్షణా తరగతులు ఉపయోగపడుతున్నాయని అన్నారు. రాష్ట్రంలోని ఉర్దూ జర్నలిస్టుల కోసం ఉర్దూ అకాడమీ ద్వారా సహాయం చేయడానికి తనవంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, మాతృభాషకు తగినంత ప్రేరణ, ఆదరణ ఇవ్వాలని అన్నారు. మీడియా అకాడమీ జిల్లాలలో పనిచేస్తున్న జర్నలిస్టులకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నదని, ఇప్పటి వరకు నాగర్ కర్నూల్, సిద్దిపేట, వరంగల్ జిల్లాలలో తరగతులు నిర్వహించామని, హైదరాబాద్ మీడియా అకాడమీ ఆడిటోరియంలో మేడ్చల్ మల్కాజ్ గిరి, రంగారెడ్డి జిల్లాల జర్నలిస్టులకు, గిరిజన జర్నలిస్టులకు ప్రత్యేకంగా తరగతులు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. సెప్టెంబర్, 3వ తేదీన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఫ్యాక్ట్ చెక్, సైబర్ నేరాలపై ప్రత్యేక వర్క్ షాప్ అకాడమీ నిర్వహిస్తున్నదని ఈ సందర్భంగా తెలియజేశారు. ప్రముఖ ఉర్దూ జర్నలిస్ట్ మాజీద్ మాట్లాడుతూ, జర్నలిస్టులు ఆధునిక టెక్నాలజీని నేర్చుకుంటూ తమ రిపోర్టింగ్లో మెలుకువలు పెంచుకోవాలని అన్నారు. పాత తరంలో జర్నలిస్టు అంటే నిజం తెలిపేవాడు అనే అభిప్రాయము ఉండేదని మెల్లమెల్లగా అది పల్చబడుతున్నదని అన్నారు. కార్యక్రమంలో మీడియా అకాడమీ కార్యదర్శి నాగులపల్లి వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలు...



సంపాదకీయం



# ప్రకృతి విధ్వంసానికి పరాకాష్ట !

ప్రకృతి విధ్వంసంపై ప్రజల్లో చైతన్యం కానరావడం లేదు. మన చేజేతులా ప్రకృతిని నాశనం చేస్తున్నాం. ఫలితం అనుభవిస్తున్నాం. మనం జీవించి ఉండగానే ఎన్నో విపత్తులను చూస్తున్నాం. ఎక్కడిక్కడ చెరువుల విధ్వంసం, ఆక్రమణలతో ఇప్పుడు ఇళ్లలోకి వరదనీరు వచ్చి చేరుతోంది. ఎందుకిలా జరిగిందో, జరుగుతుందో ఆలోచించడం లేదు. ఇల్లూవాకిలీ, పొలంగట్రా నీట మునిగాక ప్రభుత్వాలను నిందిస్తూ సాయం కోసం ఆశగా ఎదురుచూస్తున్నాం. ప్రతి గ్రామంలో వందల ఏళ్ల క్రితం ఉన్న చెరువులను గుట్టలను, వాగులను వంకలను మాయం చేస్తున్నాం. మనకు లాభం జరిగిందా లేదా అన్న కోణంలోనే ఆలోచన చేస్తున్నాం. అదుకే ప్రకృతి ప్రకోపించి మన ఇళ్లనే మనముందే ముంచేస్తోంది. అందుకు తాజా వర్షాలే నిదర్శనం. చెరువుఉల, వంకలు, వాగులు అలాగే ఉండివుంటే వచ్చిన నీరు వచ్చినట్లు మళ్లీ పోయేది. దానికి దారిలేకుండా చేసిన పాపానికి మనం ఫలితం అనుభవిం చాల్సిందే. తెలుగు రాష్ట్రాలతో పాటు ఉత్తరాది రాష్ట్రాల్రు జలప్రళయంతో విలవిల్లాడు తున్నాయి. నిజామాబాద్, మెదక్, కామారెడ్డి, నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాల్లో వరదలకు ప్రకృతి విధ్వంసం కారణమని గుర్తించాలి. ఇకపోతే క్లౌడ్ బరస్ట్‌తో కుంభవృష్టి కురుస్తోంది. ఉత్తరాదిలోని ఉత్తరాఖండ్ లోని రుదప్రయాగ్, చమోలీ జిల్లాల్లో కుంభవృష్టి అనేక గ్రామాలను ముంచెత్తుతోంది. ఉత్తరాఖండ్‌లో తాజాగా మరోసారి క్లౌడ్‌బర్స్ సభవించింది. అనేక చోట్ల ఇళ్లుకూలి అనేకమంది ప్రాణాలు కోల్పోయారు. హిమాచల్‌ప్రదేశ్, జమ్మూకశ్మీర్ రాష్ట్రాల్లో అనేక జిల్లాలకు సంబంధాలు తెగిపోయాయి. జమ్మూకశ్మీర్‌లో ఇప్పటివరకు 40 మంది ప్రాణాలు కోల్పోయారు. శ్రీనగర్, అనంత్‌నాగ్‌ల్లో నదులు ప్రమాదస్థాయిని మించి ఉప్పొంగడంతో, గండ్లుపడి లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. పంజాబ్‌లో గ్రామాలన్నీ జలదిగ్బం ధంలో చిక్కుకున్నాయి. వ్యవసాయ భూములు అదృశ్యమయ్యాయి. దేశ రాజధాని ఢిల్లీలో కూడా భారీ వర్షపాతం నమోదైంది. యమునా నది ఉప్పొంగి ప్రవహిస్తోంది. నైరుతి పవనాల ప్రభావం తీవ్రంగా ఉంటోంది. ఈ ఆగస్టులో ఎప్పుడూ లేనంతగా క్లౌడ్ బరస్ట్ కారణంగా భారీ వర్షాలు ప్రారంభమయ్యాయి. హిమాలయ పర్వత వాలు ప్రాంతాలు ఒరిగిపోయాయి. మైదానప్రాంతాల్లో గట్లు దెబ్బతిన్నాయి. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. పంటపొలాలు నీట మునిగాయి. రైతన్నలు పూర్తిగా రోడ్డున పడ్డారు. తక్కువ సమయాల్లో ఎడతెరిపిలేని కుంభవృష్టి స్థానిక నేలకోతను పెంచుతుంది. కొండచరియలు విరిగిపడి సమీప నివాసాలను ధ్వంసం చేస్తున్నాయి. ఊళ్లకు ఊళ్లే కొట్టుకు పోతున్నాయి. పదుల సంఖ్యలో జనం మృత్యువాత పడుతున్నారు. ఒఇలా ఎందుకు జరుగుతుందో ప్రజలు ఆలోచించాలి. ప్రభుత్వాలు చర్చించాలి. కార్యాచరణకు దిగాలి. ప్రకృతి వైపరీత్యాల నుంచి అనుభవాలు నేర్చుకోవడం లేదు. మనం చేస్తున్న విధ్వంసం గురించి మాట్లాడకుండా, వాటిని విస్మరించి ప్రకృతి విపత్తును అసాధారణమైనదిగా చర్చిస్తున్నాం. కొండచరియలు విరిగి పడడానికి కూడా మనం చెట్లను తొలగించడం, బండలను పగుల గొట్టడం అని తెలుసుకోవడం లేదు. దేశంలోని 16 రాష్ట్రాలు, హిమాలయ రీజియన్ లోని రెండు కేంద్ర పాలిత ప్రాంతాలు, ఈశాన్యంలోని హిమాలయ పర్వత దిగువ భాగాలు, పశ్చిమ కనుమలు ఇవన్నీ కొండచరియలు విరిగిపడే ప్రాంతాలుగా జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా అధ్యయనంలో గుర్తించింది. రోడ్లు, రైల్వే ప్రాజెక్టుల నిర్మాణాలు, ఎలాంటి ప్రణాళిక లేకుండా సాగించే కొండ క్వారీ పనుల కారణంగా కొండచరియలు విరిగిపడడానికి కారణమవుతున్నాయని హెచ్చరించింది. హిమాలయ పర్వత ప్రాంతాల్లో ఇష్టం వచ్చినట్లుగా చెట్లను కూల్చివేశారు. దీంతో కొండలపై ఉన్న సారవంతమైన మట్టి వర్షాలకు కొట్టుకుపోయి, కొండచరియలు విరిగిపడుతున్నాయి. దీంతోపాటు– పంట పొలాల్లోకి, ఇళ్లలోకి బురద ప్రవాహంలా వచ్చిచేరుతోంది. ఎన్నో ప్రాణాలు జలసమాధి అవుతున్నాయి. ఇవన్నీ స్వయం కృతాపరాధాలే. పర్యావరణ సున్నితమైన హిమాలయ రాష్ట్రాల్లో కొండవాలు ప్రాంతాలు అత్యంత బలహీనమైనవని, వాటిని తిరిగి పొందలేమని పర్యావరణ శాస్త్రవేత్తలు ఎన్ని హెచ్చరికలు చేసినా పెడచెవిన పెడుతున్నాం. ప్రజలు, ప్రభుత్వం చేస్తున్న విధ్వంసంగా దీనిని గుర్తించాలి. ప్రభుత్వాలు ఈ విధ్వంసాన్ని అడ్డుకోవడం లేదు. అలాగని ప్రజలు కూడా తమ వైఖరి మార్చుకోవడం లేదు. అంతెందుకు మనదగ్గర పోడు వ్యవసాయంతో అడవులను నరికివేస్తున్నాం. దీనిని అడ్డుకుని అడవులను పెంచాల్సిన బాధ్యతలను విస్మరించి, పోడు రైతులను ప్రోత్సహిసతున్నారు. భారీ వర్షాల కారణంగా భూమి కొతకు గురికావడంతో ఆనకట్టల్లో పూడిక పేరుకుపోతోంది. వరదలతో దిగువ ప్రవాహాలు పెరుగుతున్నాయి. ప్రకృతి వైపరీత్యాలు అదే పనిగా సంభవిస్తున్నాయనడానికి ఇదంతా మానవ తప్పిదమని గుర్తించడం లేదు. అవసరాల కోసం అడవులను నరికివేస్తున్నారు. కొండవాలు ప్రాంతాలను తొలగించడం, పరీవాహక ప్రాంతం కుదించుకుపోవడం, జనాభా పెరిగిపోతుండడం వీటన్నిటి ఫలితం ఎంతటి విధ్వంసాన్ని కలిగిస్తుందో ప్రత్యక్షంగా చూస్తున్నాం. ఈఅనుభవాలను దృష్టిలో పెట్టుకుని ఒక ప్రణాళికతో ప్రకృతి విధ్వంసాన్ని ఆపితే..కొంతయినా తగ్గించు కోవడం సాధ్యం కాగలదు. తరచుగా సంభవిస్తున్న ఈ విపత్తుల నివారణకు ముందస్తు ప్రణాళికలు ఆలోచించడం లేదు. ఇప్పటికీ సమయం మించిపోలేదు. దీనికంతటికీ కారణమైన పలు అంశాలను పరిగణనలోకి తీసుకోవాలి. చెట్లను నరకడం, గుట్ంటలను పిండిచేయడం, కొండవాలు ప్రాంతాలను ధ్వంసం చేసయడం, అడవులను నరకడం తక్షణం ఆపాలి. కాలువుల, చెరువులను పునరుద్దరించాలి. అలాగే జనాభా నియంత్రణ కూడా జరగాలి. ఇదంతా పెరుగుతున్న జనాభా వల్ల కూడా జరుగుతోంది. మనిషి తన మనుగడ కోసం ప్రకృతిని విధ్వంసం చేస్తున్నాడని గుర్తించి కఠిన నివారణ చర్యలకు పూనుకోవాలి. అప్పుడే ఈ విధ్వంసం కొంతయినా ఆపగలం.

# దేశ రాజధాని ఢిల్లీలో దారుణం

- ప్రసాదం కోసం సేవకుడిపై దాడి
- దుండగుల కర్రల దాడిలో మృతి





**న్యూఢిల్లీ, ఆగస్ట్ 30:** దేశ రాజధాని ఢిల్లీలో ఘోరం జరిగింది. ప్రసాదం వివాదం కారణంగా ఒకరు హత్యకు గురయ్యారు. కొందరు వ్యక్తులు.. ఆలయ సేవకుడిని అత్యంత దారుణంగా కర్రలతో కొట్టి చంపేశారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సీసీటీవీలో రికార్డ్ అయ్యారు. ప్రస్తుతం వైరల్‌గా మారాయి. ప్రముఖ కల్కాజీ ఆలయానికి కొందరు వ్యక్తులు దర్శనానికి వచ్చారు. సందర్శన తర్వాత ఆలయ సేవకుడు యోగేంద్ర సింగ్(35)ను ప్రసాదం అడిగారు. అడగ్గానే ప్రసాదం అందజేశాడు. మరింత ఇవ్వాలని డిమాండ్ చేశారు. అందుకు యోగేంద్ర సింగ్ నిరాకరించాడు. దీంతో గొడవకు దిగారు. విచక్షణ మరిచిన గ్యాంగ్ కర్రలు తీసుకుని ఆలయ సేవకుడిపై దాడికి పాల్పడ్డారు. ఒక్కడిని చేసి మూకుమ్మడి దాడికి పాల్పడ్డారు. అక్కడికక్కడే యోగేంద్ర సింగ్ ప్రాణాలు కోల్పోయాడు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సీసీటీవీలో రికార్డ్ అయ్యాయి. బాధితుడు ఉత్తరప్రదేశ్‌లోని హర్దోయ్ జిల్లాలోని ఫట్టేపూర్ ప్రాంతానికి చెందిన యోగేంద్ర సింగ్ (35)గా పోలీసులు గుర్తించారు. గత 14 నుంచి 15 సంవత్సరాలుగా కల్కాజీ ఆలయంలో సేవాదార్‌గా పని చేస్తున్నాడు. భక్తులకు ఆచారాలు, నైవేద్యాల విషయంలో సహాయం చేస్తుంటాడు. కానీ కొందరు దుండగులు అకారణంగా కొట్టి చంపేశారు. పోలీసులు కేసు నమోదు చేసి నిందితుల కోసం గాలిస్తున్నారు. స్థానికులు బాధితుడిని ఆస్పత్రికి తీసుకెళ్లినా ప్రయోజనం లేకుండా పోయింది. అప్పటికే మరణించినట్లుగా వైద్యులు తెలిపారు. భారతీయ న్యాయ సంహితలోని సంబంధిత సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితుల కోసం గాలిస్తున్నారు. దక్షిణపురి నివాసి అయిన 30 ఏళ్ల అతుల్ పాండే అనే నిందితుడిని స్థానికులు పట్టుకుని పోలీసులకు అప్పగించారు. మిగిలిన నిందితుల కోసం గాలిస్తున్నారు.

### ఢిల్లీలో ప్రజలు క్షేమంగా లేరని కేజ్రీవాల్ వ్యాఖ్య

ఆలయ సేవకుడు దారుణ హత్య ఘటనపై ఆ రాష్ట్ర మాజీ సిఎం అరవింద్ కేజ్రీవాల్ అధికార బిజెపి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో హత్యలు జరుగుతున్నా బిజెపి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. అసలు ఢిల్లీలో ఎవరైనా సురక్షితంగా ఉన్నారా అని ప్రశ్నించారు. ఆలయంలో సేవకుడిని హత్య చేసేముందు ఆ దుర్మార్గుల చేతుల వణకలేదా? అని ఆయన ప్రశ్నించారు. ఇది శాంతి భద్రతల వైఫల్యం కాకపోతే మరేమటి అని ఆయన ఎక్స్‌లో బిజెపి ప్రభుత్వాన్ని నిలదీశారు. బిజెపి నాలుగు ఇంజన్లు ఢిల్లీని ఇంతటి స్థితికి తీసుకువచ్చాయి. ఇప్పుడు దేవాలయాల్లో కూడా ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఢిల్లీలో ఎవరైనా సురక్షితంగా ఉన్నారా? లేదా అని కేజ్రీవాల్ ప్రశ్నించారు. ఈ సేవకుడి పేరు యోగేంద్ర సింగ్. ఢిల్లీలో పరిస్థితి రోజురోజుకీ దిగజారుతోంది అని ఆప్ ఢిల్లీ అధ్యక్షుడు సౌరభ్ భరద్వాజ్ అన్నారు. పోలీసులు చట్టాలను గౌరవించే ప్రజలను బెదిరిస్తారు. దొంగలు, గూండాలు, గ్యాంగ్‌స్టర్లకు పోలీసులంటే అస్సలు భయం ఉండదు. డబ్బుతోనే ప్రతిదాన్ని నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తున్నారు.

# సుదర్శన్‌రెడ్డికి లెఫ్ట్ మద్దతు

### ఆయన గెలుపు అవసరముందని వెల్లడి ● ఐదు వామపక్షాల విజ్ఞప్తి



**న్యూఢిల్లీ, ఆగస్ట్ 30:** ప్రతిపక్షాల ఉమ్మడి అభ్యర్థిగా ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో పోటీ చేస్తున్న జస్టిస్ బి. సుదర్శన్‌రెడ్డి అభ్యర్థిత్వాన్ని వామపక్షాలు పూర్తిగా బలపరిచాయి. ఆయనను తాము పూర్తిగా బలపరుస్తున్నామని సిపిఐ(ఎం), సిపిఐ, సిపిఐ(ఎంఎల్) లిబరేషన్, రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ (ఆర్‌ఎస్‌పి), అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ (ఎఐఎఫ్‌బి) తెలిపాయి. అన్నింటికన్నా జాతీయ ప్రయోజనాలే మిన్నగా భావించి, రాజ్యాంగాన్ని పరిరక్షిస్తామని చేసిన ప్రమాణాన్ని గుర్తు చేసుకుని, జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి ఓటు వేయాల్సిందిగా ఐదు వామపక్షాల నేతలు ఉప రాష్ట్రపతిని ఎన్నుకునే పార్లమెంట్ సభ్యులను కోరారు. ఈ మే-రకు సిపిఎం ప్రధాన కార్యదర్శి ఎం.ఎ.బేబీ, సిపిఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా, సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ ప్రధాన కార్యదర్శి దీపాంకర్ భట్టాచార్య, ఆర్‌ఎస్‌పి ప్రధాన కార్యదర్శి మనోజ్ భట్టాచార్య, ఎఐఎఫ్‌బి ప్రధాన కార్యదర్శి జి.దేవరాజన్ సంయుక్తంగా విజ్ఞప్తి చేశారు. జస్టిస్ సుదర్శన్‌రెడ్డి ప్రముఖ న్యాయ నిపుణుడు, భారత రాజ్యాంగం కీలక విలువలైన ప్రజాస్వామ్యం, సెక్యులరిజం, సమానత్వం పట్ల ఆయనకు గల అచంచలమైన నిబద్ధతకుగానూ ప్రజల్లో గౌరవాభిమానాలు మెండుగా వున్నాయి. ఉప రాష్ట్రపతి ఎన్నిక అంటే కేవలం గణాంకాలు కాదు, భవిష్యత్ భారతం గురించి ప్రాథమికంగా రెండు భిన్నమైన అభిప్రాయ ధోరణుల మధ్య గల పోటీని ఇది ప్రతిబింబిస్తోంది. సెక్యులరిజాన్ని పరిరక్షిస్తూ రాజ్యాంగ ప్రజాస్వామ్యాన్ని మన దేశం కొనసాగించాలా లేక హిందూత్వ నియంతృత్వ దేశం స్థాయికి దిగజారిపోవాలా అనేది తేల్చుకోవాల్సి వుంది. ఒక పక్క మన సమకాలీన సంస్కృతిని పరిరక్షించేందుకు చేస్తున్న పోరాటం. మరోపక్క ఉప రాష్ట్రపతి, ఎన్నికల కమిషన్, గవర్నర్లు, తదితర రాజ్యాంగ పదవులను దుర్వినియోగం చేయడం ద్వారా నియంతృత్వాన్ని అమలుచేసేందుకు, ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసేందుకు బిజెపి నేతృత్వంలో ఎన్‌డిఎ ప్రభుత్వం సాగిస్తున్న ప్రయత్నాలను ప్రతిఘటించేందుకు చేస్తున్న పోరాటం ఇదని వామపక్షాలు ఆ ప్రకటనలో పేర్కొన్నాయి. అందువల్ల అన్నింటికంటే జాతీయ ప్రయోజనాలే మిన్నగా భావించి ఈ ఎన్నికల్లో జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని గెలిపించాలని వామపక్షాల నేతలు ఆ ప్రకటనలో కోరారు. ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో తన అభ్యర్థిత్వాన్ని పరిశీలించాల్సిం దిగా కోరుతూ లోక్‌సభ, రాజ్యసభ ఎంపీలందరికీ లేఖలు రాయనున్నట్లు– జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి శుక్రవారం తెలిపారు. ఉప రాష్ట్రపతిగా పనిచేసే అవకాశం కల్పిస్తే, రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ముంబయిలో జరిగిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇండియా బ్లాక్ కూటమికి వెలుపల గల వ్యక్తులు కూడా తనకు మద్దతునిచ్చేందుకు ముందుకు రావడం పట్ల కృతజ్ఞుడినని ఆయన చెప్పారు. ఆయన శివసేన (యుబిటి) చీఫ్ ఉద్ధవ్ థాకరే, ఎన్‌సిపి (ఎస్‌పి) అధ్యక్షుడు శరద్ పవార్‌లను కలిశారు. సెప్టెంబరు 9న జరగనున్న ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఇరు పార్టీలు తనకు మద్దతి వ్వాలని కోరారు. ఈ భేటీ–లో మహారాష్ట్ర పిసిసి అధ్యక్షులు హర్షవర్ధన్, ముంబయి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వర్ష గైక్వాడ్, ఎన్‌సిపి ఎంపి సుప్రియా సూలే, పలువురు ఎంపిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో తనకు అనుకూలంగా శివసేన, ఎన్‌సిపి ఎంపిలు ఓటు– వేసేలా సహకరించాలని సుదర్శన్ రెడ్డి కోరారు.

# ట్రంప్ సుంకాలు చట్టవిరుద్ధం

### అమెరికా ఫెడరల్ కోర్టు తీర్పు

**వాషింగ్టన్, ఆగస్ట్ 30:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాలు చట్టవిరుద్ధమని అమెరికా ఫెడరల్ కోర్టు తీర్పునిచింది. టారిఫ్‌లను విధించేందుకు అధ్యక్షుడికి విస్తత అధికారాలు లేవని స్పష్టం చేస్తూ, ఓ ఫెడరల్ అప్పీల్స్ కోర్టు సంచలన వాఖ్యలు చేసింది. ఈ తీర్పుపై డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా స్పందించారు. ఇది అత్యంత పక్షపాతంతో కూడుకున్న నిర్ణయమని, దీనిపై సుప్రీంకోర్టులో అప్పీల్ చేస్తామని ఆయన తన ట్రూత్ సోషల్ ఖాతాలో పేర్కొన్నారు. ఈ తీర్పు ఇలాగే కొనసాగితే, అది అమెరికాను నాశనం చేస్తుందని ఆయన వ్యాఖ్యానించారు. కాగా ట్రంప్ సుప్రీంకోర్టుకు అప్పీల్ చేసుకునేం దుకు వీలుగా ఈ తీర్పు అమలును అక్టోబర్ 14 వరకు కోర్టు నిలిపివేసింది. అప్పటివరకు ప్రస్తుతం ఉన్న టారిఫ్‌లు యథావిధిగా అమల్లో ఉంటాయి. ఈ తీర్పు సుప్రీంకోర్టులో కూడా నిలబడితే, భారత్‌పై విధించిన 25 శాతం ప్రతిస్పందన సుంకం రద్దవుతుంది.


# మరోమారు బంగారం, వెండి ధరల పెరుగుదల



**న్యూఢిల్లీ, ఆగస్ట్ 30:** దాదాపు ఆగస్టు నెల చివరికి వచ్చినప్పటికీ బంగారం, వెండి రేట్లలో ర్యాలీ కొనసాగుతూనే ఉంది. ప్రధానంగా అమెరికా ఆర్థిక వ్యవస్థ, ట్రంప్ దూకుడు చర్యలతో పాటు– ప్రపంచ భౌగోళిక రాజకీయ పరిస్థితులు ఇన్వెస్టర్లను ప్రభావితం చేస్తున్నాయి. దీనికి తోడు సెప్టెంబర్ ఫెడ్ వడ్డీ రేట్ల తగ్గింపు ఊహాగానాలు గోల్డ్ వంటి సేఫ్ హెవెన్ దిశగా పెట్టుబడిదారులు మారేలా చేస్తోందని రేట్ల పెరుగుదల గురించి బులియన్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. 24 క్యారెట్ల బంగారం రేటు ఆగస్టు 29తో పోల్చితే 10 గ్రాములకు ఆగస్టు 30న రూ.1640 పెరిగింది. అంటే గ్రాముకు రేటు– రూ.164 పెరగటంతో కొనుగోలు దారులకు ధరలుచుక్కలు చూపిస్తున్నాయి. ఇక 22 క్యారెట్ల గోల్డ్ రేటు– ఆగస్టు 29తో పోల్చితే శనివారం అంటే ఆగస్టు 30న 10 గ్రాములకు రూ.150 పెరుగుదలను చూసింది. బంగారం రేట్లతో పాటు– మరోపక్క వెండి కూడా తమ ర్యాలీని వారాంతంలో కొనసాగిస్తోంది. ఆగస్టు 30న కేజీకి వెండి ఆగస్టు 29తో పోల్చితే రూ.11 వందలు పెరగటంతో తెలుగు రాష్ట్రాల్లో స్వచ్ఛమైన సిల్వర్ రేటు– కేజీకి రూ.లక్ష 31వేలకు చేరుకుంది. అంటే గ్రాము వెండి రేటు– రూ.131 వద్ద విక్రయాలు జరుగుతున్నాయి.

# మారుతున్న అంతర్జాతీయ సమీకరణాలు

- మోడీ చైనా పర్యటనపై సర్వత్రా ఆసక్తి
- శాశ్వత మిత్రులు, శతృవులు ఉండరన్న రాజ్‌నాథ్ సింగ్



**న్యూఢిల్లీ, ఆగస్ట్ 30:** ట్రంప్ సుంకాల బాదుడు వేళ అంతర్జాతీయ సమీకరణాలు మారుతున్నాయి. మోడీ చైనా పర్యటనపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ సందర్భంగా శాశ్వత మిత్రులు, శతృవులు ఉండరని రాజ్‌నాథ్ సింగ్ చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నారు. ఆయా దేశాల మధ్య శాశ్వత మిత్రత్వం.. శత్రుత్వం అంటూ ఏమీ ఉండదని, అలాగే శాశ్వత మిత్రులు కాని, శత్రువులు కాని ఉండరని రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. కేవలం ఏదేశానికి తగ్గట్లుగా ఆ దేశానికి ఉపయోగపడే శాశ్వత ప్రయోజనాలే ఉంటాయని ఆయన వ్యాఖ్యానించారు. పహల్గాం ఉగ్రదాడి–ఆపరేషన్ సిందూర్ తదనంతర పరిణామాలు, ట్రంప్ టారిఫ్‌లు, మోదీ చైనా పర్యటన నేపథ్యంలో భారత్ అనుసరిస్తోన్న వైఖరిని వెల్లడించారు. భారత్ ఎవరినీ శత్రువుగా పరిగణించదని కూడా వెల్లడించారు. మన రైతులు, వ్యాపారవేత్తల ప్రయోజనాలే మనకు ముఖ్యం. ప్రస్తుతం మారుతున్న భౌగోళిక రాజకీయాల కారణంగా రక్షణ పరంగా విదేశాలపై ఆధారపడటం సరైన ఎంపిక కాదని స్పష్టమవుతోందని అన్నారు. ఇక మన బలగాలు స్వదేశీ పరికరాలతో లక్ష్యాలపై కచ్చితత్వంతో చేసిన దాడులు.. దూరదృష్టి, సమన్వయానికి నిదర్శనం. అలాంటి సన్నద్ధత లేకపోతే ఏ మిషన్ విజయవంతం కాదని మంత్రి రాజస్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. భారత్‌ను మిత్ర దేశం అంటూనే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై సుంకాల మోత మోగించారు. రష్యా నుంచి ముడిచమురు కొంటున్న భారత్‌పై ఒత్తిడి తెచ్చేందుకు గతంలో విధించిన 25 శాతానికి అదనంగా మరో 25 శాతం సుంకాలు విధించారు. అవి ప్రస్తుతం అమలవుతున్నాయి.

# ఏడేళ్ల తర్వాత చైనాకు మోదీ



**తియాంజిన్:** ప్రధాని నరేంద్ర మోదీ చైనాకు చేరుకున్నారు. షాంఘై సహకార సంస్థ సదస్సులో పాల్గొనేందుకు ఆయన తియాంజిన్‌లో ల్యాండ్ అయ్యారు. ఆది, సోమవారాల్లో తియాంజిన్ వేదికగా నిర్వహించనున్న ఎస్‌సీవో సదస్సుకు హాజరుకానున్నారు. ఈ క్రమంలో చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్, రష్యా అధినేత పుతిన్ సహా ఆయా దేశాధినేతలతో భేటీ కానున్నారు. ప్రపంచ ఆర్థిక క్రమం(ఆర్డర్)లో స్థిరత్వం తీసుకురావాలంటే రెండు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలైన భారత్, చైనా తప్పనిసరిగా కలిసి పనిచేయాలన్న ప్రధాని మోదీ.. జపాన్ పత్రిక యోమియురి షిమ్‌బన్‌కు శుక్రవారం ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చిన సంగతి తెలిసిందే. భారత్%–%చైనా సంబంధాల ఆవశ్యకతను మోదీ వివరించారు. ప్రపంచ శాంతి, స్థిరత్వం, సౌభాగ్యం కోసం ఆసియాలో దిగ్గజ దేశాలైన భారత్, చైనా మధ్య స్నేహ సంబంధాలు బలపడాల్సిందేనని పేర్కొన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సాగిస్తున్న టారిఫ్‌ల యుద్ధాన్ని పరోక్షంగా ప్రస్తావించారు. ఇలాంటి పరిస్థితుల్లో భారత్%–%చైనాలు ఒక్కటైతే ఇరుదేశాలతోపాటు ప్రపంచ దేశాలకు సైతం మేలు జరుగుతుందని మోదీ చెప్పారు. 2018లో చైనాలో చివరిసారి ప్రధాని మోదీ పర్యటించారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాలతో భారత్‌పై విరుచుకుపడుతున్న వేళ.. ఈ పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
ఆదివారం 31 ఆగస్టు 2025 కరీంనగర్ 5

# ఓం.. గణాధిపతయే నమః

## భారతదేశంలో 10 ప్రసిద్ధ గణపతులు ఇవే.!



గణపతి దేవుడు భక్తుల హృదయాల్లో చిరస్మరణీయుడై వెలసే దైవం.! ఆయన రూపం చూసిన క్షణమే మనసులో ఆనందం పొంగిపోతుంది.! విఘ్నాలను తొలగించి విజయ ద్వారాలు తెరిచే వికారాలహరుడు ఆయనే.! మొదటి పూజలు, మంగళ కార్యక్రమాలు ఆయన నామస్మరణతోనే ప్రారంభమవుతాయి.! భూలోక వాసుల ఆరాధన, ప్రేమ, ఆప్యాయతలతో గణనాథుడికి విడదీయరాని బంధం ఏర్పడింది.! ఉండ్రాళ్ళ పాయసం..మోదకాలు.. ఉత్తరాదిన దుర్వా.. కుసుమలతో చేసే పూజల్లో అపారమైన భక్తి పొంగిపొర్లుతుంది.! దేశం నలుమూలల గణపతి ఆలయాలు భక్త జనాల సమ్మేళనానికి ప్రతీకలుగా భావిస్తారు. ఆయన చరణాల్లో సమర్పించిన హృదయం సర్వసిద్ధులను ప్రసాదిస్తుందంటారు. ఆనందం, ఐశ్వర్యం, జ్ఞానం, సుఖశాంతులను కురిపించే వరదాత గణపతి. అందుకే గణపతి భక్తులలో ఒక ఆప్యాయత ఉట్టిపడుతుంది.గణపతి దేవుడు కుటుంబ సభ్యుడిలా ఎల్లప్పుడూ మనతో ఉంటాడని వీడలేక వీడలేక వీడ్కోలు పలుకుతారు భావోద్వేగంగా.! కానీ, అతను నిత్యం తన భక్తుల దర్శనార్థం భారతదేశంలో మూలమూలన .. వాడవాడలా కొలువై ఉన్నప్పటికీ.. శాశ్వతంగా ఒక 10 చోట్ల 'ప్రసిద్ధమైన' పుణ్యక్షేత్రాలలో కొలువై పూజలందుకుంటున్నాడు గణనాయకుడు.ఆ 'టాప్-10' గణపతులను పరిచయం చేస్తోంది 'నేటి సాక్షి'.! చూసి తరించండి మరి.!!

- నేటి సాక్షి, కోరుట్ల (రాధారపు నర్సయ్య)

### 1. సిద్ధివినాయకుడు-ముంబై

మహారాష్ట్ర రాజధాని ముంబైలో ఉన్న సిద్ధివినాయక దేవాలయం దేశంలో అత్యంత ప్రసిద్ధిగాంచిన గణేశ ఆలయాల్లో మొదటిది. ఇక్కడ గణేశుడు 'సిద్ధులను ప్రసాదించేవాడ'ని నమ్మకం. ప్రతిరోజు వేలాదిమంది భక్తులు, సినీ ప్రముఖులు, రాజకీయ నాయకులు ఇక్కడ దర్శనం చేసుకుంటారు. ప్రత్యేకంగా వినాయక చవితి పండుగ సమయంలో ఇక్కడ అపారమైన జనసంద్రం కనిపిస్తుంది.



### 2. దగ్డుశేర్ గణపతి-పుణే


పుణే నగరంలోని దగ్డు శేర్ హల్వాయి గణపతి ఆలయం మహారాష్ట్రలో గణపతి ఉత్సవాలకే కేంద్ర బిందువుగా ప్రసిద్ధి చెందింది. 1893 లో లోకమాన్య తిలక్ ప్రేరణతో గణపతి ఉత్సవాలను సామూహికంగా జరపడం మొదలైంది. అప్పటి నుంచి దగ్డుశేర్ గణపతి మహారాష్ట్రలోని వినాయక చవితి సంబరాలకు ప్రతీకగా నిలిచింది.





### 3. కానిపాకం వినాయకుడు-ఆంధ్రప్రదేశ్

చిత్తూరు జిల్లాలోని కానిపాకంలో ఈ ప్రసిద్ధ వినాయక దేవాలయం ఉంది. ఇక్కడ గణపతి విగ్రహం సహజంగా నేల నుండి ఉద్భవించిన 'స్వయంభూ'. ప్రత్యేకత ఏమిటంటే.. గణపతి విగ్రహం నిత్యం పెరుగుతూనే ఉందని భక్తులు నమ్ముతారు. గణపతి వద్ద ప్రమాణం చేసినవారు నిజం చెప్పాల్సిందే అనే విశ్వాసం ప్రజల్లో బలంగా ఉంది.



### 4. అష్టవినాయకుడు-మహారాష్ట్ర

మహారాష్ట్రలోని ఎనిమిది ప్రధాన గణేశ ఆలయాలను కలిపి "అష్టవినాయక" అంటారు. పుణే ప్రాంతం చుట్టుపక్కల విస్తరించిన ఈ ఆలయాలు-మయూరేశ్వర్, సిద్ధివినాయక, బాలేశ్వర్, వరద వినాయక, గిరిజాత్మజ, వాఘోలేశ్వర్, చింతామణి, మహాగణపతి. భక్తులు ఈ ఎనిమిది గణపతులను దర్శించుకుంటే జీవితంలో సర్వసిద్ధులు లభిస్తాయని విశ్వాసం.


### 7.వరసిద్ధి వినాయకుడు-కర్ణాటక

కర్ణాటకలోని వరసిద్ధి వినాయక ఆలయం భక్తుల కోరికలు తీరుస్తూ ప్రసిద్ధి చెందింది. ముఖ్యంగా వన్యప్రాంతాల్లో పూర్వకాలం నుండి ఉన్న ఈ ఆలయంలో గణపతికి ప్రత్యేక పూజలు చేస్తారు. కోరిక నెరవేరితే గణపతి ముందు మూడుసార్లు గిరగిరా తిరగడం ఆనవాయితీగా ఉంది.



### 6.మోదక నగర గణపతి-మహారాష్ట్ర

మహారాష్ట్రలో గణపతికి అత్యంత ఇష్టమైన నైవేద్యం 'మోదకాలు'. అందుకే మహారాష్ట్ర గణపతి ఉత్సవాలు మోదకాలతో ప్రత్యేకంగా ఉంటాయి. ముంబై, పుణే, నాగ్‌పూర్ వంటి నగరాల్లో గణేశ విగ్రహాలకు మోదకాలతో ప్రత్యేక అలంకారం చేస్తారు. అందుకే ఈ ప్రాంత గణపతిని 'మోదక నగర గణపతి' అని సంబోధిస్తారు.





### 10. ఖైరతాబాద్ గణేష్-హైదరాబాద్

తెలంగాణలోని హైదరాబాద్ నగరంలో 'ఖైరతాబాద్ గణేష్' విగ్రహం ప్రతి సంవత్సరం వినాయక చవితి సందర్భంగా అత్యంత పెద్ద విగ్రహంగా ప్రతిష్ఠిస్తారు. 40 అడుగుల వరకు ఎత్తైన విగ్రహం ఏర్పాటు చేసి భక్తుల సందోహాన్ని ఆకర్షిస్తారు. దక్షిణ భారతదేశంలో ఇది అత్యంత ప్రసిద్ధ గణపతి ఉత్సవాల్లో ఒకటి.



### 8. ఓంఖారేశ్వర్ గణపతి-మధ్యప్రదేశ్

మధ్యప్రదేశ్‌లోని నర్మదా నదీ తీరంలో ఓంఖారేశ్వర్ క్షేత్రంలో గణపతి విగ్రహం ప్రత్యేకంగా ప్రసిద్ధి పొందింది. ఇది జ్యోతిర్లింగ క్షేత్రాల్లో ఒకటి అయిన ఓంఖారేశ్వర్ ఆలయ సమీపంలో ఉంది. ఇక్కడ గణపతి విగ్రహం శక్తివంతమైన దైవం అని భావిస్తారు.





### 9. కాంచీపురం గణపతి-తమిళనాడు

కాంచీపురం శివాలయాలు, కామాక్షి అమ్మవారి ఆలయం ప్రసిద్ధి చెందాయి. ఇక్కడ గణపతి ఆలయం కూడా ఎంతో పవిత్రమైనది. 'వల్లభ గణపతి' రూపంలో విగ్రహం ఉంటుంది. ఈ గణపతి భక్తులకు విద్యా, జ్ఞానం, ఐశ్వర్యం ప్రసాదిస్తాడని విశ్వాసం ఉంది.

### 5. ఉచ్చి పిల్లయ్యార్-తిరుచిరాపల్లి

తమిళనాడులోని తిరుచిరాపల్లి రాక్‌ఫోర్ట్ కొండపై ఉన్న ఉచ్చి పిల్లయ్యార్ ఆలయం ప్రసిద్ధి చెందింది. సీతాపహరణం తరువాత గణపతి విగ్రహాన్ని రాక్షసులు దొంగిలించగా గణపతి వచ్చి ఇక్కడే నివాసం ఏర్పరుచుకున్నాడనే పురాణ కథనం ఉంది. ఈ ఆలయం నుండి కృష్ణా నది తీరం, తిరుచిరాపల్లి నగరం అద్భుతంగా కనిపిస్తాయి.



నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
ఆదివారం
31 ఆగస్టు 2025


# 'కనిపించటలేదు'!



జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలానికి చెందిన 'వార్త' దినపత్రిక విలేకరి వనతడుపుల నాగేశ్వర వరప్రసాద్ శనివారం నుంచి 'కనిపించడం లేదన్న'..'వాట్సాప్-స్టేటస్' ద్వారా వైరలవుతున్న సమాచారం కోరుట్ల-మెట్‌పల్లి ప్రాంతంలో కలకలం సృష్టించింది.

- నేటి సాక్షి, కోరుట్ల(రాధారపు నర్సయ్య)

- కథలాపూర్ 'వార్త' విలేకరి కోసం 'వెతుకులాట'
- నా చావుకు కారణం.. 'చౌలమద్ది-రెడ్డి కులసంఘమే'..
- కలకలం సృష్టిస్తోన్న 'వాట్సాప్'లో- స్టేటస్'
- 3 నెలల కిందట 'పత్తి మందు' తాగి ఆత్మహత్యాయత్నం
- రూ.కోటికి 40 లక్షలు ఇస్తామని 'పెద్దమనుషుల' అంగీకారం
- ఇప్పుడు 'ఎగ్గొట్టే కథ మళ్లీ మొదటికి'
- ఇక చావుతప్ప వేరే మార్గం లేదని 'మళ్లీ ఆత్మహత్య' చేసుకునేందుకు వెళ్లినట్టు అనుమానం
- భార్యాపిల్లలు కుల సంఘం వారిని కలిస్తే పట్టించుకోని వైనం
- మెట్‌పల్లి సిఐని ఆశ్రయించిన కుటుంబ సభ్యులు

ఆ సంఘ సభ్యులు మొత్తం ఎవరూ లేరు సంఘానికి చెందిన కొంతమంది పెద్ద మనుషులు డబ్బులు తిన్నారు అని పూర్వము నేను అన్నాను కానీ ఆ డబ్బులను ఆ పెద్ద మనుషులు ఎవరైతే ఇచ్చినారో వారికి తిరిగి అప్పుడే పంపించినారు నా పరిస్థితి చాలా ఇబ్బందిగా ఉంది కాబట్టి ఇక సెలవు నా మరణానంతరం నా యొక్క కోటి రూపాయలు నా భార్య పిల్లలకు ఇప్పించగలరని నా యొక్క ప్రార్థన. ఇట్లు నాగేశ్వర వరప్రసాద్

జగిత్యాల జిల్లా ఎస్పీ గారికి వి నాగేశ్వర వర ప్రసాద్ అను నేను కోరుట్ల నివాసుడను గత కొద్ది రోజుల క్రితం మెట్పల్లి మండలం చౌలమద్ది గ్రామానికి చెందిన గుడేటి కాపు సంఘం కు చెందిన 42 ఎకరాల భూమిని కొనుగోలు చేసి 60 లక్షల రూపాయలు సంఘ సభ్యులకు నలభై లక్షల రూపాయలు ఆ భూమి చదును చేయడానికి మొత్తం ఒక కోటి రూపాయలు నేను ఖర్చు చేసినాను 10 సంవత్సరాలుగా నన్ను నాన్న ఇబ్బందుల కు గురి చేసినారు దీంతో మూడు నెలల క్రితం నేను ఆ సంఘానికి చెందిన ఒక పెద్ద మనిషి ఇంటి ముందు గడ్డి మందు త్రాగి ఆత్మహత్య యత్నానికి పాల్పడినాను దీంతో సంఘం మొత్తం సభ్యులు కలిసి నలుగురు పెద్దమనుషులను పంపి ఒక కోటి రూపాయలకు గాను 35 లక్షలు సెటిల్మెంట్ చేసి నెల గడువు పెట్టిండ్రు ఇప్పటికీ రెండు నెలలు గడుస్తున్న నాకు డబ్బులు ఇవ్వాలన్న ఆలోచనలో ఆ సంఘ సభ్యులు

నా చావుకు మెట్పల్లి మండలం చౌలమద్ది గ్రామానికి చెందిన గుడేటి కాపు సంఘం సభ్యులు 102 మంది

## ఆత్మహత్యాయత్నం కథ మళ్లీ మొదటికి..

మెట్ పల్లి మండలం చౌలమద్ది 'రెడ్డి కులసంఘం' వాళ్లు తన వద్ద నుంచి రూ.కోటి రావాల్సి ఉందని..తన డబ్బులు తనకు కావాలని 'కులసంఘ బాధ్యుల' ఇంటి ముందే పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నాని పాల్పడ్డారు.ఆయన చావుబతుకుల మధ్య ఉన్న సమయంలో..పెద్దమనుషులతో పలుమార్లు పంచాయతీలు జరిగాయి.ఈ ఘటన ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కలకలం రేపింది.కొంత టైం తీసుకుని రూ.40 లక్షలు ఇస్తామని ఒప్పందం కుదుర్చుకున్నారు.తీరా ఇవ్వాల్సిన సమయమొచ్చేసరికి ..మళ్లీ చేతులెత్తేశారు. ఏమాయె డబ్బులంటే..'డబ్బులు-గిబ్బులు' ఏమీ లేవు..నీ దిక్కున్న చోట చెప్పుకో..ఏం పీక్కుంటవో పీక్కోండని చెప్పేయడంతో..ఇక నా డబ్బులు వచ్చే పరిస్థితి లేదని గ్రహించిన 'వార్త' విలేఖరి నాగేశ్వర్ 'చనిపోయేందుకు' ఫిక్సై తన ఫోన్ లో.. తన చావుకు కారణం 'చౌలమద్ది-రెడ్డి కులసంఘమే' అంటూ 'వాట్సాప్-స్టేటస్' పెట్టి.. ఫోన్ ఇంట్లోనే వదిలిపెట్టి ఎటో వెళ్లి'పోయారు'.!

## 8 ఏళ్లుగా నరకయాతన

చెల్లించిన డబ్బు రాకుండా పోవడంతో నాగేశ్వర్ 8 ఏళ్లుగా మానసిక వేదన అనుభవిస్తున్నారని ఆయన కుటుంబ సభ్యులు చెబుతున్నారు. చివరికి తట్టుకోలేకపోయిన ఆయన, తన ఫోన్‌లోనే 'తన చావుకు రెడ్డి కులసంఘమే కారణం' అంటూ వాట్సాప్ స్టేటస్ పెట్టారు.

## ఫోన్ ఇంట్లో వదిలేసి అదృశ్యం

స్టేటస్ పెట్టిన తర్వాత ఫోన్‌ను ఇంట్లోనే వదిలేసి బయటకు వెళ్లిపోయారు. దీంతో కుటుంబ సభ్యులు షాక్‌కు గురయ్యారు. ఆయన భార్య, కొడుకు, బంధువులు ఆందోళనలో మునిగిపోయి, మెట్‌పల్లి సీఐని ఆశ్రయించారు. ప్రస్తుతం ఆయన ఆచూకీ కోసం పోలీసులు గాలిస్తున్నారు.

## కోరుట్ల-మెట్‌పల్లిలో కలకలం

'వార్త' విలేకరి 'కనిపించుట లేదటన్న' ఘటన బయటకు రావడంతో కోరుట్ల.. మెట్‌పల్లిలలో కలకలం రేగింది. 26 ఏళ్లుగా కలం తోడుగా ఉన్న ఒక విలేకరి, చివరికి ఆత్మహత్యయత్నం వరకు వెళ్లాల్సిన పరిస్థితి రావడం పట్ల జర్నలిస్టులు, ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిజం రాసే కలం- చివరికి 'చావులేఖ' రాసుకుందా'?నే ప్రశ్నతో గుండెలో గుచ్చుకుంటున్న ఈ సంఘటన, జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశమైంది.

## విలేకరైతే..మమ్మల్నేం పీకుతాడు?

26ఏళ్లుగా జర్నలిజంలో పనిచేస్తున్న ఆయన కుటుంబ పోషణ కోసం రియల్ ఎస్టేట్ రంగంలో అడుగుపెట్టారు. కానీ వ్యాపారంలో భాగంగా 'పెద్దాపూర్-గురుకులం' దగ్గర కొనుగోలు చేసిన భూమి వివాదమే ఇప్పుడు ఆయన ప్రాణాల మీదికి తెచ్చింది.కోటి రూపాయల లావాదేవీ వ్యవహారం 'రెడ్డిల-డబ్బు అహంకారం' వివాదానికి ఆజ్యం పోసింది. మెట్‌పల్లి మండలం చౌలమద్ది గ్రామానికి చెందిన రెడ్డి కులసంఘం 102 మంది సభ్యుల నుంచి నాగేశ్వర్ భూమి కొనుగోలు చేశారు. దానికి గాను ఆయన రూ.1 కోటి నగదు చెల్లించారు. మిగతా పేమెంట్ ఇవ్వలేని పరిస్థితి రావడంతో, ఇచ్చిన డబ్బు తిరిగి ఇవ్వమని అడిగారు. కానీ 'ఎక్కడికి కావాలంటే అక్కడికి వెళ్లి చెప్పుకో'న్న సమాధానమే ఎదురైంది.కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంఛార్జి జువ్వాడి నర్సింగ్ రావు, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, మెట్ పల్లి డిఎస్పీ,సిఐ, ఎస్‌ఐ ల మాటలే గాక.. జగిత్యాల ఎస్పీ ఆదేశాలనూ 'లైట్ తీసుకున్నరు' చౌలమద్ది రెడ్డి కులసంఘపోల్లు.

# తల్లిదండ్రుల సంరక్షణ బాధ్యత వారసులదే.!

## సివిల్ జడ్జ్ వెంకట మల్లిక్ సుబ్రహ్మణ్య శర్మ

**నేటి సాక్షి, రాయికల్ :** తల్లిదండ్రుల సంరక్షణ బాధ్యత వారి వారసులే తీసుకోవాలని జగిత్యాల జిల్లా కోర్టు సీనియర్ సివిల్ జడ్జ్ వెంకట మల్లిక్ సుబ్రహ్మణ్య శర్మ అన్నారు. జగిత్యాల జిల్లా న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలోని నివేదిత వృద్ధాశ్రమాన్ని సందర్శించి వృద్ధాశ్రమాల్లో వయోవృద్ధుల న్యాయ సేవా కేంద్రాన్ని శనివారం ప్రారంభించారు. ప్రభుత్వ చట్టాలపై,వయోవృద్ధుల సంరక్షణ పథకాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. వృద్ధాశ్రమంలోని మౌలిక వసతులను పరిశీలించి సలహాలు అందించి వృద్ధుల సమస్యలను అడిగి తెలుసుకొని పండ్లు పంపిణీ చేశారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ సివిల్ లా ప్రకారం నిరస్రాయులైన మీకు ఆశ్రయం కల్పించేందుకు న్యాయ సలహాలు అందించేందుకు అనాధాశ్రమంలో వృద్ధుల న్యాయ సేవా కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. వారానికి ఒకసారి లాయర్లు వృద్ధాశ్రమాన్ని సందర్శిస్తారని తమ సమస్యలు వివరిస్తే మీ తరపున న్యాయపోరాటం చేస్తారని వివరించారు. మీ సమస్యలకు వారధిగా అడ్వకేట్ ను కేటాయించమని సంబంధిత న్యాయవాదికి సమస్యలను తెలుపాలన్నారు. తల్లిదండ్రులను పోషించే బాధ్యత పిల్లలదే అని బాధ్యతను నిర్లక్ష్యం చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెండో వ తరగతి న్యాయమూర్తులు గంప కరుణాకర్,ఏజిపి ఓం ప్రకాష్,లీగల్ ఏడ్ డిఫెన్స్ కౌన్సిల్ చంద్ర మోహన్,పి.సతీష్,విజయ్ కృష్ణ,ఏ పి పి బిట్ల నర్సయ్య,ప్యానల్ అడ్వకేట్ గోనె భూమేశ్వర్ పారిపెల్లి లక్ష్మీనారాయణ, పిఎల్ వి గంగరాజాం, తదితరులు పాల్గొన్నారు.



# వక్ఫ్ భూమి స్వాధీనమయ్యేలా చొరవ తీసుకోండి



**నేటి సాక్షి, కరీంనగర్:** కొత్తపల్లి హావేలి మండలంలోని ఖాజీపూర్ వక్ఫ్ బోర్డు కు సంబంధించిన, కోట్లాది రూపాయల విలువ చేసే 55ఎకరాల భూమిని, కబ్జాదారుల నుండి వక్ఫ్ బోర్డు వశమయ్యేలా చొరవ తీసుకోవాలని, ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్, మైనారిటీ కమిషన్ చైర్మన్ తారిఖ్ అన్సారీకి విజ్ఞప్తి చేశారు. శనివారం కరీంనగర్ పర్యటనకు వచ్చిన మైనారిటీ కమిషన్ చైర్మన్ తారీఖ్ అన్సారీనీ ఆర్ అండ్ బి గెస్ట్ హౌజ్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గులాం అహ్మద్ మాట్లాడుతూ.. అన్యాక్రాంతం అయిన ఖాజీపూర్ వక్ఫ్ భూమిని విచారణ జరిపి స్వాధీనం చేసుకోవాలని, లెటర్ ఇచ్చిన నేపథ్యంలో, విచారణ పూర్తయినప్పటికీ అట్టి భూమి స్వాధీనాన్ని ఆచరణలో అమలు చేయాలని కోరారు. వక్ఫ్ యాక్ట్

## మైనార్టీ కమిషన్ చైర్మన్‌కు ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు వినతి

1990 గెజిట్ ప్రకారం ఖాజీపూర్ రెవెన్యూ పరిధిలోని 122, 126, 129, 154, 171 సర్వే నెంబర్లలో 55ఎకరాల 22గుంటల భూమి వక్ఫ్ బోర్డ్ దేనని తేలిందన్నారు. ఈవక్ఫ్ భూమిలో కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, దర్గాగా ఫామ్ హౌస్ నిర్మించుకొని వక్ఫ్ భూమిని అనుభవిస్తున్నారని వివరించారు. వక్ఫ్ భూమిని ఆధీనంలో ఆధీనంలో ఉంచుకోవడమే కాకుండా ప్రభుత్వంలో మంత్రిగా కొనసాగుతూ అదే ప్రభుత్వం మీద హైకోర్టులో కేసు వేసిన చరిత్ర గంగుల కమలాకర్ దేనన్నారు. కనీసం కాంగ్రెస్ ప్రభుత్వం లోనైనా కరీంనగర్ ముస్లిం సమాజానికి పూర్తిస్థాయిలో మేలు జరగాలంటే ఖాజీపూర్ వక్ఫ్ భూమిని స్వాధీనం చేసుకోవాలని కోరారు. తప్పుడు పత్రాలతో రిజిస్ట్రేషన్ చేసిన వక్ఫ్ భూమిని రిజిస్ట్రేషన్లు రద్దు చేసేట్లు జిల్లా కలెక్టర్కు ఆదేశాలు జారీ చేయాలని కోరగా సానుకూలంగా స్పందించిన మైనారిటీ కమిషన్ చైర్మన్ అన్సారీ ఖాజీపూర్ వక్ఫ్ భూమి అంశంలో రిజిస్ట్రేషన్లు రద్దు చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను మౌఖికంగా ఆదేశించినట్లు తెలిపారు.


# కోతుల దాడిలో వృద్ధునికి తీవ్ర గాయాలు



**నేటి సాక్షి, ఎండపల్లి (రియాజ్):** మండలంలో కోతుల బెడద రోజురోజుకు పెరుగుతుంది. కోతులు గుంపులు గుంపులుగా బయలుదేరి గ్రామాలలో ప్రజలపై విరుచుకుపడి దాడులు చేస్తున్న సంఘటనలు అనేకంగా మారాయి. శనివారం కోతుల కాటుకు గురై సుమారు ఐదుగురు గాయపడినట్లు సమాచారం. ప్రధానంగా ఎండపల్లి గ్రామానికి చెందిన బండారి బాపయ్య (68) సం.రాల వృద్ధుడిపై కోతులు మూకుమ్మడిగా దాడి చేసి కుడి కాలిని గాయపరచడంతో తీవ్ర రక్తస్రావం జరిగింది. దీంతో వెంటనే స్పందించిన స్థానికులు బాధితుడిని జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడంతో అక్కడి వైద్యులు అతడికి 16 కుట్లు వేసి, చికిత్స అందిస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వీటిని తరిమేందుకు ప్రయత్నిస్తే ఇలా దాడులకు దిగుతున్నాయని వాపోయారు. వరుస సంఘటనతో ప్రజలు బయటకు రావడానికి బయపడున్నారు. ఇలా కోతుల కాటుకు గురై ఆసుపత్రుల చుట్టూ ప్రతి నెల పదుల సంఖ్యలో బాధితులు చికిత్స పొందుతున్నారు. ఇప్పటికైన సంబంధిత అధికారులు, నాయకులు స్పందించి కోతుల బారినుండి విముక్తి కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

# జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు ప్రారంబం

## కొత్త అరవింద్ కుమార్ రెడ్డి



**నేటి సాక్షి, దేవరకద్ర ఆగస్టు 30 :** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం కౌకుంట్ల మండల పరిధిలోని పేరూరులో నవ యువసేన ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను శనివారం టీపీసీసీ ఆర్గనైజింగ్ కార్యదర్శి కొత్త అరవింద్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాచాల, తుంకిని పూర్ గ్రామాలకు సంబంధించిన కబడ్డీ క్రీడాకారులను ఆయన పరిచయం చేసుకొని టాస్ వేసి మొదటి మ్యాచ్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి అరవింద్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ విద్యతో పాటు క్రీడలు కూడా ముఖ్యమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాలలో క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. గెలుపు, ఓటములు అందరికీ సహజమేనన్నారు. క్రీడాకారులు ప్రశాంత వాతావరణంలో క్రీడా పోటీలు నిర్వహించుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ముచ్చింతల కిష్టారెడ్డి, సగర సంగం జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్.సి.శ్రీనివాస్ సాగర్, ముచ్చింతల వెంకటేశ్వర్ రెడ్డి, బండారు శ్రీనివాస్ యాదవ్, వనం బాలస్వామి,చిలుక ఆంజనేయులు సాగర్, బండారు తిరుపతి యాదవ్, నవ యువసేన సభ్యులు, గ్రామ ప్రజలు, గ్రామ యువకులు, క్రీడా అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఉద్యోగికీ పదవీ విరమణ తప్పనిసరి

## జిల్లా విద్యాధికారి కిలావత్ రాము



**నేటి సాక్షి, ఎండపల్లి (రియాజ్):** ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి అని జిల్లా విద్యాధికారి రాము అన్నారు. మండల కేంద్రంలోని జెపిఆర్ ఫంక్షన్ హాల్లో శనివారం మండల విద్యాధికారి గుండేటి రామచంద్రం ఉద్యోగ పదవీ విరమణ ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ సందర్భంగా పలువురు రామచంద్రం విద్యాభివృద్ధికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గుల్లకోట ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ఇనుహుర్తి మునీందర్ సభాధ్యక్షులుగా వ్యవహరించారు. విశిష్ట అతిథులుగా తహసిల్దార్ ఎడ్ల అనిల్ కుమార్, మండల ఎంపీడీవో ఉప్పరపల్లి నరేష్ కుమార్, గిర్దావర్ పొడేటి ఆన్వేష్, ఉపాధ్యాయుని, ఉపాద్యాయులు, నాయకులు, విద్యార్థిని విద్యార్థులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తూ యువకుడు మృతి

**నేటి సాక్షి, చేర్యాల:** ప్రమాదవశాత్తూ గ్రామ సమీపంలో ఉన్న కుంటలో పడి యువకుడు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని వేచరేణి గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన సాయిబాబు (35) శుక్రవారం సాయంత్రం తన వ్యవసాయ పనులు ముగించుకుని ఇంటికి తిరిగి వస్తున్న సమయంలో దారి మార్గంలో ఉన్న కుంటలో ప్రమాదవశాత్తూ పడినట్లు కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేశారు. సమాచారం అందుకున్న చేర్యాల, కొమురవెల్లి పోలీసులు కుంట పరిసర ప్రాంతాల్లో వెతికిన ఫలితం లేకపోవడంతో సిద్ధిపేట జిల్లా కేంద్రం నుంచి రెస్క్యూ టీమ్ సిబ్బంది వచ్చి స్థానిక యువకుల సహాయంతో శవాన్ని బయటకు తీశారు. పోస్టుమార్టం నిమిత్తం చేర్యాల మార్చురీకి తరలించారు. కాగా మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు.సంఘటన స్థలాన్ని పరిశీలించిన అడిషనల్ కలెక్టర్ విషయాన్ని తెలుసుకున్న సిద్దిపేట అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ శనివారం ఉదయం వేచరేణి గ్రామంలో సంఘటన స్థలానికి చేరుకుని గాలింపు చర్యలను పరిశీలించారు

# టీమిండియా మెంటార్‌గా ధోనీ!




టీమిండియా దిగ్గజ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీకి భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) స్పెషల్ ఆఫర్ ఇచ్చినట్లు తెలుస్తోంది. టీమిండియా మెంటార్‌గా కొనసాగాలని ధోనీని బీసీసీఐ కోరినట్లు వార్తలు వస్తున్నాయి. టీ20 ప్రపంచకప్ 2021 సమయంలో ధోనీని బీసీసీఐ తాత్కలిక మెంటార్‌గా నియమించింది. కేవలం ఆ టోర్నీ వరకే సేవలు అందించేలా ఒప్పందం చేసుకుంది. ఆ తర్వాత ధోనీకి ఎలాంటి బాధ్యతలు ఇవ్వలేదు. ఈ సారి మాత్రం ఇలా షార్ట్ టర్మ్ కాకుండా.. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని అతని చురుకైన వ్యూహాలను సుదీర్ఘంగా వాడుకోవాలని బీసీసీఐ భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే అతన్ని మరోసారి మెంటార్‌గా నియమించేందుకు సిద్ధమైనట్లు జాతీయ మీడియాలో వార్తలు వచ్చాయి. అయితే ఈ ఆఫర్‌ను ధోనీ స్వీకరిస్తాడా? అనేది కూడా ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. అంతేకాకుండా ప్రస్తుతం టీమిండియా హెడ్ కోచ్‌గా ఉన్న గౌతం గంభీర్ ఇందుకు అంగీకరిస్తాడా? అనేది కూడా ప్రశ్నార్థకంగా మారింది. మెంటార్ ధోనీ విషయంలో గంభీర్ సానుకూలంగా ఉండకపోవచ్చని క్రికెట్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అసలు ధోనీ అంటేనే గంభీర్‌కు పడదు. ధోనీ సారథ్యంలో భారత్ గెలిచిన 2007 టీ20 ప్రపంచకప్, వన్డే ప్రపంచకప్ 2011 జట్లలో గంభీర్ కూడా సారథిగా ఉన్నాడు. ఈ రెండు టోర్నీల ఫైనల్లో గంభీర్ మెరుగైన ప్రదర్శన చేశాడు. కానీ ఈ గెలుపు క్రెడిట్ మొత్తం ధోనీకే దక్కిందని గంభీర్ అనేక ఇంటర్వ్యూల్లో అసంతృప్తి వ్యక్తం చేశాడు. సమష్టిగా రాణిస్తేనే విజయాలు దక్కుతుందని చెప్పే గంభీర్.. ధోనీని మెంటార్‌గా నియమించేందుకు స్వీకరిస్తాడా? అనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది. ఇటీవల ఈ ఇద్దరూ కలిసి ఓ కార్యక్రమంలో పాల్గొన్న వీడియో వైరల్‌గా మారింది. ఐదేళ్ల క్రితమే అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన ధోనీ.. కేవలం ఐపీఎల్ మాత్రమే ఆడుతున్నాడు. ప్రస్తుతం 44 ఏళ్లు ఉన్న ధోనీ.. వచ్చే ఏడాది ఐపీఎల్ ఆడుతాడా? లేదా? అనేది ఆసక్తికరంగా మారింది. ధోనీ మాత్రం తాను ఇంకా నిర్ణయం తీసుకోలేదని చెప్పాడు. సీజన్ ప్రారంభానికి ముందు తన నిర్ణయాన్ని వెల్లడిస్తానని చెప్పాడు.

## రాజస్థాన్ రాయల్స్‌కు రాహుల్ ద్రవిడ్ గుడ్ బై!



రాజస్థాన్ రాయల్స్ హెడ్ కోచ్ పదవి బాధ్యతల నుంచి రాహుల్ ద్రవిడ్ తప్పుకున్నాడు. ఈ విషయాన్ని రాజస్థాన్ రాయల్స్ ఎక్స్ వేదికగా ప్రకటించింది. రాజస్థాన్ రాయల్స్ మేనేజ్‌మెంట్ ఇచ్చిన అదనపు బాధ్యతలను స్వీకరించేందుకు ద్రవిడ్ నిరాకరించినట్లు పేర్కొంది. రాహుల్ ద్రవిడ్ అందించిన సేవలకు రాజస్థాన్ రాయల్స్ కృతజ్ఞతలు తెలిపింది. పింక్ జెర్సీలో మీ ఉనికి యువ ఆటగాళ్లతో పాటు అనుభవజ్ఞులకు కూడా స్ఫూర్తినిచ్చింది. మీరు ఎప్పటికీ ఒక రాయల్. మీ సేవలకు ధన్యవాదాలు'అనే క్యాప్షన్‌తో వీడ్కోలు పోస్ట్‌ను షేర్ చేసింది. మరో పోస్ట్‌లో హెడ్ కోచ్‌గా రాహుల్ ద్రవిడ్ పదవి కాలం ముగిసిందని పేర్కొంది. 'రాజస్థాన్ రాయల్స్ జట్టు హెడ్ కోచ్‌గా రాహుల్ ద్రవిడ్ పదవి కాలం ముగిసింది. రాహుల్ చాలా ఏళ్లుగా రాజస్థాన్ రాయల్స్ ప్రయాణంలో కీలక వ్యక్తిగా ఉన్నారు. ఆయన నాయకత్వం ఒక తరాన్ని ప్రభావితం చేసింది. జట్టులో బలమైన విలువలను నింపింది. ఫ్రాంచైజీ సంస్కృతిపై చెరగని ముద్ర వేసింది. ఫ్రాంచైజీ నిర్మాణ సమీక్షలో భాగంగా.. రాహుల్‌కు అదనపు బాధ్యతలు ఇవ్వాలని మేనేజ్‌మెంట్ నిర్ణయించింది. కానీ ఆయన అందుకు నిరాకరించారు. రాజస్థాన్ రాయల్స్‌తో పాటు ఆటగాళ్లు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది అభిమానులు రాహుల్ ద్రవిడ్ సేవలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నారు.'అని పేర్కొంది. ఐపీఎల్‌లో రాజస్థాన్ రాయల్స్ తరఫున 46 మ్యాచ్‌లు ఆడిన ద్రవిడ్.. గతేడాది హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టాడు. టీ20 ప్రపంచకప్ 2024 అనంతరం టీమిండియా హెడ్ కోచ్ బాధ్యతల నుంచి తప్పుకున్న ద్రవిడ్.. ఐపీఎల్‌లో కోచ్‌గా రీఎంట్రీ ఇచ్చాడు. అతని పర్యవేక్షణలో రాజస్థాన్ రాయల్స్ 14 మ్యాచ్‌లకు 4 మాత్రమే గెలిచింది. ఐపీఎల్ 2026 సీజన్‌కు ముందు వేటుకు గురైన రెండో హెడ్ కోచ్‌గా రాహుల్ ద్రవిడ్ నిలిచాడు. ఇప్పటికే కోల్‌కతా నైట్‌రైడర్స్ తమ హెడ్ కోచ్ బాధ్యతల నుంచి చంద్రకాంత్ పండిట్‌ను తప్పించింది. ఐపీఎల్ 2023 సీజన్‌కు ముందు అతను ఆ జట్టులో చేరగా.. ఐపీఎల్ 2024 టైటిల్‌ను కేకేఆర్ గెలుచుకుంది. కానీ ఐపీఎల్ 2025 సీజన్‌లో మాత్రం దారుణంగా విఫలమైంది.

## సల్మాన్ నిజామ్ పరుగుల సునామీ

మన దేశంలో టాలెంటుకు కొరత లేదు. ఈ దేశంలో ప్రతిరోజూ కొత్త కొత్త స్టార్లు వెలుగులోకి వస్తున్నారు. ప్రస్తుతం భారతదేశంలో అనేక రాష్ట్రాలలో టీ20 లీగ్‌లు జరుగుతున్నాయి. ఇక్కడ పరుగుల సునామీ క్రియేట్ చేస్తున్నారు. ఇప్పుడు కేరళ క్రికెట్ లీగ్‌లో సల్మాన్ నిజార్ బ్యాటింగ్ తుఫాను చూసి అందరూ ఆశ్చర్యపోయారు. సల్మాన్ చివరి 12 బంతుల్లో 11 సిక్స్‌లు కొట్టి ఒక రికార్డు సృష్టించాడు. దీంతో ఒకే ఓవర్‌లో 40 పరుగులు రాబట్టాడు. కేరళ క్రికెట్ లీగ్‌లో అదానీ తిరువనంతపురం రాయల్స్, కలికట్ గ్లోబ్‌స్టార్ మధ్య జరిగిన మ్యాచ్‌లో అభిమానులకు ఒక అద్భుతమైన ఎక్స్?పీరియన్స్ ఎదురైంది. కలికట్ గ్లోబ్‌స్టార్ జట్టు 18 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి కేవలం 115 పరుగులు మాత్రమే చేసింది. ఆ సమయంలో 13 బంతుల్లో 17 పరుగులు చేసి క్రీజ్‌లో ఉన్న సల్మాన్ నిజార్‌పై అందరి ఆశలు నిలిచాయి. 19వ ఓవర్‌లో సల్మాన్ మొదట 5 సిక్స్‌లు కొట్టి, చివరి బంతికి ఒక పరుగు తీసుకున్నాడు. ఆ తర్వాత చివరి ఓవర్‌లో 6 సిక్స్‌లు కొట్టాడు. ఈ ఓవర్‌లో ఒక నోబాల్, వైడ్ కూడా ఉన్నాయి. ఈ విధంగా ఒకే ఓవర్‌లో ఏకంగా 40 పరుగులు వచ్చాయి. సల్మాన్ చివరి 12 బంతుల్లో 11 సిక్స్‌లు కొట్టాడు. ఈ రెండు ఓవర్లలో మొత్తం 71 పరుగులు వచ్చాయి. దీంతో అతని జట్టు 20 ఓవర్లలో 186 పరుగులు చేసింది. సల్మాన్ కేవలం 26 బంతుల్లోనే 86 పరుగులు చేసి మ్యాచ్‌ను గెలిపించాడు. సల్మాన్ నిజార్ తన 86 పరుగుల ఇన్నింగ్స్‌లో మొత్తం 12 భారీ సిక్స్‌లు కొట్టాడు. ఈ కేరళ క్రికెట్ లీగ్ 2025 సీజన్‌లో సల్మాన్ విధ్వంసం క్రియేట్ చేయడం ఇది మొదటిసారి కాదు. గతంలో కూడా అతను 26 బంతుల్లో అజేయంగా 48 పరుగులు, 34 బంతుల్లో 51 పరుగులు చేశాడు. ఇదే సీజన్‌లో మరోసారి అతను 44 బంతుల్లో 77 పరుగులు కూడా చేశాడు. ఐపీఎల్ 2025లో మహేంద్ర సింగ్ ధోని నేతృత్వంలోని చెన్నై సూపర్ కింగ్స్ జట్టు సల్మాన్‌ను ట్రయల్స్‌కు పిలిచింది. అతని ఈ అద్భుతమైన ప్రదర్శనతో ఐపీఎల్ 2026 వేలంలో భారీ మొత్తం పలికే అవకాశం ఉంది.

## ఆసియా కప్ మ్యాచ్ టైమింగ్స్‌లో మార్పు

ఆసియా కప్ 2025 ప్రారంభానికి మరికొన్ని రోజులే మిగిలి ఉన్నాయి. ఈ టోర్నమెంట్ సెప్టెంబర్ 9 నుంచి మొదలవుతుంది. ఇందులో ఆసియాలోని 8 జట్లు తలపడనున్నాయి. అయితే, టోర్నమెంట్ ప్రారంభానికి ముందు ఒక పెద్ద అప్‌డేట్ వచ్చింది. ఆసియా కప్ మ్యాచ్‌ల సమయాలలో ఒక ముఖ్యమైన మార్పు చేశారు. ఈ టోర్నమెంట్ యూఏఈ (దుబాయ్)లో జరుగుతుంది. నిజానికి, ఈ మ్యాచ్‌లు యూఏఈ కాలమానం ప్రకారం సాయంత్రం 6 గంటలకు ప్రారంభం కావాల్సి ఉంది. కానీ, పగటిపూట ఎక్కువగా వేడిగా ఉండటం వల్ల మ్యాచ్‌ను అరగంట ఆలస్యంగా, అంటే సాయంత్రం 6:30 గంటలకు ప్రారంభించాలని నిర్ణయించారు. ఆసియా కప్ 2025 ఈసారి టీ20 ఫార్మాట్‌లో జరుగుతుంది. ఈ మ్యాచ్‌లు భారత కాలమానం ప్రకారం రాత్రి 7:30 గంటలకు ప్రారంభం కావాల్సి ఉంది. అయితే, ఇప్పుడు షెడ్యూల్‌లో మార్పు కారణంగా, భారత్‌లో ఈ మ్యాచ్‌లను రాత్రి 8 గంటల నుంచి ప్రత్యక్షంగా చూడవచ్చు. యూఏఈలో సెప్టెంబర్ నెలలో దాదాపు 40 డిగ్రీల ఉష్ణోగ్రత ఉంటుంది. ఈ వేడి నుంచి ఆటగాళ్లకు కాస్త ఉపశమనం లభించడానికి మ్యాచ్ సమయాన్ని అరగంట పెంచారు. క్రికెట్ బోర్డు ఈ సమయాన్ని మార్చాలని బ్రాడ్‌కాస్టర్స్‌ను కోరింది. ఆ తర్వాత భరించలేని వేడిని దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నారు. ఆసియా కప్‌లో ఫైనల్‌తో కలిపి మొత్తం 19 మ్యాచ్‌లు జరుగుతాయి. వీటిలో 18 మ్యాచ్‌ల సమయాలను అరగంట పెంచారు. ఈ 18 మ్యాచ్‌లు డే-నైట్ మ్యాచ్‌లు. అయితే, సెప్టెంబర్ 15న యూఏఈ, ఒమన్ మధ్య జరిగే పగటి మ్యాచ్ సమయాలలో ఎలాంటి మార్పు లేదు. ఈ మ్యాచ్ భారత కాలమానం ప్రకారం సాయంత్రం 5:30 గంటలకు ప్రారంభమవుతుంది.



## చిన్నస్వామి వద్ద తొక్కిసలాట ఘటన

### మృతుల కుటుంబాలకు ఆర్సీబీ నష్టపరిహారం



బెంగళూరులో జరిగిన తొక్కిసలాట ఘటనలో మృతుల కుటుంబాలకు ఆర్సీబీ యాజమాన్యం నష్టపరిహారం ప్రకటించింది. ఐపీఎల్ 2025 ట్రోఫీ నెగ్గిన తర్వాత, జూన్ 4న బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం బయట తొక్కిసలాట జరిగింది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు విజయాన్ని సెలబ్రేట్ చేసుకోవడానికి వేలాది మంది అభిమానులు బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియానికి వచ్చారు. అయితే ఈ సమయంలో స్టేడియంలోకి వెళ్లేందుకు ప్రయత్నిస్తూ, పోలీసులు ఏర్పాటు చేసిన బారికేడ్లు దూకి వెళ్లారు. ఈ క్రమంలో అభిమానుల మధ్య చిన్నస్వామి స్టేడియం బయట జరిగిన తొక్కిసలాటలో 11 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ తొక్కిసలాట ఘటనపై దాదాపు 3 నెలల తరువాత రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఫ్రాంచైజీ స్పందించింది. ఇది అనుకోకుండా జరిగిన దురదృష్టకర సంఘటనగా పేర్కొన్న ఆర్సీబీ తాజాగా శనివారం, ఆగస్టు 30న భారీ ప్రకటన చేసింది. చిన్నస్వామి వద్ద జరిగిన తొక్కిసలాటలో చనిపోయిన 11 మంది కుటుంబాలకు ఒక్కొక్కరికి 25 లక్షల రూపాయలు నష్టపరిహారంగా అందిస్తామని ప్రకటించారు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఆర్సీబీ కేర్స్ ప్రారంభించింది. తమ సోషల్ మీడియా ఖాతాలో పోస్ట్ షేర్ చేయడం ద్వారా ఈ విషయాన్ని ప్రకటించింది. ఐపీఎల్ ఫ్రాంచైజీ బెంగళూరు కేర్స్ పేరుతో ఒక మంచి పనిని ప్రారంభించింది. 'జూన్ 4, 2025న మా హృదయాలు ముక్కలయ్యాయి. బెంగళూరు కుటుంబానికి చెందిన 11 మంది సభ్యులను కోల్పోవాల్సి వచ్చింది. వారు ఎప్పటికీ ఆర్సీబీ ఫ్యామిలీలో భాగం. ఇది మన నగరం (బెంగళూరు), మన సొసైటీ. మన జట్టును అందరి నుంచి ఇది వేరు చేస్తుంది. తొక్కిసలాటలో చనిపోయిన వారి జ్ఞాపకాలు మన హృదయాలలో ఎప్పటికీ నిలిచి ఉంటాయి' అని ఆర్సీబీ పోస్ట్ చేసింది. సోషల్ మీడియా హ్యాండిల్స్ ద్వారా కీలక వ్యాఖ్యలు చేసింది. 'ఎంత డబ్బు ఇచ్చినా చనిపోయిన మనుషులు లేరన్న లోటును తీర్చలేము. కానీ మొదటి అడుగుగా బెంగళూరు ఆ వ్యక్తుల కుటుంబాలకు ఒక్కొక్కరికి 25 లక్షల రూపాయలు ఇవ్వాలని నిర్ణయం తీసుకుంది. ఇది కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాదు. వారి కుటుంబాల సంరక్షణకు ఒక వాగ్దానం' అని పేర్కొంది.

## డీపీఎల్‌లో రచ్చ రచ్చ..

### నితీష్ రాణా-దిగ్వేష్ రాఠీలకు జరిమానా

ఢిల్లీ ప్రీమియర్ లీగ్ 2025లో వాగ్వాదం తర్వాత నితీష్ రాణా, దిగ్వేష్ రాఠీలకు భారీ జరిమానా విధించారు. ఈ సంఘటన శుక్రవారం జరిగిన ఢిల్లీ ప్రీమియర్ లీగ్ ఎలిమినేటర్ మ్యాచ్‌లో జరిగింది. ఈ మ్యాచ్ వెస్ట్ ఢిల్లీ లయన్స్, సౌత్ ఢిల్లీ సూపర్‌స్టార్స్ మధ్య జరిగింది. నితీష్ రాణా, దిగ్వేష్ రాఠీలు ఇద్దరూ మైదానంలో గొడవ పడడం, ఒకరికొకరు సైగలు చేసుకోవడం వల్ల వారిపై జరిమానా విధించారు. మ్యాచ్ తర్వాత డీపీఎల్ ఒక పత్రికా ప్రకటన విడుదల చేసింది. ఆ ప్రకటన ప్రకారం.. నితీష్ రాణాతో గొడవ కారణంగా దిగ్వేష్ రాఠీకి 80 శాతం మ్యాచ్ ఫీజు జరిమానా విధించారు. ఎనిమిదో ఓవర్‌లో నితీష్ రాణా దిగ్వేష్ వేసిన బంతులకు వరుసగా మూడు సిక్సర్లు కొట్టడంతో వారిద్దరి మధ్య వాగ్వాదం మొదలైంది. నితీష్ రాణా రివర్స్ స్వీప్ చేసి సిక్స్ కొట్టిన తర్వాత వాతావరణం మరింత హీటెక్కింది. దిగ్వేష్ రాఠీ ఇలా ఇబ్బందుల్లో పడటం ఇది మొదటిసారి కాదు. అంతకు ముందు ఐపీఎల్ 2025లో కూడా అతనికి మూడుసార్లు జరిమానా విధించారు. డీపీఎల్ విడుదల చేసిన పత్రికా ప్రకటనలో.. ఆర్టికల్ 2.2 కింద క్రీడా స్ఫూర్తిని ఉల్లంఘించినందుకు దిగ్వేష్ రాఠీపై 80 శాతం మ్యాచ్ ఫీజు జరిమానా విధించినట్లు పేర్కొంది. అదేవిధంగా, నితీష్ రాణాకు ఆర్టికల్ 2.6ను ఉల్లంఘించినందుకు 50 శాతం మ్యాచ్ ఫీజు జరిమానా విధించారు. నితీష్ రాణా ఎలిమినేటర్ మ్యాచ్‌లో 55 బంతుల్లో 134 పరుగులతో అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడి, వెస్ట్ ఢిల్లీ లయన్స్‌కు 7 వికెట్ల విజయాన్ని అందించాడు. ఈ విజయంతో వెస్ట్ ఢిల్లీ లయన్స్ క్వాలిఫైయర్ 2లో స్థానం సంపాదించుకుంది. ఈ మ్యాచ్ ఆగస్టు 30న ఈస్ట్ ఢిల్లీ రైడర్స్‌తో జరుగుతుంది. ఫైనల్ మ్యాచ్ ఆగస్టు 31న సెంట్రల్ ఢిల్లీ కింగ్స్‌తో జరుగుతుంది. దిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో వెస్ట్ దిల్లీ లయన్స్, సౌత్ దిల్లీ సూపర్‌స్టార్స్ మధ్య దిల్లీ ప్రీమియర్ లీగ్ (డీపీఎల్) 2025 ఎలిమినేటర్ మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్‌లోనే ఇరువురు ఆటగాళ్లు ఘర్షణ పడ్డారు. ఈ డూ-ఆర్-డై మ్యాచ్‌లో ఇరుజట్లు హోరాహోరాగా పోరాడాయి. ఈ మ్యాచ్‌లో దిగ్వేశ్ రాఠీ వేసిన మొదటి ఓవర్? రెండో బంతికి నితీశ్ రాణా ఫోర్ కొట్టాడు. ఆ తరువాత వరుస బంతుల్లో 3 సిక్సర్లు బాదాడు. తరువాత దిగ్వేశ్ వేసిన రెండో ఓవర్‌లోనూ నితీశ్ రెచ్చిపోయి ఆడాడు. ఒక ఫోర్, 2 సిక్స్‌లు కొట్టాడు. అప్పుడే దిగ్వేశ్ రాఠీ మైండ్ గేమ్ ఆడడం మొదలు పెట్టాడు. స్పీడ్‌గా వచ్చి బంతి వేసినట్లు యాక్ట్ చేశాడు. దీనితో నితీశ్‌కు చిర్రెత్తుకు వచ్చింది. దిగ్వేశ్ రాఠీ మరో బంతి వేసేటప్పుడు పక్కకు తప్పుకున్నాడు. దీనితో ఇరువురు ఆటగాళ్ల మధ్య మాటల యుద్ధం నడిచింది.



చివరకి సహనం కోల్పోయిన నితీశ్ దూకుడుగా దిగ్వేశ్ వైపునకు వెళ్లాడు. ప్రమాదం గమనించిన ఎంపైర్లు, తోటి ఆటగాళ్లు అతన్ని ఆపడంతో వివాదం కాస్త సద్దుమణిగింది. ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ తరఫున స్పిన్నర్ దిగ్వేశ్ రతి (25) ఆడిన విషయం తెలిసిందే. అయితే శుక్రవారం జరిగిన డీపీఎల్ మ్యాచ్‌లో, దిగ్వేశ్ రాఠీ తాను వేసిన రెండు ఓవర్లలో ఏకంగా 39 పరుగులు ఇచ్చాడు. అందులో 38 పరుగులు ఒక్క రాణానే కొట్టాడు. అయితే ఇదే మ్యాచ్‌లో నితీశ్ రాణా సహచరుడు క్రిష్ యాదవ్ కూడా ప్రత్యర్థి ఆటగాళ్లతో ఘర్షణ పడ్డాడు. కానీ ఈసారి నితీశ్ రాణా ఆ గొడవను ఆపాడు.

ఈ వీడియో కూడా ఫుల్ వైరల్ అయ్యింది. ఇంతకీ ఏం జరిగిందంటే? అమన్ భారతి వేసిన బంతికి భారీ షాట్ ఆడాలని క్రిష్ ప్రయత్నించాడు. కానీ బౌండరీ వద్ద ఉన్న అన్మోల్ శర్మ దానిని క్యాచ్? చేశాడు. దీనితో ఔట్? అయిన క్రిష్? ప్రత్యర్థి ఆటగాడితో గొడవకు దిగాడు. అయితే అంతకు ముందు దిగ్వేశ్?తో గొడవ పడిన నితీశ్, ఈసారి గొడవలు వద్దు అంటూ తన సహచరుడిని అక్కడ నుంచి తీసుకెళ్లిపోయాడు. దీనితో ఈ వీడియో కూడా వైరల్ అయ్యింది.

# నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI | వాస్తవాలే వార్తలుగా..






# దసరా కానుకగా పవన్ కళ్యాణ్ ఓజి

## సువ్విసువ్వి పాటకు వేలాది లైక్‌లు

హరిహర వీరమల్లు చిత్రంతో నిరాశపరిచిన పవన్ కళ్యాణ్ ఇప్పుడు ఓజీ చిత్రంతో ఫ్యాన్స్‌కి మంచి కిక్ ఇవ్వబోతున్నాడు. ఈ సినిమా ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తోన్న ' ఓజీ ' చిత్రం దసరా కానుకగా సెప్టెంబర్ 25న రిలీజ్ కానుంది. నందమూరి బాలకృష్ణ, బోయపాటి శ్రీను కాంబినేషన్లో తెరకెక్కుతోన్న 'అఖండ 2' చిత్రం దసరాకి వస్తుందని ముందు ప్రచారం జరిగినా, అది రేసు నుంచి తప్పుకోవడంతో 'ఓజీ'కి మరింత ప్లస్ కానుంది. సుజీత్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రాన్ని డీవీవీ ఎంటర్-టైన్‌మెంట్స్ బ్యానర్‌పై డీవీవీ దానయ్య నిర్మించారు. పీరియాడికల్ గ్యాంగ్‌స్టర్ డ్రామాగా రానున్న ఈ చిత్రంలో పవన్ సరసన ప్రియాంక అరుళ్ మోహన్ కథానాయికగా నటిస్తోంది. ఎప్పుడో రావాల్సిన ఈ చిత్రం పవన్ కళ్యాణ్ బిజీ షెడ్యూల్ కారణంగా కాస్త ఆలస్యమైంది. చివరికి అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని సెప్టెంబర్ 25న రిలీజ్‌కి సిద్ధమైంది. ఓవర్సీస్‌లో ఒకరోజు ముందుగానే ప్రీమియర్ షోలు పడనున్నాయి. ఇందుకోసం ఇప్పటికే అడ్వాన్స్ బుకింగ్స్ కూడా మొదలయ్యాయి. ఈ చిత్రానికి సంబంధించి స్టోరీ లైన్ ఒకటి బలంగా వినిపిస్తోంది. అదే నిజమైతే 'ఓజీ' బ్లాక్‌బస్టర్ కావడం ఖాయం అంటూ ఫ్యాన్స్ చెప్పుకొస్తున్నారు. సోషల్‌మీడియాలో వినిపిస్తోన్న సమాచారం ప్రకారం ... ముంబయి అండర్ వరల్డ్ నుండి పూర్తిగా మాయమైన 'ఓజస్ గంభీర' మళ్లీ తిరిగి రావడం, చీకటి ప్రపంచాన్ని శాసిస్తోన్న నిరంకుశ శత్ర-ువైన ఓమి భావుని మట్టి కరిపించి తన సామ్రాజ్యాన్ని మళ్లీ ఎలా హస్తగతం చేసుకున్నాడన్నది చిత్ర కథగా తెలుస్తుంది. ఓజస్ గంభీర ప్రత్యర్థుల్ని ఎంత కిరాతకంగా హతమార్చాడు, నమ్మక ద్రోహానికి పాల్పడిన వారిని ఎలా శిక్షించాడు వంటి సీన్స్‌ని సుజీత్ చాలా అద్భుతంగా తెరకెక్కించాడట. పదేళ్లు కనిపించకుండా పోయిన ఓజస్ ఎక్కడికి వెళ్లాడు, ఏం చేశాడు అన్నది ఏ మాత్రం గెస్ చేయలేరట. కథ వినడానికి రొటీ-న్‌గానే ఉన్నా సుజీత్ టేకింగ్ సినిమాని మరో స్థాయికి తీసుకెళతాడని ముచ్చటించుకుంటున్నారు. వినాయక చవితి సందర్భంగా రిలీజ్ చేసిన 'సువ్వి సువ్వి' సాంగ్‌లో అయితే పవన్ లుక్ ఫ్యాన్స్‌కి తెగ నచ్చేసింది అని చెప్పాలి. ఈ మూవీ కోసం ఫ్యాన్స్ చాలా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.



# ఎమోషనల్ స్టోరీ లైన్‌లో ఘాటీ

## విడుదల కోసం అభిమానుల ఆసక్తి



స్టార్ బ్యూటీ అనుష్క శెట్టి లీడ్ రోల్‌లో నటిస్తున్న తాజా చిత్రం 'ఘాటి' ఇప్పటికే ప్రేక్షకుల్లో మంచి బజ్ క్రియేట్ చేసింది. దర్శకుడు క్రిష్ జాగర్లమూడి తెరకెక్కిస్తున్న ఈ చిత్రం ఎప్పుడు ఎప్పుడు విడుదల అవుతుందా అని అందరూ ఆసక్తిగా చూస్తున్నారు. ఈ సినిమా పలు కారణాల వల్ల వాయిదా పడుతూ వచ్చింది. ఇక ఇప్పుడు ఈ చిత్రం సెప్టెంబర్ 5న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అయింది. ఈ చిత్రానికి సంబంధించిన ప్రమోషన్స్ కూడా శరవేగంగా జరుపుతున్నారు. ఈ క్రమంలో ఈ చిత్రం తాజాగా సెన్సార్ పనులు కూడా ముగించుకుంది. కాగా ఈ సినిమాకు సెన్సార్ బోర్డు యూ/ఎ సర్టిఫికెట్ జారీ చేసింది. ఈ సినిమాలో శీలవతి పాత్రలో అనుష్క స్టన్నింగ్ పర్ఫార్మెన్స్‌తో ప్రేక్షకులను ఆకట్టుకోనుందని చిత్ర యూనిట్ చెబుతోంది. ఈ చిత్ర రన్-టైమ్‌ను 2 గంటల 37 నిమిషాలకు లాక్ చేశారు మేకర్స్. కాగా ఈ సినిమాలోని యాక్షన్ సీక్వెన్స్‌లు ప్రేక్షకులను థ్రిల్ చేస్తాయని చిత్ర యూనిట్ వెల్లడించింది. ఈ సినిమా కథ ఎమోషనల్ జర్నీగా ప్రారంభమై, ఇంటర్వెల్ వరకు సున్నితంగా నడిచినప్పటికి, ఇంటర్వెల్ తర్వాత మాత్రం ఆడియన్స్‌ను పూర్తిగా షాక్‌కు గురిచేయడం ఖాయం అంటున్నారు. ఇంటర్వెల్ తర్వాత కథ ఒక్కసారిగా అతి తీవ్ర యాక్షన్ మోడ్ లోకి వెళ్లి, గంజాయి మాఫియా నేపథ్యం పై రగిలే కథతో ప్రేక్షకులను సీట్ ఎడ్జ్‌లో కూర్చోబెట్టనుందట. కోట్లాది అభిమానులను సంపాదించుకున్న అనుష్క పెద్దగా సినిమాలు చేయక పోవడంతో, ఆమె అభిమానులు కొత్త సినిమా కోసం చాలా రోజులుగా ఎదురు చూస్తున్నారు.

# మీనాక్షి జోరు జీరోకి దగ్గరలో!

టాలీవుడ్ కి ఉవ్వెత్తున దూసుకొచ్చింది మీనాక్షి చౌదరి. తొలి సినిమా -ఇచట వాహనములు నిలుపరాదు%-%తో డీసెంట్ హిట్ అందుకుంది. ఆ సినిమా రిలీజ్ కు ముందే అమ్మడిలో ప్రతిభను గుర్తించిన గురూజీ త్రివిక్రమ్ సక్సెస్ అవుతుందని ముందే జోస్యం చెప్పారు. ఆయన అన్నట్లుగానే సక్సెస్ అయింది. వరుస అవకాశాలతో బిజీ నటిగా మారింది.%-% గుంటూరు కారం%-%లో సెకెండ్ లీడ్ ఛాన్స్ ఇచ్చి గురూజీ సైతం ప్రోత్స హించారు. అంతకుముందే %-%హిట్ ది సెకెండ్ కేస్%-% తో మరోహిట్ ఖాతాలో వేసుకుంది. అదే సమయంలో కోలీవుడ్ లో %-%కోలై %-%చిత్రంతో లాంచ్ అయింది. అక్కడా అనుకున్నట్లుగా అవకాశాలు బాగానే వరించాయి. ఆరంభంలో దళపతి విజయ్ సరసన %-%ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్%-% లో ఛాన్స్ అందు కుంది. మొత్తంగా గత ఏడాది ఆరు సినిమాలతో ప్రేక్షకుల మధ్యలోనే ఉంది. కానీ వాటిలో విజయాలెన్ని అంటే? ఒకటి రెండే కనిపిస్తున్నాయి. మరి ఈ వైఫల్యాలు మీనాక్షి జోరుకు బ్రేక్ లు వేసాయా? ఆజోరు జీరోకి కూడా పడిపోయే అవకాశం ఉందా? అంటే సన్నివేశం అలాగే కనిపిస్తోంది. ఈ ఏడాది %-%సంక్రాంతికి వస్తున్నాం %-%తో బ్లాక్ బస్టర్ అందుకుంది. అదీ సెకెండ్ లీడ్ లోనే. సినిమా పెద్ద విజయం సాధించినా? చేతిలో కొత్త సినిమాలైతే ఏవీ కనిపించలేదు. ప్రస్తుతం %-%అనగనగా ఒక రోజు%-% అనే సినిమా చేస్తోంది. ఈ సినిమా ప్రారంభమైన దగ్గర నుంచి మళ్లీ ఎలాంటి అప్ డేట్ లేదు. ఇది మీనాక్షి కెరీర్ లో ఏమాత్రం ఊహించనది. అమ్మడు స్పీడ్ కు స్టార్ లీగ్ లో చేరడం పెద్ద పనిగా కనిపించలేదు. సక్సెస్ తో వచ్చిన గుర్తింపు..పెర్ఫార్మర్ కావడంతో? ఆ ట్యాలెంట్ తో స్టార్ లీగ్ ఈజీ అనుకున్నా? చేతిలో ఛాన్సులు లేకపోవడం అన్నది వెనక్కి లాగుతోంది. మరి అమ్మడు ఈ దశను ఎలా దాటుతుందో చూడాలి. ప్రస్తుతం నాయికల మధ్య పోటీ ఎలా ఉంది? అన్నది చెప్పాల్సిన పనిలేదు. ట్యాలెంట్ తో పాటు అదృష్టం కూడా ఉంటేనే అవకాశాలు వస్తున్నాయి. పైగా మీనాక్షి చౌదరి కొన్ని పరిమితులతోనే నటిగా కొనసాగుతోంది. గ్లామర్ పాత్రలకు తొలి నుంచి దూరంగానే ఉంది. ఆ కారణంగానూ కొన్ని అవకాశాలు కోల్పోయింది. మరి ఇప్పుడు ఛాన్సులు లేని వేళ సడలింపు ఇస్తుందా? ఇచ్చినా ఇండస్ట్రీ కొత్త చాన్సులు కల్పిస్తుందా? అన్నది వేచి చూడాలి.

# మిరాయ్ చిత్రంపై అంచనాలు పెంచిన ట్రైలర్

ఈ మధ్యకాలంలో వందల కోట్ల బడ్జెట్‌తో రూపొందుతున్న సినిమాలు కూడా గ్రాఫిక్స్ విషయంలో నెటిజన్లను మెప్పించలేక ట్రోలింగ్ బారిన పడుతున్నాయి. కానీ యంగ్ హీరో తేజ సజ్జ పరిమిత బడ్జెట్‌లోనూ వావ్ ఫ్యాక్టర్ ఉన్న విజువల్ సినిమాలతో సూపర్ హీరోగా ఎదుగుతున్నాడు. 'హనుమాన్' తర్వాత ఆయన జాగ్రత్తగా సినిమాలు ఎంచుకుని, పాన్ ఇండియా ప్రేక్షకులకు యూనివర్సల్ కంటెంట్ అందిస్తున్నాడు. తాజాగా, కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో తెరకెక్కిన 'మిరాయ్' ట్రైలర్ రిలీజ్ అయింది. కేవలం మూడు నిమిషాల -ట్రైలర్ మాత్రమే అయినా, సినిమాపై అంచనాలను విపరీతంగా పెంచింది. ప్రారంభం నుండి ముగింపు వరకు ప్రతి ఫ్రేమ్ గూస్‌బంప్స్ ఇచ్చేలా ఉంది. ఈ మధ్యకాలంలో ఇంత యునానిమస్ పాజిటివ్ రెస్పాన్స్ పొందిన -ట్రైలర్ మరొకటి రాలేదని చెప్పాలి. -ట్రైలర్‌లో హీరో తేజ సజ్జ, విలన్ కోసం వెతికే తొమ్మిది శక్తివంతమైన గ్రంథాలు, వాటిని అడ్డుకునే యోధుడి పోరాటం, ఎనర్జిటిక్ యాక్షన్ స్టంట్స్, అడ్వెంచర్ ఎలిమెంట్స్ అందించిన విధంగా సన్నివేశాలు ఉన్నాయి.యోధుడిగా కనిపించబోతున్న తేజ.. మరోసారి సూపర్ హీరోగా -ట్రైలర్‌తో సక్సెస్ అయ్యాడు. -ట్రైలర్ చివర్లో శ్రీరాముడు షాట్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ విజువల్ ఎఫెక్ట్స్ విషయంలో సోషల్ మీడియాలో ప్రశంసలు పొందుతోంది. ఈ సినిమాలో డైనమిక్ హీరో మంచు మనోజ్, సీనియర్ హీరోయిన్ శ్రియ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. మొత్తంగా, ఈ ఫాంటసీ యాక్షన్-అడ్వెంచర్ సినిమా పాన్ ఇండియా ప్రేక్షకులకు అంచనాలను పెంచుతూ, సెప్టెంబర్ 12న బాక్సాఫీస్ దగ్గర సెన్సేషన్ క్రియేట్ చేయడానికి సిద్ధంగా ఉంది.




# అల్లు అరవింద్ ఇంట విషాదం

**అల్లు రామలింగయ్య సతీమణి కన్నుమూత**

**భౌతిక కాయం సదర్శించిన నివాళి అర్పించిన ప్రముఖులు**

అల్లు అరవింద్ ఇంట విషాదం నెలకొంది. ఆయన తల్లి, దివంగత అల్లు రామలింగయ్య భార్య కనకరత్నమ్మ (94) కన్నుమూశారు. గత కొంతకాలంగా వృద్ధాప్య సమస్యలతో బాధపడుతోన్న ఆమె శనివారం తెల్లవారుజామున తుదిశ్వాస విడిచారు. ఈ వార్త తెలిసిన వెంటనే చిరంజీవి కుటుంబం అల్లు అరవింద్ ఇంటికి చేరుకున్నారు. ప్రస్తుతం రామ్ చరణ్, అల్లు అర్జున్‌లు షూటింగ్ నిమిత్తం మైసూర్, ముంబయిలో ఉన్నారు. మధ్యాహ్నం వారు హైదరాబాద్ చేరుకున్నారు. కనకరత్నమ్మ మరణవార్త తెలుసుకున్న సినీ ప్రముఖులు ఆమె పార్థివదేహానికి నివాళులు అర్పించేందుకు అల్లు అరవింద్ ఇంటికి చేరుకున్నారు. ఈ నేపథ్యంలో ఆయన నివాసం వద్ద బందోబస్తు ఏర్పాటు-చేశారు. మా అత్తయ్య.. దివంగత అల్లు రామలింగయ్య భార్య కనకరత్నమ్మ శివైక్యం చెందడం ఎంతో బాధాకరం. మా కుటుంబాలపై ఆమె చూపిన ప్రేమ, ధైర్యం, జీవిత విలువలు ఎప్పటికీ మాకు ఆదర్శం. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని దేవుడిని ప్రార్థిస్తున్నానని చిరంజీవి అన్నారు. మా అత్తయ్య.. దివంగత అల్లు రామలింగయ్య భార్య కనకరత్నమ్మ శివైక్యం చెందడం ఎంతో బాధాకరం. మా కుటుంబాలపై ఆమె చూపిన ప్రేమ, ధైర్యం, జీవిత విలువలు ఎప్పటికీ మాకు ఆదర్శం. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని దేవుడిని ప్రార్థిస్తున్నాను' అని తెలిపారు. కనక రత్నమ్మ గారి జీవితం, కుటుంబం కోసం చూపిన సేవ, ప్రేమ, మరియు ధైర్యం ఎల్లప్పుడూ అల్లు కుటు-ంబం కోసం మార్గద ర్శకంగా నిలుస్తుం ది. దివంగత అల్లు రామలిం గయ్య సతీమణి కనక రత్నమ్మ కన్నుమూశారని తెలిసి చింతిస్తున్నాను. చెన్నైలో ఉ న్నప్పటినుంచి ఎంతో ఆప్యాయత చూపే వారు. చుట్టూఉన్నవారిపై అమితమైన ప్రేమాబి, మానాలు



చూపేలా తన కుమార్తె సురేఖను తీర్చిదిద్దా రు. కనకరత్నమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని భగవం తుడిని ప్రార్థిస్తు న్నాను. అల్లు అరవింద్‌కు, వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తు న్నానని పవన్ కల్యాణ్ తెలిపారు. వార్తతెలిసిన వెంటనే అల్లు అర్జున్ కూడా చేరుకున్నారు. నానమ్మ మృతి చెందిన విషయం తెలుసుకున్న అల్లు అర్జున్ ముంబైలో తన సినిమా షూటింగ్‌ను మధ్యలో ఆపేసి హుటాహుటిన హైదరాబాద్ వచ్చారు. అనంతరం నానమ్మ మృతదేహాన్ని చూసి కన్నీటిపర్యంతమయ్యారు. ఈ క్రమంలోనే అల్లు అరవింద్ ఇంటికి చేరుకున్న మెగాస్టార్ చిరంజీవి, ఆయన సతీమణి సురేఖ తన తల్లి మరణంతో శోకసంద్రంలో ఉన్న అల్లు అరవింద్, అలాగే తీవ్ర దుఃఖంలో ఉన్న అల్లు అర్జున్‌ను చిరంజీవి ఓదార్చారు. ఇక నానమ్మ మీద ఉన్న ప్రేమతో అల్లు అర్జున్ చిరంజీవి ఎదుట



కంటతడి పెట్టు-కున్నారు. మరోవైపు అల్లు కనకరత్నమ్మ మృతి పట్ల సినీ ప్రముఖులు, అభిమానులు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నారు. పవన్ కల్యాణ్ సతీమణి కూడా హాజరయ్యారు. అయితే తన అమ్మమ్మ మృతి చెందిన విషయం తెలుసుకున్న నటుడు రామ్ చరణ్ మైసూరులో తన సినిమా షూటింగ్‌ను మధ్యలో ఆపేసి హుటాహుటిన హైదరాబాద్ వచ్చారు. అనంతరం అమ్మమ్మ మృతదేహాన్ని చూసి కన్నీటిపర్యంతమయ్యారు. ఈ క్రమంలోనే మేనమామ అరవింద్‌తో పాటు- అల్లు అర్జున్‌ని రామ్ చరణ్ ఓదార్చారు. పెద్ది సినిమా షూటింగ్‌లో మధ్యలో ఆపేసి రామ్ చరణ్ హైదరాబాద్ చేరుకున్నారు. నటులు వెంకటేశ్, బ్రహ్మానందం, దర్శకుడు త్రివిక్రమ్ ఆమెకు నివాళి అర్పించారు. పలువురు సినీ ప్రముఖులు వచ్చి పలకరించారు.


Printed, Published and Owned by **SHAIK FAREED,** and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 6-1-303, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: **SHAIK FAREED.** RNI NO : **TGTEL/25/A1737** Email: netisakshinews@gmail.com. Phone No: 9119949944, 966605221

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
ఆదివారం
31 ఆగస్టు 2025


# మహా ధర్నాకు ఉపాధ్యాయులు తరలి రావాలి




## పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు లయన్ అశ్విని చంద్రశేఖర్

**నేటి సాక్షి, దేవరకద్ర ఆగస్టు 30 :** ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఆశని పాతంగా మారిన సి పి ఎస్ ను రద్దు చేసి ఓ పి ఎస్ ను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర శాఖ ఇచ్చిన పిలుపు మేరకు వచ్చే నెల సెప్టెంబర్ 1న హైదరాబాద్ లోని ఇందిరా పార్కు వద్ద నిర్వహిస్తున్న మహాధర్నా కు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో తరలిరావాలని పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు లయన్ అశ్విని చంద్రశేఖర్ పిలుపు నిచ్చారు. మహా ధర్నాకు ఉపాధ్యాయులను సమాయత్తం చేస్తూ శనివారం దేవరకద్ర మండలం లక్ష్మీ పల్లిలోని ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ల ఆవరణలో గోడ పత్రిక ను, నినాదాల కార్డులను ఉపాధ్యాయులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అశ్విని చంద్రశేఖర్ మాట్లాడుతూ పి ఆర్ టి యు టి ఎస్ ఉపాధ్యాయ శాసన మండలి సభ్యులు పింగళి శ్రీపాల్ రెడ్డి నేతృత్వంలోని పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర అధ్యకులు గుండు లక్ష్మణ్ , ప్రధాన కార్యదర్శి పులగం దామోదర్ రెడ్డి సారథ్యంలో నిర్వహిస్తున్న మహా ధర్నాకు జిల్లా అధ్యక్షులు మదన్ మోహన్ యాదవ్, ప్రధాన కార్యదర్శి జి.సుధాకర్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు బుచ్చారెడ్డి ల ఆధ్వర్యంలో జిల్లా నుంచి ఉపాధ్యాయులు భారీ సంఖ్యలో తరలి వెళ్తున్నట్లు తెలిపారు. ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయుల సంక్షేమానికి తీవ్ర విఘాతం కలిగిస్తున్న సి పి ఎస్ ను రద్దు చేసి ఓ పి ఎస్ ను పునరుద్ధరించాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందని అన్నారు.సి పి ఎస్ ను రద్దు చేసేంత వరకు పి ఆర్ టి యు పోరాటం చేస్తుందని అన్నారు. సి పి ఎస్ రద్దుయే ప్రధాన లక్ష్యంగా మొదటి నుంచి పోరాటం చేస్తున్న సంఘం ఏదైనా ఉందంటే ఆ సంఘం పి ఆర్ టి యు టి ఎస్ ది మాత్రమేనని అన్నారు.పి ఆర్ టి యు టి ఎస్ సెప్టెంబర్ ఒకటిన నిర్వహించే మహా ధర్నాకు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ఇంచార్జి హెచ్ యం అస్రఖాద్రి , ప్రాథమిక పాఠశాల హెచ్ యం

# అపోలో యూనివర్శిటీలో సైబర్ డిఫెన్స్ హ్యాకథాన్

## మూడు రోజుల వర్క్‌షాప్ విజయవంతం

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** చిత్తూరు, ఆగస్టు 30: ది ఆపోలో యూనివర్శిటీ, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నిర్వహించిన సైబర్ భద్రత, ఎథికల్ హ్యాకింగ్ హ్యాండ్స్-ఆన్ వర్క్‌షాప్ విజయవంతంగా ముగిసింది. ఈ వర్క్‌షాప్‌లో 100 మంది విద్యార్థులు, 25 జట్లుగా విడిపోయి ఆధునిక సైబర్ సవాళ్లను ఎదుర్కొని తమ ప్రతిభను చాటుకున్నారు. ముగింపు రోజు శనివారం హ్యాకథాన్ పోటీ నిర్వహించారు, ఇందులో గెలిచిన జట్లకు %+×=% టెక్నాలజీస్ సంస్థ ద్వారా సెక్యూరిటీ రంగంలో ఇంటర్న్‌షిప్ అవకాశం కల్పించారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న సైబర్ సెక్యూరిటీ సమస్యలను పరిష్కరించడానికి హ్యాకథాన్ విద్యార్థులకు అవకాశం కల్పించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వైస్ చాన్సలర్ డా. హెచ్. వినోద్ భట్ హ్యాకథాన్ విజేతలకు ప్రశంసా పత్రాలు అందజేశారు. యువతలో నైపుణ్యాలు, పరిశోధన, ఉద్యోగ అవకాశాల అవగాహన పెంచడంలో ఈ వర్క్‌షాప్ కీలకమని తెలిపారు. అపోలో యూనివర్శిటీ ఎల్లప్పుడూ సాంకేతిక రంగంలో అవకాశాలు, నైపుణ్యాలు, పరిశోధనా మార్గాలు అందించడంలో ముందుంటుందని



పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డీన్ డాక్టర్ జగదీషన్, ఫ్యాకల్టీ కో-ఆర్డినేటర్లు డాక్టర్ మంజు, డాక్టర్ హిమబిందు, రీసోర్స్ పర్సన్, సీఐఆర్ టెక్నాలజీ సిఈవో సృజన్ అట్లూరి, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆపోలో బి.ఫార్మసీ విద్యార్థుల పరిశ్రమ సందర్శన




**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** చిత్తూరు, ఆగస్టు 29: ఆపోలో యూనివర్సిటీ బి.ఫార్మసీ విద్యార్థులు తిరుపతిలోని టాక్సిన్ ఏఆర్ బయోలాబ్స్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమను సందర్శించారు. ఈ సందర్శన ద్వారా విద్యార్థులకు ఔషధ పరిశ్రమలో తాజా టాక్సికాలజీ పరిశోధన, ప్రీ-క్లినికల్ పరీక్షలు, గుడ్ ల్యాబొరేటరీ ప్రాక్టీసెస్ (జి యల్ పి), పరిశ్రమ నిబంధనలపై ప్రాథమిక అవగాహన కల్పించారు. పరిశ్రమ నిపుణులు విద్యార్థులతో ముఖాముఖి సమావేశాలు నిర్వహించి, డ్రగ్ సేఫ్టీ, పరిశోధన నమూనాలు, పరిశ్రమలో ఉన్న ఉద్యోగ అవకాశాల గురించి వివరించారు. ఈ సందర్శన వల్ల విద్యార్థులు తరగతి గదిలో నేర్చుకున్న సిద్ధాంతాలను పరిశ్రమ స్థాయిలో ఎలా ఉపయోగించుకోవచ్చో బాగా అర్థం చేసుకున్నారు. ఈ కార్యక్రమాన్ని స్కూల్ ఆఫ్ హెల్త్ సైన్సెస్ డీన్ డాక్టర్ భాస్కర్‌రెడ్డి, బి.ఫార్మసీ అధ్యాపకులు సమన్వయం చేశారు. టాక్సిన్ డైరెక్టర్ డా. సయ్యద్ రహమతుల్లా, సి ఇ ఓ డా. సయ్యద్ నాసిర్ అహమ్మద్ పాల్గొని, విద్యార్థుల పరిశోధనా, ప్రొఫెషనల్ అభిరుచిని మరింత పెంపొందించేలా మార్గదర్శకం అందించారు.

# అక్రమ నిర్మాణాలకు అడ్డగా గగన్ పహాడ్

- టౌన్ ప్లాన్ అధికారులు నోటీసు ఇచ్చిన ఫలితం శూన్యం
- అధికారులు ఎవరైనా భయం లేకుండా అక్రమ నిర్మాణాలు
- అక్రమ నిర్మాణాలపై వెంటనే చర్యలు చేపట్టాలి

**మహేశ్వరం, నేటి సాక్షి :** అక్రమ నిర్మాణాలకు గగన్ పహాడ్ అడ్డగా మారిందని అక్రమ నిర్మాణాలపై వెంటనే మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. రాజేంద్రనగర్ మైలార్దేవ్పల్లి పరిధిలో అక్రమ నిర్మాణాలు గగన్ పహాడ్ భారీ షెడ్లు టౌన్ ప్లాన్ శ్రీధర్ బాబు నోటీసులు ఇచ్చిన పట్టించుకోని జిహెచ్ఎంసి అధికారులు అక్రమ నిర్మాణాలపై అధికారులు మౌనం పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయని స్థానిక ప్రజల ఆగ్రో వ్యక్తం చేస్తున్నారు. ఇంత జరుగుతున్న జిహెచ్ఎంసి అధికారులు ఎందుకు పట్టించుకోవడంలేదని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు. వెంటనే అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని అనుమతులు లేని వాటిని నేలమట్టం చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. యదేచ్ఛగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్న జిహెచ్ఎంసి అధికారులు ఎందుకు పట్టించుకోవడంలేదని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు వెంటనే అక్రమ నిర్మాణాలపై చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజలు కోరారు.



# రైతులకు పంటలపై అవగాహన సదస్సు

## వ్యవసాయ అధికారి : బన్న రజిత



**నేటి సాక్షి, నల్లబెల్లి ప్రతినిధి ఆగస్టు 30 :** నల్లబెల్లి మండలం బుచ్చిరెడ్డిపల్లి గ్రామంలో జరిగిన ఏరువాక సాగుబడి అవగాహనా కార్యక్రమంలో వ్యవసాయ అధికారి రజిత ఆధ్వర్యంలో కన్సల్టెంట్ జాతీయ ఆహార భద్రత, న్యూట్రిషన్ మిషన్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధికారి పి.సారంగం పాల్గొని. రైతుల పంటలు సందర్శించి రైతులకు వరి, ప్రత్తి, మొక్కజొన్న, కంది వంటి పంటలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఎరువుల వాడకం, కలుపు నివారణ, పీడకాల నియంత్రణ, అలాగే నానో ఎరువుల వినియోగం లాంటి ఆధునిక వ్యవసాయ పద్ధతులపై సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి విశ్వభాను, రైతులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ ఒకటి సిపిఎస్ ఉద్యోగులకు చీకటిదినం

## రాష్ట్ర అధ్యక్షుడు ప్రధాన కార్యదర్శులు పుప్పాల కృష్ణ కుమార్ హన్మండ్ల భాస్కర్



**నేటి సాక్షి, గన్నేరువరం,( బుర్ర అంజయ్య గౌడ్) :** గన్నేరువరం సెప్టెంబర్ ఒకటి సిపిఎస్ ఉద్యోగులకు చీకటి దినమని టీసిపిఎస్ ఈఏ రాష్ట్ర అధ్యక్షుడు ప్రధాన కార్యదర్శులు పుప్పాల కృష్ణకుమార్ హన్మండ్ల భాస్కర్ అన్నారు. శనివారం గుండ్లపల్లిలో విలేకరులతో మాట్లాడుతూ సిపిఎస్ విధానం ఉద్యోగులకు శాపంగా మారిందని 2004 సెప్టెంబర్ ఒకటిన సిపిఎస్ విధానం అమలులోకి వచ్చిందని సెప్టెంబర్ ఒకటిని సిపిఎస్ ఉద్యోగులు చీకటి దినంగా పరిగణిస్తున్నారని అన్నారు. ప్రతి సిపిఎస్ ఉద్యోగి సెప్టెంబర్ ఒకటిన నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరై నిరసన తెలిపాలని అన్నారు. జిల్లా కేంద్రాలలో రాష్ట్రస్థాయిలో జరిగే నిరసన కార్యక్రమాలలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. సిపిఎస్ విధానం రద్దు అయ్యే వరకు టిసిపిఎస్ఈఏ సిపిఎస్ ఉద్యోగుల పక్షాన ముందు వరుసలో ఉంటుందని అన్నారు. సంఘాలు శాఖలకు అతీతంగా సిపిఎస్ ఉద్యమం కొనసాగాలని అన్నారు. ఎన్నికలకు ముందు సిపిఎస్ విధానాన్ని అమలు చేస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని అన్నారు.

# ఉద్యోగుల విరమణ సన్మాన కార్యక్రమంలో దేవరకద్ర ఎమ్మెల్యే



**నేటి సాక్షి, దేవరకద్ర ఆగస్టు 30 :** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ పరిధిలోని భూత్పూర్ మున్సిపాలిటీ కేంద్రంలోని కేఎంఆర్ ఫంక్షన్ హాల్ లో శనివారం భూత్పూర్ ఎంపీడీవో ప్రభాకర్ ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమంలో దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) పాల్గొన్నారు. అలాగే మహబూబ్ నగర్ బృందావన్ గార్డెన్ లో మిషన్ భగీరథ ఈఈ బండ పుల్లారెడ్డి పదవీ విరమణ సన్మాన కార్యక్రమంలో కూడా ఎమ్మెల్యే పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టరేట్ లో పదవీ విరమణ పొందిన దేవరకద్ర తహశీల్దార్ కృష్ణయ్య సన్మాన కార్యక్రమంలో కూడా దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి ఉన్నతంగా ఎదగాలి




**నేటి సాక్షి, నల్లబెల్లి ఆగస్టు 30:** ప్రైవేట్ విద్యార్థుల మాదిరిగానే షూస్ వేసుకొని ప్రభుత్వ పాఠశాలకు వెళ్లాలనే ఉద్దేశంతోనే మెడపెల్లి ఎంపీపీఎస్ పాఠశాలలో ఉపాధ్యాయులలో ఒకరైన పూజారి.రవి (షూస్ దాతగా) విద్యార్థులకు షూస్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జడ్పీహెచ్ఎస్ మేడపల్లి హెచ్ఎం కృష్ణమూర్తి సమక్షంలో పంపిణీ కార్యక్రమం జరిగింది. పేద విద్యార్థులను ఆదుకోవాలనే ఉద్దేశంతో వీటిని అందించినట్లు తెలిపారు. విద్యార్థులు చిన్ననాటి నుండి కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఉపాధ్యాయులు పూజారి రవి పిల్లలను కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం రామరాజు, ఉపాధ్యాయులు డి. దాస్రు, ఎన్.మహేందర్ పాల్గొని పిల్లలను ఆశీర్వదించారు. విద్యార్థులు కొత్తగా అందించిన షూస్ పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ దాతకు కృతజ్ఞతలు తెలిపారు.

# కోదండరాంని సిపారస్ చేయడం పట్ల హర్షం

- ప్రొ. కోదండరాంకు తరిగి శాసనమండలి సభ్యునిగా గవర్నర్ కోటాకు మంత్రి వర్గం సిపారస్ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేసిన కప్పాటి పాండురంగా రెడ్డి



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 30 :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలో... పాండురంగారెడ్డి ఒక ప్రకటనలో... తెలియజేస్తూ....తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఒక సందర్భంలో కెసిఆర్ కంటే మిన్నగా సబ్బండ వర్గాల ఉద్యమ నాయకుడిగా అభిమానం పొందిన ప్రొ. కోదండరాం పై బిఆర్ఎస్ ఎన్నికుట్రలు, కుతంత్రాలు చేసిన న్యాయవాదులకు కోట్లరూపాయలు ఖర్చు చేసి సుప్రీం కోర్టు తీర్పుతో తాత్కాలిక పైచాసిక అనందం పొందినా కాంగ్రెస్ ప్రభుత్వం శాసనమండలి సభ్యునిగా ప్రోపెసర్ కోదండ రామ్ సార్ ని ప్రతిపాదిస్తూ తిరిగి గవర్నర్ ని కోరడం హర్షంచ దగ్గ విషయం అని రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్నయం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వివిధ వర్గాలను, ముఖ్యంగా మేధావులకు నమ్మకాన్ని కలించే ప్రయత్నంలో భాగంగానే ముఖ్యమ రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారని పాండురంగా రెడ్డి అన్నారు.కప్పాటి పాండురంగా రెడ్డి రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్

# ‘పైడిమడుగు’ అంగన్వాడీ కేంద్రాల్లో ఇసిసిఈ కార్యక్రమం



**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** ఐసిడిఎస్ (ఇంటిగ్రేటెడ్ చైల్డ్ డెవలప్‌మెంట్ సర్వీసెస్) శాఖ ఆదేశాల మేరకు ప్రతి నెల నాలుగవ శనివారం నిర్వహించే ఇసిసిఈ (ఎర్లీ చైల్డ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్) కార్యక్రమంలో భాగంగా కోరుట్ల మండలం పైడిమడుగు గ్రామంలోని ఐదు అంగన్వాడీ కేంద్రాల్లో శనివారం ఈ కార్యక్రమం నిర్వహించారు. పిల్లలకు పాఠ్యాంశాల అవగాహన ఈ సందర్భంగా ఆగస్టు నెలలో పిల్లలకు చెప్పిన పాఠ్యాంశాలను తిరిగి పిల్లలకే కాకుండా తల్లిదండ్రులకు, కుటుంబ సభ్యులకు కూడా వివరిస్తూ అవగాహన కల్పించారు. పిల్లలతో పాటలు, పద్యాలు, ఆటల రూపంలో చెప్పించడం ద్వారా వారు సులభంగా నేర్చుకునేలా చేయడమే కాకుండా, ఇంట్లో తల్లిదండ్రులు కూడా పిల్లలతో కలసి చదివేలా మార్గనిర్దేశం చేశారు.

### అంగన్వాడీ కేంద్రాల కార్యకలాపాల వివరణ

అంగన్వాడీ కేంద్రాల్లో ప్రతిరోజూ జరిగే విద్య, పోషకాహారం, ఆరోగ్య పరీక్షలు, ఆటల ద్వారా బోధన వంటి అంశాలను తల్లిదండ్రులకు వివరించారు. చిన్నారుల సమగ్ర అభివృద్ధి కోసం ఈ కార్యక్రమాల ప్రాముఖ్యతను స్పష్టం చేశారు.

### పిల్లలతో పాటుగా తల్లుల భాగస్వామ్యం

ఈ కార్యక్రమంలో పిల్లలు పాఠాలు చదవడం, పాటలు పాడడం, ఆటలలో పాల్గొనడం ద్వారా ఆనందంగా గడిపారు. తల్లులు కూడా పిల్లలతో కలిసి పాల్గొని, వారిని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు చంద్రకళ, మంజుల, విజయభారతి, గంగాజల, సుజలత, ఆయాలు, పిల్లలు, తల్లులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఐసిడిఎస్ సూపర్వైజర్ రాధిక పర్యవేక్షించారు.

# స్ఫూర్తివంతమైన సేవలకు ఘనంగా వీడ్కోలు

## జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ సత్కారం

**నేటి సాక్షి - జగిత్యాల క్రైం ( సల్ల మహేష్ ) :** విధి నిర్వర్తనలో మానవీయతతో పాటు క్రమశిక్షణకు ఆదర్శంగా నిలిచిన బీర్‌పూర్ ఏఎస్ఐ రవీందర్, సారంగాపూర్ హెడ్‌కానిస్టేబుల్ అహ్మద్ మొయినుద్దీన్‌లకు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఘన వీడ్కోలు పలికారు. శనివారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎస్పీ స్వయంగా శాలువాలు కప్పి, పూలమాలలు వేసి జ్ఞాపికలను అందజేశారు. అనంతరం పోలీస్ బ్యాండ్ తో వీరిని పోలీసు వాహనంలో ఎక్కించి అంగరంగ వైభవంగా వీడ్కోలు పలికారు.




### త్యాగమయమైన పోలీసు సేవలు

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ప్రజల రక్షణ కోసం కుటుంబాలకు దూరంగా ఎన్నో త్యాగాలు చేస్తూ సేవలందించే పోలీసు సిబ్బంది గౌరవనీయులని అన్నారు. పదవీ విరమణ ప్రతి ఉద్యోగి జీవితంలో తప్పనిసరి అయినప్పటికీ, సుదీర్ఘ సేవలో సంపాదించిన అనుభవం, క్రమశిక్షణ, సేవాభావం భవిష్యత్ తరాలకు స్ఫూర్తినిస్తుందని చెప్పారు.

### పదవీవిరమణ కేవలం వృత్తికే

‘పదవీవిరమణ కేవలం ఉద్యోగానికి మాత్రమే, కానీ వ్యక్తిత్వానికి కాదని గుర్తించాలి. రిటైర్మెంట్ అనంతరం కూడా కుటుంబంలో ఏ సమస్య వచ్చినా నన్ను సంప్రదించవచ్చు’ని ఎస్పీ భరోసా ఇచ్చారు.

### ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలు కావాలి

విజయవంతంగా సేవలు పూర్తి చేసి రిటైర్మెంట్ పొందిన అధికారుల భవిష్యత్ జీవితం ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ వేణు, పోలీసు సిబ్బంది, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# గణేష్ విగ్రహాల దాతని సన్మానించిన మండల ప్రజలు




- గణేష్ విగ్రహాల దాత వేల్పుల.ఆనంద్ కుమార్ .కస్టమ్స్ ఆఫీసర్. సన్మానించిన మండల ప్రజలు

**నేటి సాక్షి పాములపాడు :** మండలంలో గణేశ్ విగ్రహాన్ని ప్రతిష్టించిన కస్టమ్స్ ఆఫీసర్ వేల్పుల ఆనంద్ కుమార్ ప్రజాసేవకుడిగా నిలుస్తున్నారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో ఎప్పుడూ ముందుండేపాములపాడు మండలం లో పాములపాడు, కృష్ణా నగర్, చెలిమిళ్ళ, కొత్త బానకచర్ల,పెంచికల పల్లె, గుంతకందాల గ్రామాల్లో మరియు ఆయన, ఈసారి కొత్తపల్లి పాములపాడు మండలాలలో ఏకంగా ఒక్కొక్క విగ్రహం 20,000 విలువచేసే 10 గణేశ్ విగ్రహాలను కొనివ్వడం జరిగింది దాంతో గ్రామ ప్రజల ప్రశంసలు అందుకున్నారు. ప్రజలందరూ సిరిసంపదలతో సంతోషంగా జీవించాలని అందుకు గణేష్ శుభాశీస్సులు ప్రజలకు ఎల్లప్పుడూ ఉ ండాలని ఇంకా ప్రజలు సుఖసంతోషాలతో గడపాలని విఘ్నాలు తొలగిపోయి వర్షాలు బాగా పడి పంటలు సమృద్ధిగా పండి ప్రతి ఒక్కరు సుభిక్షంగా ఉండాలని విఘ్నేశ్వరుని ఆయన ప్రార్థించారు శుక్రవారం గణేష్ నిమజ్జనం మండలంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆనంద్ కుమార్ మాట్లాడుతూ %-% “సమాజానికి ఉపయోగపడే ప్రతి పని ప్రజాసేవే. పండుగలు, ఉత్సవాలు, సేవా కార్యక్రమాల్లో పాల్గొని అందరికి తోడుగా ఉండటం ఆనందంగా ఉంటుంది” అని తెలిపారు. గ్రామస్థులు ఆయన సేవా తత్వాన్ని అభినందిస్తూ, ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలిచే నాయకుడిగా పొగడ్తలు కురిపించారు. ఆయన వెంట గట్టు శంకర్ గౌడ్,, శంకర్ గౌడ్ ఎల్ల గౌడ్, వినోద్ కుమార్,మల్లయ్య, రమేష్,దినేష్,మేకల సుధాకర్, కలబండిఅంకన్న, రామకృష్ణ రవి, శంకర్ గౌడ్, వేల్పుల రాజేష్, మురళీమోహన్ గౌడ్, మణికుమార్, స్వాములు, తదితరులు ఉన్నారు

# నేడు తుమ్మలగుంటలో వినాయక నిమజ్జనం



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :**తిరుపతి రూరల్ మండలం పరిధిలోని తుమ్మలగుంట గ్రామంలో పర్యావరణ రహితంగా మట్టితో తయారు చేసిన తుంబరు వినాయకుని ప్రతిమకు నిమజ్జనం నిర్వహించనున్నట్టు బాల వినాయక కమిటీ సభ్యులు తెలిపారు. ప్రతి ఏటా మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి కుటుంబీకులచే రకరకాల కళాకృతులతో వినాయకుని ప్రతిమలను తయారు చేయడం, వినాయకచవితి రోజు నుంచి 5 రోజులు, 9 రోజులు, 11 రోజులు పాటు ప్రత్యేకంగా పూజలు, అన్నదానాలు నిర్వహించిన తరువాత నిమజ్జనం చేయడం ఆనవాయితీగా వస్తోంది. అందులో భాగంగా ఈ ఏడాది ఏర్పాటు చేసిన తుంబుర వినాయకునికి 5 రోజుల పాటు ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఆదివారం మధ్యాహ్నం 12గంటలకు అన్నదానం, సాయంత్రం 3గంటలకు ఊరేగింపుగా వెళ్లి నిమజ్జనం చేయనున్నారు. ఈ నిమజ్జనంకు తుడా మాజీ ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి గారు, వైఎస్ఆర్‌సీపీ జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి హాజరవుతారు. కావున తుమ్మలగుంట గ్రామస్తులతో పాటు చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు తరలి రావాలని మనవి.సమయంః మధ్యాహ్నం 12గంటలకు స్థలం : శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయం, తుమ్మలగుంట తేదీః 31%-08-%2025, ఆదివారం.

# గణిత జ్ఞాన విజ్ఞాన మేల ప్రారంభం

## ప్రారంభించిన డా. కొత్తపల్లి శ్రీనివాస్




**నేటి సాక్షి కొమురం భీమ్ ఆసిఫాబాద్ ప్రతినిధి ఆగస్టు 30 :** కొమురం భీం జిల్లా కాగజ్ నగర్ పట్టణంలోని ఆదర్శ నగర్ శ్రీ సరస్వతి శిశు మందిర్ లో నిర్వహించిన కొమురం భీం జిల్లా మరియు మంచిర్యాల్ జిల్లా విభాగ్ ఆధ్వర్యంలో గణిత జ్ఞాన విజ్ఞాన మేల కార్యక్రమనికి .ముఖ్య అతిధిగా పాల్గొన్న డా. కొత్తపల్లి శ్రీనివాస్.జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించి విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించారు అనంతరం ఏర్పాటు చేసిన గణిత జ్ఞాన విజ్ఞాన మేలలో విద్యార్థుల రూపొందించిన వివిధ రకాల ప్రాజెక్టును సందర్శించారు.ఈ కార్యక్రమంలో శిశు మందిరల జిల్లా అధ్యక్షురాలు కొత్తపల్లి అనిత, జిల్లా కార్యదర్శి హనుమండ్ల రాజన్న, సహ కార్యదర్శి మైలారపు మురళి, హితేష్ అగర్వాల్, పూదరి సత్యనారాయణ, దాగామ గోవిందరావు, చిలువేరు సత్యనారాయణ, ఇందూరి వెంకటేష్, అరుణ్ లోయ, చిలువేరు ప్రవీణ్, రాపల్లి సదానందం, శిశు మందిర్ ప్రధానోపాధ్యాయులు ఆచార్యులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# ముత్తంపేట గణేష్ మండపాన్ని ధర్శించుకున్న కోనేరు కోనప్ప



**నేటి.సాక్షి.కాగజ్ నగర్ ఆగస్టు 30 :** కౌటాల మండలంలోని ముత్తంపేట గ్రామంలో ఎస్టీ కాలనీ గణేష్ మండపాన్ని దర్శించుకున్న కోనేరు కోనప్ప గ్రామస్థులు మాజీ సర్పంచ్ అదే శ్రీనివాస్ , అదే వసంత్ రావు, గుజ్జ రమేష్, గుండ్ల బాపురావు, ఎంకమ్మ, గుండ్ల సాయి , దూలం సంతోష్, డబ్బా రమేష్, దూలం రవితేజ , తోడెంగుల సంతోష్, అల్లాకొండ ఉమేష్, ఆత్రం పోషం , ఆత్రం శంకర్, నాయిని ఉమేష్, టెకం నాగరాజు, నాయిని సత్యక్క, పిల్లి శారద, దూలం అంకుబాయి. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

# తీలేరు సహకార సంఘం కార్యాలయం ముందు నిరసన




**నేటి సాక్షి, నారాయణపేట, 30 :** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల పరిధిలోని తీలేరు సహకార సంఘము నందు రైతులపై పోలీసుల దాడిని ఖండిస్తున్నాం రైతుల అవసరాన్ని తగినంతా యూరియా సరఫరా చేయలేక ప్రభుత్యం రైతులపై పోలీసులతో దాడి చేస్తున్నది ఖరీఫ్ సీజన్ దాటిపోతున్నా సరైన ఎరువులు అందిచ లేక పోతున్న ఈ చేతకాని ప్రభుత్వ చర్యలను ప్రశ్నస్తున్నాం భవిష్యత్తులో మరికల్ మండలకిలి సరిపోయే యూరియా ను తక్షణమే సరఫరా చేయాలని లేని పక్షంలో రైతుల తరపున ఆందోళన చేపడతామని.బీఆర్ఎస్ పార్టీ మండల శాఖ తరుపున హెచ్చరిస్తున్నాం. ఈ నిరసన కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు లంబడి తిరుపతయ్య తో పాటు అని మిరెడ్డి, భసంత్ కుమార్, శ్రీనివాసులు, కృష్ణరెడ్డి, మతిన్, సీమ మాసన్న, సీమ శ్రీనివాసులు, రాజ వర్ధన్ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# 36 ఏళ్ల విద్యాసేవలకు ముగింపు

### జగిత్యాల రూరల్ ఎంఈఓ గాయత్రి రిటైర్మెంట్

**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** జగిత్యాల రూరల్ మండల విద్యాధికారి బొంతపల్లి గాయత్రి శనివారం పదవీ విరమణ చేశారు. విద్యాశాఖలో మూడు దశాబ్దాలకుపైగా నిబద్ధతతో సేవలందించిన ఆమెకు సహచరులు, అధికారులు, ప్రజాప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు. ఉపాధ్యాయినిగా ఆరంభం1990లో ఉపాధ్యాయినిగా ఉద్యోగంలో చేరిన గాయత్రి, తన కృషి, ప్రతిభతో పదోన్నతులు పొంది స్కూల్ అసిస్టెంట్‌గా, అనంతరం ఎంఈఓగా పనిచేశారు. సారంగాపూర్, మేడిపల్లి, జగిత్యాల పురానిపేట, మల్లన్నపేట, లక్ష్మిపూర్ పాఠశాలల్లో సేవలందించారు. పేరుప్రతిష్టలు సంపాదించిన గాయత్రి బోధనలో నైపుణ్యం, విధుల్లో క్రమశిక్షణతో గాయత్రి విద్యా శాఖలో ప్రత్యేక గుర్తింపు పొందారు. రాష్ట్ర మంత్రులు, జిల్లా కలెక్టర్, డీఈఓతో పాటు పలువురు ఉన్నతాధికారులు ఆమె పనితీరును మెచ్చుకున్నారు.

### సామాజిక సేవలో కొనసాగాలి

మండల ఇంచార్జి విద్యాధికారి గాయత్రి రిటైర్మెంట్ సందర్భంగా జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి మాట్లాడుతూ %-% 'ఉద్యోగానికి ఒక ముగింపు తప్పనిసరి. అయితే రిటైర్మెంట్ తర్వాత కూడా సామాజిక సేవలో కొనసాగితే సమాజానికి మరింత మేలు చేకూరుతుంద'న్నారు.



# సహకార సంఘం భవనం పరిశీలించిన ఎస్పీ



**నేటి సాక్షి,నారాయణపేట, ఆగస్టు 30 :** పేట జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ గారు శనివారం మధ్యాహ్నం మరికల్ మండలం తిలేరు గ్రామంలోనీ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం భవనం వద్దకు చేరుకొని యూరియా పంపిణీ పరిస్థితిని సమక్షించారు. అనంతరం ఎస్పీ గారు మాట్లాడుతూ... ఈ రోజు ఉదయం నుండి యూరియా కోసం రైతులు వేచి చూస్తూ యూరియా దొరకదనే ఉద్దేశంతో గుంపుగా అందరూ ఒకే సారి రావడం వల్ల రైతులు క్యూలైన్ లో ఉండి యూరియా తీసుకోవాలని వారిని కంట్రోల్ చేయడంలో మరికల్ ఎస్సై ఒకరిపై చేతులు లేపడం జరిగింది. ప్రస్తుతం పోలీస్ బందోబస్తుతో యూరియా పంపిణీ సజావుగా జరుగుతుందని, మరికల్ ఎస్సై రాము పై క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ గారు తెలిపారు. జిల్లా పోలీసు అధికారులు సిబ్బందికి యూరియా తీసుకోవడానికి వచ్చే రైతులతో దురుసుగా ప్రవర్తించరాదని, సహనంతో ఉండాలని, యూరియా పంపిణీ కేంద్రాల వద్ద ముందస్తు బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని ఎస్పీ తెలిపారు.

# కుప్పంకు నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే

### కుప్పంకు నీటిని విడుదల చేసిన నందికొట్కూరు ఎమ్మెల్యే. గిత్త జయసూర్య



**నేటి సాక్షి:నందికొట్కూరు :** నందికొట్కూరు మండలం మల్యాల హెచ్ ఎన్ స్ స్ ,పంప్ హౌస్ దగ్గర జల హారతి కార్యక్రమంలో పాల్గొన్న నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాయలసీమలోని ఉమ్మడి చిత్తూరు జిల్లా వాసుల దశాబ్దాలనాటి కల సాకారమయింది. హంద్రీ నీవా ప్రాజెక్ట్ ద్వారా కుప్పం బ్రాంచి కాలువకు కృష్ణానదీ జలాలు కుప్పం నియోజకవర్గంలోకి అడుగుపెట్టాయి. అన్నారు నలుగురు ముఖ్యమంత్రుల వల్ల కాని పనిని ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు పూర్తి చేశారు. 1987 లో అన్న ఎన్టీఆర్ హంద్రీనీవా ప్రాజెక్ట్ కు శ్రీకారం చుడితే నేడు సీఎం చంద్రబాబు నాయుడు సారథ్యంలో పూర్తయింది. భగీరథుడిలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 14 నెలల కాలంలోనే హంద్రీనీవా కాలువలను ఆదునికీకరించి 730 కి. మీ. రాయలసీమలోని నాలుగు జిల్లాల్లో కృష్ణా జలాలను పారించి, రైతాంగానికి సాగునీరు అందించి భరోసా కల్పించారు. అన్నారు 2014-19 మధ్య కాలంలో హంద్రీ నీవా ప్రాజెక్టుకు చంద్రబాబు వారి ప్రభుత్వం రూ.4,182 కోట్లు ఖర్చు చేసి 80 శాతం పనులు పూర్తి చేసింది. అన్నారు ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో రూ.3,870 కోట్లు విడుదల చేసి ఫేజ్1, ఫేజ్ 2 కాలువ లైనింగ్ పనులను స్వయంగా సీఎం చంద్రబాబు గారే ప్రారంభించి... అధికారులకు డెడ్ లైన్ విధించి మరీ పనులను పూర్తి చేయించారు. 2023 జనవరిలో నిర్వహించిన యువగళం పాదయాత్రలో నారా లోకేశ్ గారు కుప్పం ప్రజలకు హామీ ఇచ్చి నేడు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు.సుమారు 6 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే హంద్రీనీవా పనులు పూర్తి చేసి రాయలసీమ చరిత్రలో నిలిచిపోయే నాయకుడిలా చంద్రబాబు నాయుడు మాట నిలబెట్టుకున్నారు. అన్నారు జూలై 17న మల్యాల పంపింగ్ స్టేషన్ వద్ద నుంచి హంద్రీనీవాకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ,నీటిని విడుదల చేశారు. సరిగ్గా 40 రోజుల్లో కుప్పంకు సాగునీరు అందించి అక్కడ పమరసముద్రం వద్ద జలహారతి ఇవ్వనున్నారు. అన్నారు ఎమ్మెల్యే గిత్త జయ-సూర్య ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ వీరం ప్రసాద్ రెడ్డి ,మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మాంద్ర సురేంద్రనాథ్ రెడ్డి ,కూటమి నాయకులు కార్యకర్తలు ప్రభుత్వ అధికారులు రైతులు పాల్గొనడం జరిగింది.

# అనాధల సేవలలో కొండ-అవార్డులకు కేరాఫ్ 'బండ'.!

- **సామాజిక సేవకుడు బండ శంకర్‌కు 'ఇంటర్నేషనల్ బుద్ధ పీస్' అవార్డు**

**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** అనాధలకు అండగా.. వృద్ధులకు ఆశ్రయంగా.. మృతదేహాలకు పెద్ద కొడుకుగా.. రక్తదానానికి జీవనదాతగా నిలిచిన బండ శంకర్ కృషికి దేశవ్యాప్తంగా అరుదైన గౌరవం లభించింది. పంజాబ్ గవర్నర్ చేతుల మీదుగా ఇంటర్నేషనల్ బుద్ధ పీస్ అవార్డు అందుకోవడం ఆయన సేవా మార్గాన్ని మరింత వెలుగొందించింది.!



### సేవే ధర్మం %-% ప్రేమే మార్గం

జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన బండ శంకర్ పేరు చెబితే 'సామాజిక సేవకుడు' అనేది ముందుగా గుర్తొస్తుంది. ఎక్కడో ప్రమాదం జరిగిందంటే ముందుగా రక్తం అందించేందుకు ఆయనే పరిగెత్తుతారు. ఊరు, పేరు, గుర్తింపు లేని మృతదేహాలకు పెద్ద కొడుకుగా నిలిచి దహన సంస్కారాలు నిర్వహించడం ఆయన ఔదార్యానికి నిదర్శనం.

### నిరుపేదలకు ఆపద్బాంధవుడు

వీధుల్లో వృద్ధులు ఆకలితో అలమటిస్తుంటే వారిని ఇంటికెళ్లినట్టుగా చూసుకోవడం.. స్నానం చేయించి, క్షవరం చేయించి, కొత్త బట్టలు తొడగించి, వైద్యసేవలు అందించడం.. తర్వాత వారిని ఓల్డ్ ఏజ్ హోమ్ లేదా కేర్ సెంటర్‌లో చేరదీసి నిజమైన బంధువుగా నిలుస్తారు.

రికార్డులలో పేరు.. గుండెల్లో గుర్తింపు

'జనని స్వచ్ఛంద సేవా'సంస్థ ఆధ్వర్యంలో ఎన్నో కార్యక్రమాలు చేపట్టిన ఆయన వర్మ బుక్ ఆఫ్ రికార్డ్, తెలంగాణ బుక్ ఆఫ్ రికార్డ్‌లో స్థానం సంపాదించారు. జిల్లా స్థాయిలో ప్రభుత్వం నుంచి రక్తదాత అవార్డు అందుకున్నారు. 'సేవా రత్న', 'దళిత రత్న' వంటి అనేక పురస్కారాలు ఆయన ఖాతాలో చేరాయి.

ఇంటర్నేషనల్ అవార్డు గౌరవం

తాజాగా ఆయనకు లభించిన 'ఇంటర్నేషనల్ బుద్ధ పీస్ అవార్డు' విశేషంగా నిలిచింది. పంజాబ్‌లోని చంఢీగఢ్ రాడిషన్ హోటల్‌లో జరిగిన ఘన కార్యక్రమంలో పంజాబ్ గవర్నర్ గులాబ్ చాంద్ కటారియా చేతుల మీదుగా ఈ అవార్డు అందుకోవడం బండ శంకర్ సేవా పంథాను అంతర్జాతీయ వేదికపై నిలిపింది.

### 'శంకరన్న'కు అభినందనల జల్లు

ఈ గౌరవం దక్కిన వెంటనే 'బండ శంకర్'కు అభినందనలు వెల్లువెత్తాయి. మిత్రులు, శ్రేయోభిలాషులు, రాజకీయ నాయకులు, పుర ప్రముఖులు అందరూ శంకర్‌ను అభినందించారు. 'ఈ అవార్డు నా బాధ్యతను మరింత పెంచింది.. ఇకపై మరింత ఉత్సాహంతో సేవా కార్యక్రమాలు చేపడతాన'ని శంకర్ పేర్కొన్నారు. అనాథల ఆవేదన చూసి కదిలే మనసు, వృద్ధుల బాధ చూసి కరిగే హృదయం, రక్తదానం ద్వారా ప్రాణాలు నిలబెట్టే ఆత్మీయత.. ఇవన్నీ బండ శంకర్‌ను ప్రత్యేకంగా నిలబెట్టాయి. ఇప్పుడు అంతర్జాతీయ గుర్తింపు ఆయనకు మాత్రమే కాక, జగిత్యాలకు కూడా గర్వకారణంగా నిలిచారని చెప్పుకోవచ్చు.!!

# విద్యార్థులకు చెస్ బోర్డులు పంపిణీ



**నేటి సాక్షి,నారాయణపేట, ఆగస్టు 30 :** పాలమూరు ఎన్నారై ఫోరం సౌజన్యంతో మరికల్ యువక మండలి ఆధ్వర్యంలో మండలంలోని లిప్రభుత్వ పాఠశాలలకు 180 చెస్ బోర్డులు పంపిణీ చేయబడింది. ఈ కార్యక్రమంలో పాలమూరు ఎన్నారై ప్రతినిధి లిరవి ప్రకాష్ మే రెడ్డి గారు, కోఆర్డినేటర్ మైపాల్ రెడ్డి గారు పాల్గొన్నారు. ఇదే సమయంలో ఎన్నారై సభ్యులు లిహర్ష మేకల సార్ గారు, ధరిణిందర్ సార్ గారు చదరంగం బోర్డుల సమకూర్చుడంలో విశేష సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఎంఈఓ కలీం ఉల్లాహ్ సార్, మండల కాంప్లెక్స్ మెంబర్ నాగరత్నం మేడం, వివిధ పాఠశాలల హెచ్ఎం లు, ఉపాధ్యాయులు, పిటి సార్, అఖిలపక్ష నాయకులు, యువక మండలి కార్యవర్గ సభ్యులు, యువక మండలి సలహాదారులు, మాజీ యువక మండలి అధ్యక్షులు, యువకులు, పత్రిక విలేకరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# గంగమ్మ ఒడికి... చిన్నారుల గణనాథుడు

### పోతురాజ్ హనీష్ అయాన్ష్ బ్రదర్స్ ఆధ్వర్యంలో గంగమ్మ వడికి గణనాథుడు



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 30:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కందుకూరు మండల కేంద్రంలోని కోలాన్ గూడా గ్రామంలో.... పోతురాజు అనీష్ అయాన్ష్ ఆధ్వర్యంలో.. గంగమ్మ ఒడికి గణనాథుని.. చిన్నారులతో.. అంగరంగ వైభవంగా గణనాథుని తన తల్లి అయినటువంటి.. గంగమ్మ తల్లి వడికి.. చేర్చడం కోసం పిల్లలు పెద్ద ఎత్తున తరలివచ్చి గణనాథుని నిమజ్జనానికి తీసుకెళ్లడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో... చిన్నారులు మరియు చిన్నారుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది

# యూరియాను అక్రమంగా నిల్వలు ఉంచితే కఠిన చర్యలు

### తహసిల్దార్. సుభద్రమ్మ



**నేటి సాక్షి, పాములపాడు :** పాములపాడు మండలంలోని ఎరువుల దుకాణ డీలర్లు యూరియాను అక్రమంగా నిల్వలు ఉంచిన అధిక ధరలకు అమ్మిన కఠిన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారి ఎన్ వి మహేశ్వర్ రెడ్డి తాసిల్దార్ సుభద్రమ్మ లు ఎరువుల డీలర్లను హెచ్చరించారు మండల పరిధిలోని మద్దూరు గ్రామంలో ఉన్న ఎరువుల దుకాణాలను శనివారం వారు ఆకస్మికంగా తనిఖీ చేశారు గ్రామంలో ఉన్న శ్రీ సీతారామ ట్రేడర్స్ శ్రీ లక్ష్మీ వెంకట సాయి ట్రేడర్స్ ఉమర్ ఆగ్రో ఏజెన్సీస్ మహాలక్ష్మి ట్రేడర్స్ కృష్ణానగర్ లో ఉన్న శ్రీ లక్ష్మీ జయ సింహాద్రి ఫర్టిలైజర్స్ ను తనిఖీ చేయడం జరిగిందని ఏవో తెలిపారు ఎరువుల దుకాణ తనిఖీలలో ఫర్టిలైజర్స్ లైసెన్సులు స్టాక్ పాయింట్లు స్టాక్ రిజిస్టర్ ఈ పాసులు రసీదులను తనిఖీ చేయడం జరిగిందన్నారు అక్కడ ఎలాంటి యూరియా అక్రమ నిల్వలు లేవని తెలిపారు ఎరువుల దుకాణ డీలర్లు అక్రమాలకు పాల్పడితే లైసెన్సులు రద్దుచేసి కేసును నమోదు చేస్తామని ఏవో మహేశ్వర్ రెడ్డి హెచ్చరించారు

# చిట్టెం నర్సిరెడ్డి విగ్రహం ఏర్పాటు చేస్తాం



**నేటి సాక్షి,నారాయణపేట, ఆగస్టు 30 :** నారాయణ పేట జిల్లాలోని మరికల్ మండల లోని పల్లె గడ్డ గ్రామంలో నారాయణపేట నియోజకవర్గం స్వర్గీయ ఎమ్మెల్యే చిట్టెం నర్సిరెడ్డి విగ్రహాన్ని త్వరలోనే గ్రామంలో ఏర్పాటుకు కృషి చేస్తామని పల్లె గడ్డ గ్రామ యువకులు నాయకులు లక్ష్మయ్య తెలిపారు. శనివారం మరికల్లో ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పల్లెగడ్డ గ్రామస్తులు,యువకులు సహకరించవలసిందిగా ఆయన కోరారు.

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..




## బంజారాల చేర్పుపై న్యాయమైన వాదనలు వినిపించాలి



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** బంజారాలను ఎస్టీ జాబితాలు చేర్చే విషయమై ఆదివాసులు వేసిన పిటిషన్ విషయమై సుప్రీంకోర్టు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు జారీ చేసిందని దానిపై పూర్తి సమాచారంతో కోర్టుకు ప్రభుత్వాలు వివరణ ఇవ్వాలని బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర మాలోత్ కన్వీనర్ దశరథ్ నాయక్ కోరారు. ఈ సందర్భంగా శనివారం ఏర్పాటు చేసిన సంఘ సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. 1976కు పూర్వం గిరిజనుల స్థితిగతులు, డిమాండ్లపై సమగ్ర విచారణ జరిపి గిరిజన జాబితాలో బంజారాలను చేర్చడం జరిగిందని, తప్పుడు సమాచారంతో ఆదిలాబాద్ మాజీ ఎంపీ సోయం బాపురావ్, భద్రాచలం ఎంఎల్ఏ తెల్లం వెంకట్రావ్ లు ఉన్నత న్యాయస్థానంలో పిర్యాదు చేసి, గిరిజనుల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. భారతదేశంలోని పలు రాష్ట్రాలతో పాటు అనేక కేంద్ర పాలిత రాష్ట్రాల్లో బంజారాలు దుర్భర జీవితాన్ని గడుపుతున్నారని చెప్పారు. ప్రస్తుతం అమలు అవుతున్న రిజర్వేషన్లు బంజారా ప్రజల జనాభా కలుపుకొని దామాషా ప్రకారం ఇస్తున్నారనే సోయి ఆదివాసీ నాయకులకు లేకపోవడం విచారకరమన్నారు. గిరిజన రిజర్వేషన్లు అంత బంజారాలు లాక్కుంటున్నారనే అపవాదు సత్యదూరమని చెప్పారు.కొన్ని ఏజెన్సీ ఏరియాలలో వంద శాతం ఆదివాసులు లబ్ధి పొందుతున్నారని అందులో బంజారాలు ఆరోపణలు చేయడం లేదని తెలిపారు. కేవలం మభ్యపెట్టే,రాజకీయ లబ్ధి పొందే ఆరోపణలు పిర్యాదులు చేసే బాపు రావ్, వెంకట్రావ్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తప్పుడు ఫిర్యాదులను మానుకోకపోతే తీవ్రపరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో బంజారా సంఘం నాయకులు మాన్య నాయక్, సైదానాయక్, సీతారాం నాయక్, మాత్రు నాయక్, మక్లా నాయక్, అరుణ్, లాలుజవహర్ లాల్, నవీన్, కాపురా నాయక్, శంకర్ నాయక్, రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నవరాత్రుల ఉత్సవాల్లో అన్నదానం

**హాజరైన మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కర్ తిప్పన విజయసింహారెడ్డి**



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** పట్టణంలోని 6వ వార్డు ఇందిరమ్మ కాలనీ రామాలయం వద్ద నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శనివారం ఆ వార్డు మాజీ కౌన్సిలర్ సాధినేని స్రవంతి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సుమారు 1500 మంది భక్తులకు అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కర్ రావు, తిప్పన విజయసింహారెడ్డి, ఇతర నేతలతో కలిసి గణేష్ మండపం వద్దకు చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, భక్తులు నవరాత్రి వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని, ఈ ప్రాంత ప్రజలు సుఖశాంతులతో ఆనందంగా జీవనం గడపాలని కోరారు. ఈ కార్యక్రమంలో చింత రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, వింజం శ్రీధర్, పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, మట్టపల్లి సైదులు, కోలా నాగరాజు, మురళీ చారి, నాగేశ్వరరావు, నాగరాజు, మేకల వెంకన్న, సురేష్, రామాచారి, సుధాకర్, రాపోలు శ్రీను, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, రంగా, శివ, నరేష్, భాస్కర చారి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపిలోనుండి బిఆర్ఎస్ పార్టీలోకి చేరికలు

**పెద్దపులి నాగారం గ్రామ యువకులు బిజెపి పార్టీ నుండి మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో... బిఆర్ఎస్ పార్టీలో చేరారు**



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 30:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల బీజేపీ పార్టీకి షాక్ ఇచ్చి సబితమ్మ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరిన బీజేపీ నాయకులు పెద్దపులినాగారం గ్రామానికి చెందిన బీజేపీ యూత్ అధ్యక్షులనితో సహా బీజేపీ నాయకులు కార్యకర్తలు పిఎసిఎస్ చైర్మన్ మంచే పాండు యాదవ్ మాజీ సర్పంచ్ బండారు లావణ్య లింగం ఆధ్వర్యంలో మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి బిఆర్ఎస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## సీఎం సాం అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించండి

**సీఎం రేవంత్ రెడ్డి ని కోరిన : ఎమ్మెల్యే బిఎల్ఆర్**





**నేటిసాక్షి, మిర్యాలగూడ :** హైదరాబాద్ లోని అసెంబ్లీలో ఉమ్మడి నల్లగొండ జిల్లా శాసనసభ్యులు అందరూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ శనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, మా మిర్యాలగూడ నియోజకవర్గం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న... అభివృద్ధిలో ఎన్నో సంవత్సరాలుగా వెనకబడి ఉందని, మా నియోజకవర్గంలో శ్రామికులు, కార్మికులు, గిరిజలులు, అధికంగా ఉన్నారని, కావున మిర్యాలగూడ నియోజకవర్గం పై ప్రత్యేక దృష్టితో నిధులు మంజూరు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ని విజ్ఞప్తి చేశారు.

## సామాజిక సేవకు అభినందన

**సామాజిక సేవకు అభినందన గా జిల్లా ప్రధాన న్యాయమూర్తి చే మెమెంటో అందుకున్న కందుకూరి సుదర్శన్**

**నేటిసాక్షి, మిర్యాలగూడ రూరల్ ఆగష్టు 30 :** గత 23 సంవత్సరాలుగా డా. మువ్వా రామారావు ఆధ్వర్యంలో జనవిజ్ఞాన వేదికలో పనిచేస్తూ పాఠశాలలో కళాశాలలో మూఢనమ్మకాల నిర్మూలనకై కృషి చేస్తున్నందుకు ఈరోజు నల్లగొండలోని నాగార్జున ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన న్యాయ సేవ సంస్థ ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన కార్యక్రమంలో నమ్మొద్దు నమ్మొద్దు మూఢనమ్మకాలు, ఎయిడ్స్ డ్రగ్స్ బాల కార్మికులపై సామాజిక గీతాలు ఆలపించినందుకు నల్లగొండ జిల్లా ప్రధాన న్యాయమూర్తి నాగరాజు మరియు ఫ్యామిలీ కోర్టు న్యాయమూర్తి దుర్గా ప్రసాద్, కళాశాల ప్రిన్సిపాల్ సముద్రాల ఉపేందర్, నర్సింగ్ కోటయ్య, చేతుల మీదుగా మిర్యాలగూడకు చెందిన కందుకూరి సుదర్శన్ ను వెంమొంటో తో బహుకరించడం జరిగింది. కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు కొండల్ రెడ్డి చేసిన మ్యాజిక్ ను ప్రధాన న్యాయమూర్తి అభినందించారు. కార్యక్రమంలో అధ్యాపకులు వెంకటరెడ్డి, మునుస్వామి, శివరాణి సావిత్రి,గోవర్ధన గిరి నాగరాజు సుధాకర్, తదితరులు పాల్గొన్నారు




## రైతులకు యూరియా ఇవ్వలేని ప్రభుత్వం




- రైతుల పై పోలీసుల దాడి ఖండిస్తున్నాం
- బీఎస్పీ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్

**నేటి సాక్షి, నారాయణపేట, ఆగస్టు 30 :** రాష్ట్రంలో రైతుల సమస్యలు పరిష్కరించడం చేతకాకపోతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు తక్షణమే గద్దె దిగాలని బహుజన్ సమాజ్ పార్టీ నారాయణ పేట జిల్లా అధ్యక్షులు (ఎమ్మెల్యే అభ్యర్థి) బొదిగెలి శ్రీనివాస్ డిమాండ్ చేశారు.శనివారం మరికల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో రైతులు యూరియా కోసం గోస పడుతుంటే రైతులపై పోలీసులు దాడి చేయడం కాంగ్రెస్ దౌర్జన్య పాలనకు నిదర్శనమన్నారు. రైతులు కనీసం యూరియా సరఫరా చేయడం చేతగాని మీకు రాష్ట్రాన్ని పాలించే అర్హత ఉన్నదా? అంటూ ప్రశ్నించారు. జిల్లాలో రైతులు ఇబ్బందులు పడుతుంటే జలాలో ఉన్న మంత్రి, ఎమ్మెల్యే నిద్ర పోతున్నరా అంటూ ధ్వజమెత్తారు.ప్రజల ఓట్లతో గెలిచిన మీకు ప్రజా ,రైతు సమస్యలు పట్టవా అంటూ తీవ్రస్థాయిలో విమర్శించారు.ప్రజా పాలన పేరుతో గ్యారంటీ లేని పాలన సాగిస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి రైతుల ఉసురు తగులుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ సోషల్ మీడియా ఇంచార్జ్ అశోక్, బీఎస్పీ మండల నాయకులు నర్సిములు,అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుపై తప్పుడు కేసు

**జగిత్యాల డిఎస్పీని కలిసిన జర్నలిస్టు యూనియన్ నాయకులు**

**విచారణకు హామీనిచ్చిన పోలీసులు**

**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ( టిడబ్ల్యూజెఎఫ్ ) యూనియన్ సభ్యుడు వంగ రమేష్‌పై రవాణా శాఖ ఉద్యోగి ఉద్దేశపూర్వకంగా తప్పుడు ఆరోపణలతో SC, ST అట్రాసిటీ కేసు నమోదు చేసిన విషయంపై జిల్లా యూనియన్ ప్రతినిధులు శనివారం జగిత్యాల డీఎస్పీ రఘు చందర్‌ను కలిశారు. జర్నలిస్ట్‌పై కక్షపూరితంగా తప్పుడు కేసు నమోదు చేసినందున నిజానిజాలు వెలికితీయాలని, వాస్తవాల ఆధారంగా విచారణ జరిపి న్యాయం చేయాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా డీఎస్పీ రఘు చందర్ మాట్లాడుతూ, కేసుపై సమగ్రంగా విచారణ చేపట్టి వాస్తవాలను బయటపెడతామని, విచారణ అనంతరం తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. జర్నలిస్టులపై అనవసరంగా తప్పుడు కేసులు నమోదు చేయడం సమాజానికి సరికాదని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని టిడబ్ల్యూజెఎఫ్ జగిత్యాల జిల్లా యూనియన్ అధ్యక్షుడు ఇమ్రాన్,నాయకులు తెలిపారు.



నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
ఆదివారం
31 ఆగస్టు 2025



# 'కరెంట్ షాక్'తో మంచానికే పరిమితమైన హరీష్ జీవితం

- భర్తీపూర్ లో విద్యుత్ ప్రమాదానికి గురైన తాత్కాలిక ఉద్యోగి
- పట్టించుకోని ప్రభుత్వం





నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) : చీకటి పారద్రోలే దీపమై నిలవాల్సిన 'విద్యుత్ శాఖ'.. ఒక తాత్కాలిక ఉద్యోగి జీవితాన్నే చీకట్లలో ముంచేసింది.! కరెంట్ తీగలతో పోరాడి కుటుంబానికి వెలుగునిస్తున్న యువకుడు.. అదే కరెంట్‌తో కాలుజారిపడి మంచానికే పరిమితమైపోయాడు.! తల్లిదండ్రుల కళ్లలో కన్నీటి వరద, భార్య హృదయంలో నిరాశల మబ్బులు, 17 నెలల పసికందు భవిష్యత్తు చీకట్లో మునిగిపోగా అధికారులు మాత్రం చేతులు దులుపుకుని చల్లగా జారుకున్నారు.

## మెట్‌పల్లిలో వినతి పత్రం.. తల్లిదండ్రుల వేదన

ఆగస్టు 29న మెట్‌పల్లి విద్యుత్ కార్యాలయంలో తల్లిదండ్రులు చంద్రశేఖర్ %-% భూలక్ష్మీ దంపతులు తమ కొడుకు పరిస్థితిని వివరిస్తూ, ఆయన భార్యకు ఉద్యోగం ఇవ్వాలని డి.ఇ.కి వినతి పత్రం అందించారు. 'రోజువారీ కూలీల కష్టజీవితం మేము నెట్టుకొస్తున్నాం. మా బలమంతా హరీష్ మాత్రమే. ఇప్పుడు అతడు మంచానికే పరిమితమయ్యాడు. మా కోడలికి ఉద్యోగం ఇస్తేనే ఈ కుటుంబం బతుకుతుందంటూ..' తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు.

## జూన్ 12.. హరీష్ జీవితాన్ని మార్చేసిన రోజు..

ఇబ్రహీంపట్నం మండలం వేములకుర్తి సబ్‌స్టేషన్ పరిధిలో ఐదేళ్లుగా తాత్కాలిక విద్యుత్ సహాయకుడిగా (అన్మాన్) విధులు నిర్వర్తిస్తున్న హరీష్, జూన్ 12న భర్తీపూర్ గ్రామంలో పనులు చేస్తుండగా కరెంట్ షాక్ తగిలింది. కరెంటు తీగలపై నుంచి కిందపడిపోయి గాయపడ్డాడు. వెంటనే మెట్‌పల్లిలో ప్రథమ చికిత్స చేసి, తరువాత కరీంనగర్ రెనె ఆసుపత్రికి తరలించారు. రెండు నెలల వైద్యం అనంతరం.. కాళ్లు కదలని మృతకండరాలుగా మారి, మంచం అతని జీవితాన్నే బంధించింది.

## 'లైన్మెన్ పట్టించుకోలేదు..' హరీష్ గోస

'డ్యూటీ అయిపోయాక కూడా లైన్మెన్ ఫ్రాంక్లిన్ నన్ను పనికి తీసుకెళ్లాడు. షాక్ తగిలి నేలకొరిగినా పట్టించుకోలేదు. అధికారులు కూడా నామమాత్రంగా వచ్చి వెళ్లారు. మూడు నెలలు గడిచినా ఒక్కరూ అడగలేదు..'అంటూ కన్నీటితో వేదన వ్యక్తం చేశాడు హరీష్.

## మంచానికే పరిమితమైన కుటుంబం కలలు

భార్య, 17 నెలల చిన్నారి.. తల్లిదండ్రులు.. మొత్తం కుటుంబం భవిష్యత్తు చీకట్లలోకి జారిపోయింది. కూలీ వేతనాలతో జీవించే తల్లిదండ్రులు రోజూ కన్నీరు మింగుతుంటే.. చిన్నారి 'నిర్దోషి' కళ్లలో వెలుగులు లేకుండా పోయాయి. 'కనీసం నా భార్యకు ఉద్యోగం ఇస్తే.. మా చిన్నారి బతుకుతుంద'ని హరీష్ కోరుతున్నాడు.

## ప్రజల్లో పెల్లుబికిన ఆగ్రహం

'ఒక తాత్కాలిక ఉద్యోగి విధి నిర్వర్తిస్తున్న సమయంలో ఇలా దుర్ఘటనకు గురైపోయినా అధికారులు కనీస సానుభూతి చూపకపోవడం సిగ్గుచేటంటూ..' ప్రజలు మండిపడుతున్నారు. 'హరీష్ భార్యకు ఉద్యోగం ఇప్పించి, కుటుంబాన్ని ఆదుకోవాలి. లేకుంటే ఇది విద్యుత్ శాఖ నిర్లక్ష్యానికి నిదర్శనమవుతుంది..' అని గ్రామస్తులు అంటున్నారు.మాది ప్రజా ప్రభుత్వమని జబ్బుల చరుచుకునుడు కాదు..ఇలా వీలైనంత వరకు పనులు చేయించుకుని..ఆపదొస్తే అడ్రస్ లేకుండా పోకుండా 'మంచానికి పరిమితమైన-హరీష్'ను ఆదుకుంటే బావుంటుందన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.!

# బిజెపి ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం

- మహిళపై అనుచిత వాక్యాలు చేస్తే ఊరుకోం
- మండల పార్టీ అధ్యక్షులు ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి



నేటి సాక్షి ఆత్మకూర్ : భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు జిల్లా అధ్యక్షులు ఆదేశాల అనుసారం భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో కొత్త బస్టాండ్ సెంటర్ లో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది ఇటీవల బీహార్ లో బహిరంగ సభలో నరేంద్ర మోడీ తల్లి మీద మహిళల మీద అనుచిత వ్యాఖ్యలు ఆసభ్యకరమైన వ్యాఖ్యలు చేసినందుకు నిరసనగా ఈరోజు మండల కేంద్రంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది రాహుల్ గాంధీ వెంటనే మహిళలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా నియోజకవర్గ కన్వీనర్, వంగాల బుచ్చిరెడ్డి మాజీ మండల అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం మహిళా మోర్చా అధ్యక్షురాలు వేములపల్లి శ్రీలత ,మండల ప్రధాన కార్యదర్శులు బయ్య పైడి ఆచార్య రవ్వ శివప్రసాద్ ,బోల్లెపల్లి రాజు పోగుల యాదగిరి బూర దశరథం తోట మల్లేశం మోరె ఐలయ్య కుక్కల కుమారస్వామి కుక్కల సదయ్య నన్నెబొయిన రమేష్ కొన్నె రాజు టెంకురాల రామారావు వరికెల రామకృష్ణ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా సరఫరా చేయని చేతగానిప్రభుత్వం



- బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గండు రామకృష్ణ

నేటి సాక్షి ఆత్మకూర్ : పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి ఆదేశానుసరం బిఆర్ఎస్ పార్టీ ఊరుగొండ గ్రామ కమిటీ అధ్యక్షులు కూనటి సునీల్ రెడ్డి అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమనీకి మండల పార్టీ అధ్యక్షులు గండు రామకృష్ణ ముఖ్య అతిధిగా పలుగున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు లకు యురియా తక్షణమే అందియాలని డిమాండ్ చేసినారు యురియా కూడా సరిగా ఇవ్వలేని ఛతగాని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు ఈ కార్యక్రమం లో మాజి ఎంపీపీ శంకర్ వైస్ ఎంపీపీ జాకిర్ అలీ పిఎసిఎస్ ,చైర్మెన్ ,బొల్లు రాజు సమన్వయ కమిటీ సభ్యులు ,గరిగే కృష్ణ మూర్తి ,నేరల్ల కమలాకర్ ,దాడి మల్లయ్య ,పున్నం సంపత్ ,మండల యూత్ అధ్యక్షులు పెంచల రాజేందర్ ,మాజీ సర్పంచ్ గోగుల సత్యనారాయణ రెడ్డి మాజీ ఎంపీటీసీ లు మల్లాది మల్లారెడ్డి గండు సుదర్శన్ గౌడ్ SC సెల్ మండల అధ్యక్షులు జన్ను సాంబయ్య, జిల్లా నాయకులు పోలేపక ఆరోగ్యం గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి పోలేపక సతీష్ సీనియర్ నాయకులు గోళ్లపెల్లి కొమురయ్య దళిత బంధు రాష్ట్ర నాయకులు సుమన్ యూత్ నాయకులు కొధాగాని రాకేష్ జేఏసీనాయకులు జన్ను కమలాకర్ పిండ్ల శ్రీనివాస్ తదితరులు పలుగున్నారు.

# చెట్లను పెంచుదాం-పర్యావరణాన్ని కాపాడుకుందాం

## 10లక్షల విత్తనాలు సేకరణకు శ్రీకారం-అవిరేండ్ల సందీప్ కుమార్



నేటిసాక్షి, మిర్యాలగూడ : పట్టణంలోని గాంధీనగర్ కు చెందిన యువకులు కి.శే. వనజీవి రామయ్య స్ఫూర్తి తో 10 లక్షల విత్తనాల సేకరణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ వినాయక చవితి సందర్భంగా రోడ్డు వెంట వృదాగా వున్న మేడి కాయలు, దానిమ్మ, కాయలు, బెల్ పండు కాయలు, వెలగా కాయలు, చింతా గింజలు, నిమ్మ కాయలు, జమ కాయలు, 2 లక్షలు విత్తనాలు సేకరించారు. మొత్తంగా 9 లక్షల విత్తనాలు, మరో 1 లక్ష విత్తనాలు సేకరణ చేసి మిర్యాలగూడ పరిసర ప్రాంతాల్లో, అడవులు గుట్టలు, ఖాళీ, ప్రదేశాల్లో చల్లడం జరుగుతుందని అన్నారు.ఈ సందర్భంగా అవిరేండ్ల సందీప్ కుమార్ మాట్లాడుతూ, ప్రతీ ఒక్కరూ తమ ఇంటి చుట్టుపక్కల మొక్కలు నాటాలని, ప్రకృతిని మనం కాపాడితే, ప్రకృతి మనల్ని కాపాడుతుందని, మన పరిసరాల ప్రాంతాల్లో, సిమెంట్ కంపెనీ లు, రైస్ మిల్లులు, విద్యుత్ ధర్మల్ ప్లాంట్‌లి మొదలైన వాటి కారణం గా భూతాపం అధికంగా అధికం అవుతుంది. భూతాపం నుండి పర్యావరణ కాపాడాలంటే మొక్కలు నాటడం, విత్తనాలు చల్లడం విత్తనాల వల్ల భూతాపం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అవిరేండ్ల. సందీప్ కుమార్, దైద. పవన్, ఉబ్బపల్లి రాజేష్, కంది కంటి. విష్ణు షేక్.రుహిద్, పరంగి. సైదులు మేధా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు పిన్నం. వేణు గోపాల్ చారి పాల్గొని పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేయాలని కోరారు యువతకు అభినందనలు తెలిపారు.

# కొత్త బ్రిడ్జి నిర్మాణం వీలైనంత తొందరగా చేపట్టాలి



నేటిసాక్షి (గంగాధర్)పెగడపల్లి : పెగడపల్లి మండల కేంద్రంలో ని నంది విగ్రహం నుండి మోడల్ స్కూల్ కు వెళ్లే దారిలో దశాబ్దాలు గడుస్తున్న ప్రభుత్వాలు మారుతున్న శిథిలావస్థలో ఉన్నటువంటి బ్రిడ్జి నిర్మాణం గురించి ఎవరు కూడా ఆలోచించడం లేదు గత ప్రభుత్వ హాయంలో చేపడతారు అని అనుకుంటే వారు కొత్త బ్రిడ్జి నిర్మాణం చేయకుండానే చేతులెత్తేశారు ఈ ప్రభుత్వ హయాంలోనైనా కొత్త బ్రిడ్జి నిర్మాణం చేస్తారు అని అనుకుంటే ఇప్పటికి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలైనా దాని ఊసే లేదు వాహనదారులు నిత్యం ప్రధాన రహదారి గుండా రవాణా చేసే సమయంలో అక్కడ ఏర్పడి ఉన్న గుంతల వల్ల చాలా ఇబ్బందులకు గురవుతున్నారు . రాత్రి సమయంలో వాహనదారులు వచ్చిపోయేటప్పుడు ఎన్నో ప్రమాదాలు జరుగుతున్నాయి వర్షాకాలంలో ప్రమాదాల సంఖ్య ఇంకా ఎక్కువ మొత్తంలో ఉంటుంది ఇకనైనా అధికారులు ప్రభుత్వం ఆలోచించి వీలైనంత తొందరలో కొత్త బ్రిడ్జి నిర్మాణం చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు

# యూరియా కోసం రైతుల కష్టాలు



నేటిసాక్షి,నారాయణపేట, ఆగస్టు 30 :నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల పరిధిలోని తిలేరు సహకార సంఘం కార్యాలయం వద్ద మరికల్ మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు శనివారం యూరియా కోసం వరసలో చెప్పులు పెట్టి గంటల తరబడి వేచి చూడవలసిన పరిస్థితి దాపరించిందని వివిధ గ్రామాల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పొలం పనులు ఇంటి పనులు వదిలేసి యూరియా కోసం ఉదయం నుండి సాయంత్రం దాకా వేచి ఉన్న తమకు యూరియా దొరకని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి సకాలంలో రైతులకు యూరియా అందే విధంగా చూడాలని ప్రభుత్వాన్ని రైతులు కోరుతున్నారు.

# సెప్టెంబర్ 2న ఓటర్ల తుది జాబితాల ప్రచురణ





నేటి సాక్షి, నల్లబెల్లి ప్రతినిధి ఆగస్టు 30 : స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించిన, రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు స్థానిక గ్రామపంచాయతీ ఎన్నికల ఏర్పాట్లలో భాగంగా శనివారం నల్లబెల్లి మండల పరిషత్ కార్యాలయంలో పార్టీల ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించిన ఎంపీడీఓ పసరగొండ.రవి, స్థానిక పార్టీ ప్రతినిధుల అభ్యంతరాలను స్వీకరించారు. ఓటర్ల డ్రాఫ్ట్ జాబితాపై వచ్చిన అభ్యంతరాలను పరిశీలించిన అనంతరం, తుది ఫోటో ఓటర్ల జాబితాను వచ్చే సెప్టెంబర్ 2, 2025న విడుదల చేయనున్నట్టు తెలిపారు. నల్లబెల్లి మండలంలో మొత్తం 29 గ్రామపంచాయతీలు, 252 వార్డులు అనుబంధ పోలింగ్ స్టేషన్లు ఉన్నట్లు ఆయన వివరించారు.ఈ సమావేశంలో మండల స్పెషల్ ఆఫీసర్ దేవేందర్, సూపరింటెండెంట్ అబిద్ అలీ, పి.ఆర్.ఏఈ అమీర్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు చిట్యాల తిరుపతి రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బానోత్ సారంగపాని, బిజెపి మండల అధ్యక్షులు తడుక వినయ్ గౌడ్, ఎంసిపిఐ మండల అధ్యక్షులు దామా సాంబయ్య, మండల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# చంద్రగిరిలో స్త్రీ శక్తి విజయోత్సవ సభ




## ర్యాలీ సూపర్ హిట్

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) చంద్రగిరి :** చంద్రగిరి నియోజకవర్గ కేంద్రంలో శనివారం జరిగిన స్త్రీ శక్తి విజయోత్సవ సభ, భారీ ర్యాలీ అద్భుత విజయాన్ని సాధించింది. ఉదయం 11 గంటలకు నాగాలమ్మగుడి నుండి ప్రారంభమైన ర్యాలీ వ్యవసాయ మార్కెట్ యార్డ్ వరకు ఉత్సాహంగా సాగింది. టిడిపి మహిళా నేత పులివర్తి సుధా రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఆరు మండలాల నుండి వేలాదిగా మహిళలు తరలివచ్చి చంద్రగిరి పట్టణాన్ని కిక్కిరిసేలా తీర్చిదిద్దారు.

## ఎమ్మెల్యే పులివర్తి నాని వ్యాఖ్యలు

రాష్ట్ర మహిళా అభివృద్ధి కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి వెంకటమణి ప్రసాద్ (నాని) పేర్కొన్నారు. వైసిపి ప్రభుత్వం రాక్షస పాలన సాగించి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని విమర్శించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి కష్టాల్లో ఉన్నా, ప్రజలకు ఇచ్చిన హామీలకు కట్టుబడి సంక్షేమ పథకాలన్నింటినీ అమలు చేస్తున్నామని తెలిపారు. మహిళల కోసం స్త్రీ శక్తి పథకం విజయవంతంగా అమలు అవుతోందని, సీఎం నారా చంద్రబాబు నాయుడు భవిష్యత్ తరాల కోసం ముందుచూపుతో పాలన కొనసాగిస్తున్నారని వివరించారు. "టిడిపి కార్యకర్తలే నా కుటుంబం. నేను ఎప్పుడూ అందరికీ అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తున్నాను" అని అన్నారు.

## టిడిపి మహిళా నేత పులివర్తి సుధా రెడ్డి

### ప్రసంగం

గత వైసిపి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తన కుటుంబాన్ని లేకుండా చేసేందుకు కుట్రలు పన్నారని, కానీ ప్రజల ఆశీస్సులు, దేవుని దయ, ధైర్యం తోనే బయటపడ్డానని అన్నారు."నియోజకవర్గంలోని ప్రతి మహిళకు నేనే తోడుగా ఉంటాను. వైసిపి నాయకుల మాయమాటలు నమ్మకండి" అని విజ్ఞప్తి చేశారు. చంద్రగిరి నియోజకవర్గాన్ని పునర్విభజన పేరుతో చెరిపేయాలనే పుకార్లను నమ్మవద్దని ప్రజలకు పిలుపునిచ్చారు. "గత పది సంవత్సరాల వైసిపి పాలనలో చంద్రగిరి అక్రమాలకు అడ్డాగా మారింది. యువతను గంజాయితో నాశనం చేశారు" అని తీవ్ర విమర్శలు చేశారు. "సీఎం నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఐటీ మంత్రి నారా లోకేష్ సహకారంతో చంద్రగిరి అభివృద్ధి కోసం కృషి చేస్తాం" అని స్పష్టం చేశారు.

## ర్యాలీ విశేషాలు

స్త్రీ శక్తి విజయోత్సవ ర్యాలీ, సభలో పాల్గొన్న మహిళలు పాటలు పాడుతూ, డాన్సులు చేస్తూ ఉత్సాహభరితంగా ముందుకు సాగారు. ర్యాలీలో ఎమ్మెల్యే పులివర్తి నాని, పులివర్తి సుధా రెడ్డి వేరువేరుగా పాదయాత్ర చేస్తూ ప్రజలను పలకరిస్తూ సభా ప్రాంగణానికి చేరుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా డీఎస్పీ బి. ప్రసాద్ ఆధ్వర్యంలో, సీఐ ఇమ్రాన్ పర్యవేక్షణలో పోలీసులు కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. సభకు హాజరైన మహిళలందరికీ ఎమ్మెల్యే దంపతులు ప్రత్యేక విందు భోజనాలు ఏర్పాటు చేశారు.మొత్తం మీద స్త్రీ శక్తి విజయోత్సవ సభ, ర్యాలీ సూపర్ హిట్‌గా నిలిచి చంద్రగిరి రాజకీయాలకు కొత్త ఉత్సాహాన్ని నింపింది.

# బిజెపిలో నుంచి ఎవరు వెళ్లలేదు

## ఓట్ల కోసమే తప్పుడు ప్రచారాలు

## రంగారెడ్డి జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి కుండే కుమార్



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 30:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో.. జరుగుతున్న బిఆర్ఎస్ పార్టీల నాయకులు చేస్తున్న తప్పుడు ప్రచారాలు ఎవరు కూడా నమ్మొద్దని తెలియజేశారు.. బిజెపి పార్టీలో.. యూత్ అధ్యక్ష పదవులే ఉండవు.. రాజకీయ లబ్ది కోసమే... నందిపల్లి గ్రామస్తులను.. పడమటి తండా గ్రామ-స్తులను.. మరియు పెద్దపులి నాగారం య-ువకులందర్నీ తీసుకెళ్లి.. పార్టీలో ఉన్న వాళ్లే ఎక్కువమందిగా కనిపించి బిజెపిలో నుండి.. బిఆర్ఎస్ పార్టీలోకి చేరినట్టుగా.. తప్పుడు ప్రచారాన్ని ఖండిస్తున్నటువంటి ఓబీసీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కుండే కుమార్ తీవ్రంగా ఖండించారు ప్రజలు అందరూ గమనిస్తున్నారు.. స్థానిక ఎన్నికలలో తగిన గుణపాఠం ప్రజలే నిర్ణయిస్తారు అని కుండే కుమార్ తెలియజేశారు

# బాలాపూర్ గణనాథుడి సేవలో లక్ష్మారెడ్డి



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 30:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ లో.. మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ..ప్రసిద్ధి గాంచిన వరసిద్ధి వినాయకుడిని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి దర్శించుకున్నారు.బాలాపూర్ గణపయ్యకు ప్రత్యేక పూజలు చేసి ఆశీస్సులు తీసుకున్న కేఎల్ఆర్... తెలుగు ప్రజలందరూ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యములతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. తెలంగాణ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమలు అవుతున్న సంక్షేమ పథకాలు అన్నీ పేదలకు అందాలని... రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని కిచ్చెన్నగారు కోరుకున్నారు. సర్వేజన సుఖీనోభవంతు

# విద్యార్థులు మొక్కలు నాటి సంరక్షించాలి

## కోదాడ ట్రాఫిక్ ఎస్ఐ అంజిరెడ్డి..



**నేటి సాక్షి కోదాడ ప్రతినిధి :** విద్యార్థులు మొక్కలు నాటాడం తో పాటు వాటిని సంరక్షించాలని కోదాడ ట్రాఫిక్ ఎస్ఐ అంజిరెడ్డి అన్నారు. శనివారం శ్రీ స్కూల్ పాఠశాల ఆవరణ లో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కు వృక్షాలే ప్రదానం అన్నారు. భవిష్యత్ తరాల కు మంచి వాతావరణం మొక్కల ద్వారానే సాధ్యం అవుతుందన్నారు. కాలుష్య నివారణ కు ప్రతి విద్యార్థి కృషి చేయాలన్నారు. విద్యార్థులు తమ ప్రతి పుట్టిన రోజు కు మొక్కలు నాటాలన్నారు. మొక్కలే బహుమతులు గా ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో, సీఈఓ చిలక రమేష్,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కృష్ణా జలాల రాకతో కుప్పం సశ్యశ్యామలమైంది

- **ముఖ్యమంత్రి చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను భవిష్యత్ తరాలు గుర్తించుకుంటాయి**
- **చిత్తూరు ఎంపి దగ్గుమళ్ళ ప్రసాద్ రావు**



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) కుప్పం :** శ్రీశైలం నుండి 735 కి.మీటర్లు ప్రయాణం చేసి చివరి మైలురాయి కుప్పంలోని ప్రేమ సముద్రానికి కృష్ణా జలాలు చేరాయి. ఈ పరిణామానం సంభ్రమాశ్చర్యానికి గురి చేస్తోంది. రాయలసీమను రతనాలసిమగా మార్చాలన్న సీఎం చంద్రబాబు నాయుడు సంకల్పం సిద్ధిస్తుంది. కృష్ణా జలాల రాకతో కుప్పం నియోజకవర్గం సశ్యశ్యామలమైంది.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అపర భగీరథ ప్రయత్నం ఫలించింది.కృష్ణా జలాలకు రాకవల్ల వ్యవసాయానికి పూర్వవైభవం వస్తుంది. అంతేకాకుండా భూగర్భ జలాలు కూడా పెరుగుతుంది.కుప్పం నియోజకవర్గంలోని 530 చెరువులకు నీరు చేరుతుంది. ఆ దిశగా సియం అధికారులకు ఆదేశాలు జారీచేశారు. అభివృద్ధి సంక్షేమం రెండు కళ్లుగా రాష్ట్ర ముఖ్యమంత్రి పని చేస్తూ... కేంద్రప్రభుత్వం నుండి నిధులను రాష్ట్రానికి తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నారు. సమర్థవంతమైన నాయకత్వానికి చిరునామాగా నిలిచిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేసిన మంచి పనులు భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయి. జననేత సీఎం చంద్రబాబుకు కుప్పం నియోజకవర్గ ప్రజల తరపున ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నా

# కోరుట్లలో పెన్షన్ల పెంపు కోసం 'మహాగర్జన'

- **సెప్టెంబర్ 1న కోరుట్ల కు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ రాక**



**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, బీడీ, చేనేత, గీత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం, ఆసరా పెన్షన్ల పెంపు కోసం జరగబోయే 'మహాగర్జన సన్నాహక సదస్సు' విజయవంతం చేయాలని కోరుతూ నాగలపేట గ్రామంలో శనివారం సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి, జిల్లా ఇంచార్జి కొమ్ము శేఖర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు సురుగు శ్రీనివాస్, ఎంఎస్ఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్పల్లి లక్ష్మణ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సెప్టెంబర్ 1న కోరుట్ల పట్టణంలోని జీఎస్ గార్డెన్‌లో నిర్వహించే మహాగర్జనలో పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు. ఈ సభ చరిత్రాత్మకంగా నిలిచేలా ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.పెన్షన్ల పెంపు అవసరాన్ని నొక్కి చెబుతూ, వికలాంగుల పెన్షన్‌ను ఆరు వేల రూపాయలకు పెంచాలని, తీవ్ర వైకల్యం గల వికలాంగులకు పదిహేనువేల రూపాయలు మంజూరు చేయాలని, వృద్ధులు, వితంతువుల ఆసరా పెన్షన్‌ను నాలుగు వేల రూపాయలకు పెంచాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఎన్నికల హామీ ప్రకారం వికలాంగులకు స్థానిక సంస్థలలో రాజకీయ రిజర్వేషన్ కల్పించాల్సిన అవసరం ఉందని, అన్ని ప్రభుత్వ శాఖలలో నాలుగు శాతం రిజర్వేషన్ ప్రకారం ఉద్యోగాలు భర్తీ చేయాలని సూచించారు. వికలాంగుల రోస్టర్ సంఖ్యను పది లోపు సవరించడమే కాకుండా, ఎస్ఆర్డీ జి.ఓ.ను వెంటనే జారీ చేయాలని, డ్రెస్ కోడ్ ఉద్యోగాలలో కూడా నాలుగు శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరారు.

## ప్రభుత్వం ఏర్పడి ఇరవై నెలలు గడిచినా..

వృద్ధులు, వితంతువులు, వికలాంగులు పట్టించుకోబడలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో హామీలు ఇచ్చినా అమలు జరగలేదని విమర్శించారు.ఈ కార్యక్రమంలో ఎండి ఖాదర్ భాయ్, గట్ల సాయి ప్రసాద్, సిద్ధి సురేష్, జోగినపల్లి రామారావు, ఇల్లందుల వెంకటి, సింగిరెడ్డి గంగారెడ్డి, బుచ్చిరాజం రాములు, రాజిరెడ్డి హనుమంతు, చెవుల మధ్య రవి, ఆరెళ్ళి లత, ఈశ్వరమ్మ, వనిత, గంగు, శిరీష, లక్ష్మి, మమత, సుప్రియ, కళావతి తదితరులు పాల్గొన్నారు.

# ఇన్స్ట్రక్టర్, ఆయా పోస్టులకు దరఖాస్తులు

## జిల్లా విద్యాధికారి రేణుకా దేవి ఒక ప్రకటనలో తెలిపారు

**నేటి సాక్షి వికారాబాద్:** ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ ఇన్స్ట్రక్టర్ పోస్టులకు కనీస అర్హత ఇంటర్ లేదా సమానమైన అర్హతను కలిగి ఉండాలన్నారు. శిశు విద్య లేదా ప్రైమరీ టీచింగ్ లో అర్హత కలిగిన వారికి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు ఆమె స్పష్టం చేశారు. ఆయా పోస్టులకు కనీస అర్హత ఏడవ తరగతి ఉత్తీర్ణత కలిగి ఉండాలని ఆమె తెలిపారు. ఎంపికైన వారికి గౌరవ వేతనం ఒక విద్యా సంవత్సరానికి 10 నెలలు మాత్రమే చెల్లించబడుతుందని మరియు జిల్లాస్థాయి ఎంపిక కమిటీ ద్వారా అభ్యర్థుల ఎంపిక జరుగుతుందని అన్నారు. ఎంపికైన ప్రీ ప్రైమరీ ఇన్స్ట్రక్టర్కు తప్పనిసరిగా శిక్షణ ఇవ్వబడుతుందన్నారు. ఇన్స్ట్రక్టర్, ఆయా పోస్టులకు దరఖాస్తు చేసుకోబోయే అభ్యర్థులు కచ్చితంగా ఆ గ్రామానికి చెందిన అభ్యర్థులై ఉండాలని వారు నివాస ధ్రువీకరణ పత్రాన్ని సమర్పించాలని ఆమె తెలిపారు. దరఖాస్తులను జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో సెప్టెంబర్ 1 నుండి సెప్టెంబర్ 9 వరకు సమర్పించాలని ఆమె తెలిపారు. ఇన్స్ట్రక్టర్కు ఇంటర్మీడియట్, ఆయాకు ఏడవ తరగతి విద్య అర్హత జతపరచాలని , వయస్సు 18సం నుంచి 44 సంవత్సరాలలోపు ఉండాలని ఆమె తెలిపారు.

## ప్రీ ప్రైమరీ పాఠశాలలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

1. బాస్పాపూర్ 2. నవాంద్గి 3. డామార్చెడ్ 4. సాలిమ్‌డాపూర్ 5. కనుమకల్వ 6. తక్రియ నాయక్ తాండ, 7. డోర్నల్ , 8 ఇలాబాద్ టాండా, 9. ఐనాపూర్, 10. అల్లాపూర్, 11. పోల్కాంపల్లి 12. గౌరారం,13. నాజ్ ఖాన్ పల్లి, 14. ఎ.కె. తాండ 15. అన్నాసాగర్, 16. గాకరామ్రేడి పల్లి, 17. కట్టెపహాడ్ తాండ 18.మల్లికార్జునాగిరి, 19. పిల్లిగండ్లా 20. షాపూర్ , 21. చక్రాంపల్లి 22.లచ్చినాయక్ తాండా, 23.ఎంకేపల్లి, 24. కేశవపల్లి, 25. రంగపూర్ 26.ఖుద్వాండపూర్ 27. రావులపల్లి,28. మల్లె మోనిగూడ, 29. సయ్యద్



మాల్కాపూర్ 30. వోగిపూర్ 31. చెంగ్‌పూర్ 32. సాంగెంఖుర్దు 33.చెన్నరం పాఠశాలల్లో ఖాళీగా ఉన్నట్లు డీఈవో ఆ ప్రకటనలో తెలిపారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలుగా..
ఆదివారం
31 ఆగస్టు 2025


# ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి



జిల్లా ఎస్పీ కే నారాయణరెడ్డి.

**నేటి సాక్షి వికారాబాద్ :** వికారాబాద్ జిల్లా అదనపు ఎస్పీ & డీటీసీ ప్రిన్సిపాల్‌గా సుదీర్ఘకాలం పాటు జిల్లాకు సేవలు అందిస్తూ పదవీ విరమణ పొందుతున్న అదనపు ఎస్పీ శ్రీ పి.వి. మురళీధర్, కోర్ట్ లైసానింగ్ ఆఫీసర్‌గా సేవలు అందిస్తూ శనివారం పదవీ విరమణ పొందుతున్న ఎస్ఐ బి. వీరన్న కి శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా వీడ్కోలు సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వికారాబాద్ జిల్లా ఎస్పీ శ్రీ కె. నారాయణ రెడ్డి, ముఖ్య అతిథిగా హాజరై వారిని సన్మానించారు. అదనపు ఎస్పీ పి.వి. మురళీధర్ ఎస్ఐ ర్యాంక్ నుండి పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో తన ప్రస్థానాన్ని ప్రారంభించడం జరిగింది. ఇన్‌స్పెక్టర్, డీఎస్పీ, అదనపు ఎస్పీగా పదోన్నతి పొందడం జరిగింది. 38 సంవత్సరాల సుదీర్ఘ కాలం పాటు పోలీస్ డిపార్ట్‌మెంట్‌కు సేవలు అందించడం జరిగింది. బి. వీరన్న పోలీస్ శాఖలో తన ప్రస్థానాన్ని ఒక కానిస్టేబుల్‌గా ప్రారంభించారు. అంచెలంచెలుగా హెడ్ కానిస్టేబుల్‌గా, ఏ.ఎస్.ఐ.గా, ఆపై ఎస్ఐగా పదోన్నతులు పొంది, మొత్తం 41 సంవత్సరాల సుదీర్ఘ కాలం పాటు పోలీస్ శాఖకు అంకితభావంతో సేవలు అందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి మాట్లాడుతూ, పదవీ విరమణ పొందుతున్న పి.వి. మురళీధర్, బి. వీరన్న పోలీస్ శాఖకు చేసిన సేవలను కొనియాడారు. వారి అంకితభావం, నిబద్ధత, మరియు నిజాయితీ యువ పోలీస్ అధికారులకు స్ఫూర్తి అని అన్నారు. పోలీసులంటే ప్రజలకు భరోసా కల్పించే విధంగా వారిద్దరూ తమ విధులు నిర్వహించారని తెలిపారు. పదవీ విరమణ తర్వాత వారి జీవితం సంతోషంగా, ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. పదవీ విరమణ పొందుతున్న అదనపు ఎస్పీ పి.వి. మురళీధర్ మాట్లాడుతూ ఈ వీడ్కోలు సభను ఏర్పాటు చేసినందుకు జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి కి, ఇతర అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. తన 38 ఏళ్ల పోలీస్ ప్రస్థానంలో ఎంతో మంది సహచరుల సహకారం లభించిందని, ఈ ప్రయాణంలో ఎదురైన సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ఇది ఎంతగానో సహాయపడిందని చెప్పారు. పోలీస్ శాఖలో పనిచేయడం ఒక గౌరవం అని, ప్రజలకు సేవ చేయడమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. తన సర్వీసులో తాను చేసిన మంచి పనులను, తన సహచరులు అందించిన సహకారాన్ని గుర్తుచేసుకుంటూ, అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం జిల్లా ఎస్పీ పదవీ విరమణ పొందుతున్నా అదనపు ఎస్పీ శ్రీ పి.వి. మురళీధర్ %డ% ఎస్ఐ బి. వీరన్న లకు శాలువాలతో సత్కరించి, జ్ఞాపికను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాండూర్ డిఎస్పి బాల కృష్ణ రెడ్డి ,వికారాబాద్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి , పరిగి డిఎస్పి శ్రీనివాస్ ,ఏఓ జోతిర్మని ,జిల్లా పోలీస్ ప్రెసిడెంట్ అశోక్ , ఇతర పోలీస్ అధికారులు, డి.పి.ఓ. సిబ్బంది, పదవీ విరమణ పొందుతున్నా వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గణేశ్ మండపాల వద్ద భద్రతా నిబంధనలు తప్పనిసరి

## కోరుట్ల-జగిత్యాలలో వినాయక మండపాలను సందర్శించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్



**నేటి సాక్షి, కోరుట్ల (రాధారపు నర్సయ్య):** వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన గణేశ్ మండపాల వద్ద నిర్వాహకులు తప్పనిసరిగా పోలీస్ శాఖ సూచనలు పాటించాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. జగిత్యాల జిల్లాలో ఏర్పాటు చేసిన గణేశ్ మండపాలను స్వయంగా సందర్శించి భద్రతా ఏర్పాట్లను ఎస్పీ పరిశీలించారు. కోరుట్లలోపలు మండపాలను పరిశీలిస్తూ..నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, ప్రతి రోజు రాత్రి కనీసం నలుగురు వాలంటీర్లు మండపం వద్ద ఉండేలా చూడాలని ఆయన సూచించారు. వినాయక మండప నిర్వాహకులు విద్యుత్ కనెక్షన్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, ఏవైనా సమస్యలు తలెత్తితే వెంటనే డయల్ 100కు సమాచారం ఇవ్వాలని ఎస్పీ పేర్కొన్నారు. నిమజ్జనం రోజు తీసుకోవాల్సిన నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, శోభాయాత్ర శాంతియుత వాతావరణంలో సాగేందుకు నిర్వాహకులు పోలీసులకు సహకరించాలన్నారు. ఎటువంటి గొడవలు, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అందరూ జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అధికారులు బందోబస్తు, పెట్రోలింగ్‌ను పకడ్బందీగా నిర్వహించాలని, మండపాల వద్ద ఏర్పాటు చేసిన పాయింట్ బుక్స్‌ను క్రమం తప్పకుండా పరిశీలించాలని ఎస్పీ సిఐ సురేష్ బాబు, ఎస్ఐ చిరంజీవి లను ఆదేశించారు. అనంతరం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన పికెట్లను కూడా పరిశీలించి, సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# కరీంనగర్ అధ్యక్షుడు గులాం అహ్మద్‌కు సన్మానం



**నేటి సాక్షి , కరీంనగర్:** నగరంలోని పురాతన మర్కజీ మీలాద కమిటీ కరీంనగర్ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి హుస్సేనీపుర బొంబాయి స్కూల్ మదర్సా గౌస్ రిఫాయి ఖాలీదే గుల్షన్‌లో మీలాద్ కమిటీ అధ్యక్షుడు ఫరీద్‌బాబా ఆధ్వర్యంలో ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్‌కు ఆత్మీయ సన్మానం జరిగింది. ఈసందర్భం గా గులాం అహ్మద్ మాట్లాడుతూ మీలాద్ ఆధ్యాత్మిక కార్యక్రమాలు మహమ్మద్ ప్రవక్త జీ విత విశిష్టతను ముస్లిం సమాజానికి తెలియపరచడానికి మూలం అవుతాయన్నారు. పరమ త సహనం పాటించడానికి మహా ప్రవక్త మహమ్మద్ ఇచ్చిన పిలుపును గుర్తు చేశారు. సెప్టెంబర్ 8వ తేదీన మీలాద్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు అధ్యక్షుడు ముంబై బాబా ఫరీద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం నాయకుడు మాజీ కార్పొరేటర్ ఆరిఫ్ అహ్మద్, నాయకులు ఖాజా మజహరోద్దీన్, తాజ్, అసద్, జమీల్, అఫ్జల్ తదితరులు పాల్గొన్నారు.

# స్వాతిని హత్య చేసిన నిందితుడికి ఉరిశిక్ష విధించాలి



## బీసీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు బేరి రామచందర్ యాదవ్.

**నేటి సాక్షి , వికారాబాద్:** వికారాబాద్ మండల పరిధిలో నీ కామారెడ్డి గూడా గ్రామానికి చెందిన నిందితుడు మహేందర్ రెడ్డిని ఫాస్ ట్రాక్ కోర్టు ద్వారా కేసును విచారణ జరిపించి అతడికి ఉరి శిక్ష విధించాలని బీసీ సంఘం రాష్ట్ర ఐక్యవేదిక అధ్యక్షుడు భేరి రామచందర్ యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం వికారాబాద్ జిల్లా వికారాబాద్ మండల పరిధిలోని కామారెడ్డి గూడాలో ఇటీవల స్వాతి యాదవ్ ను అదే గ్రామానికి చెందిన మహేందర్ రెడ్డి అనే నరరూప రాక్షసుడు ప్రేమ పేరుతో ఆమెకు మాయమాటలు చెప్పి లొంగపరచుకొని రెండు సంవత్సరాల క్రితం ప్రేమ వివాహం చేసుకొని ఈనెల 23వ తేదీన తల,కాళ్లు,చేతులు నరికి అతి గోరంగా హత్య చేసి మూసిలో పడవేసాడు. ఈ విషయమై బిసి ఐక్యవేదిక తరపున, వికారాబాద్ జిల్లా నాయకులతో కలిసి మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం జిల్లా ఎస్పీ నారాయణరెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరహంతకుడికి ఫాస్ ట్రాక్ కోర్టు ద్వారా విచారణ జరిపి ఉరిశిక్ష పడేంత వరకూ బీసీ ఐక్య వేదిక కుటుంబానికి అండగా ఉంటుందని ఆయన అన్నారు. ఇలాంటి సంఘటనలు తిరిగి పునరావృతం కాకుండా ఉ ంటుందని ఆయన అన్నారు. వీరితోపాటు బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్కే సాయన్న ముదిరాజ్, గొర్రెల మేకల పెంపకం దారుల వనపర్తి జిల్లా అధ్యక్షులు మధు యాదవ్, పూడూరు మండల్ మాజీ ఎంపీపీ మల్లేష్,బీసీ సంఘం జిల్లా కన్వీనర్ శంకర్ యాదవ్, దేవనోనిగూడెం మాజీ సర్పంచ్ నారాయణ యాదవ్, సిరిగాయిపల్లి మాజీ సర్పంచ్ వెంకట దాసు,వికారాబాద్ బీసీ సంఘం నియోజకవర్గ కన్వీనర్ శ్రీశైలం యాదవ్,బీసీ సంఘం ధారూర్ మండల కన్వీనర్ సుధాకర్ యాదవ్,బీసీ సంఘం వికారాబాద్ మండల కన్వీనర్ యాదగిరి యాదవ్,సంపత్ యాదవ్, మహేందర్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో వినాయకునికి ప్రత్యేక పూజలు



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) తిరుపతి రూరల్ :** మండలంలోని చిగురు వాడ పంచాయతీ పరిధిలో గల కొత్తూరు లో వినాయక చవితి వేడుకలు ప్రతి రోజూ వైభవోపేతంగా జరుగుతుంది అందులో భాగంగా గ్రామస్తులు ఇంటింటికీ ఒక కుటుంబం చొప్పున ఉదయం సాయంత్రం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు అదేవిధంగా గ్రామానికి చెందిన వార్తాల శివాయాదవ్ దంపతులు స్వామికి పూజా సామాగ్రి తో సారె ను ఊరేగింపుగా తీసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు ఈ కార్యక్రమంలో వార్తాల శ్రీనివాసులు, వెంకట రామయ్య, మురళి, భాస్కర్,వి బాలా యాదవ్,బాబి, నాని, నరేంద్ర, నాగరాజు యాదవ్, మునస్వామి,కె బాల యాదవ్, భక్తులు, మల్లీశ్వర్ రెడ్డి,రుద్రయ్య, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

# 3న పాలమూరు జిల్లాకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాక




**నేటి సాక్షి, దేవరకద్ర ఆగస్టు 30 :** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ పరిధిలోని మూసాపేట్ మండలం వేముల గ్రామ సమీపంలో జరుగు ఓ కార్యక్రమంలో పాల్గొనడానికి సెప్టెంబర్ 3న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వస్తున్నారు. ఈ సందర్భంగా ఆరోజు వేముల సమీపంలోని ఎస్ జి డి ఫార్మా (కోజెంట్) కంపెనీ రెండో యూనిట్ ను ముఖ్యమంత్రి ప్రారంభిస్తారు. అలాగే మూసాపేట్ మండల కేంద్రంలోని ఇందిరమ్మ ఇంటి ప్రారంభోత్సవ కార్యక్రమంలో కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొననున్నారు. దీనికిగాను పోలీస్, రెవెన్యూ అధికారులు అని ఏర్పాట్లు చేస్తున్నారు. కావున ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి కోరారు.

# సభా స్థలాన్ని పరిశీలించిన దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్



**నేటి సాక్షి, దేవరకద్ర ఆగస్టు 30 :** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని మూసాపేట్ మండలం వేముల గ్రామ సమీపంలో జరుగు ఓ కార్యక్రమానికి సెప్టెంబర్ 3న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వస్తున్న సందర్భంగా శనివారం దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) సభా స్థలాన్ని పరిశీలించారు. ఆ రోజు వేముల గ్రామ సమీపంలో జరుగు ఎస్ జి డి ఫార్మా (కోజెంట్) కంపెనీ రెండో యూనిట్ ను ముఖ్యమంత్రి ప్రారంభిస్తారు. అలాగే మూసాపేట్ మండల కేంద్రంలోని ఇందిరమ్మ ఇంటి ప్రారంభోత్సవ కార్యక్రమంలో కూడా ముఖ్యమంత్రి పాల్గొంటారు. దీంతో ముఖ్యమంత్రి రాక సందర్భంగా ఎమ్మెల్యే సభా స్థలాన్ని అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు పోలీసు, రెవెన్యూ ఉ న్నతాధికారులు పాల్గొన్నారు.

# అంకిత భావంతో పనిచేయాలి



**నేటి సాక్షి వికారాబాద్ :** ప్రభుత్వ కళాశాలు, పాఠశాల భవనాల మరమ్మత్తు పనుల పురోగతిపై కళాశాల ప్రిన్సిపాల్ లు, ఎంపీడీవోలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ...ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో సెప్టెంబర్ 30 తేదీ లోపు మరమత్తు పనులు పూర్తి చేయాలన్నారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకూడదు అనే ఉద్దేశంతో భవనాల మరమ్మతుల నిమిత్తం నిధులు మంజూరు చేసినప్పటికీ, పనులు వేగవంతం కాకపోవడం గల కారణాలను కలెక్టర్ అధికారులు అడిగి తెలుసుకున్నారు. సెప్టెంబర్ 30వ తేదీలోపు కళాశాలల్లో మరమ్మత్తు పనులతో పాటు పెయింటింగ్ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. భవనాల పైకప్పులో లీకేజీలు ఉన్నట్లయితే సత్వరమే మరమ్మతులు చేపట్టాలని అధికారుల సూచించారు. జిల్లాలో పూర్తిగా శిథిలావస్థలో ఉన్న పాఠశాల భవనాల మరమ్మత్తులకు అంచనాలతో నివేదిక రూపొందించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అధికారులు పాఠశాల తనిఖీలకు వెళ్ళినప్పుడు భవనాల స్థితిగతులను ఎప్పటికప్పుడు పరిశీలించి తదనుగుణంగా పనులకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి శంకర్ నాయక్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో సమీక్షా సమావేశం

- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కే లలితాదేవి అధ్యక్షతన.




**నేటి సాక్షి వికారాబాద్ :** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం నుండి జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులతో జూమ్ విధానం ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు సిబ్బంది అందరూ కూడా వారి యొక్క రోజువారి అటెండెన్స్ ను రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ద్వారా జారీ చేయబడిన టీ ఎస్ టీ ఎస్ అప్ లో ప్రతిరోజు నమోదు చేయాలని సూచించారు. ఈ అటెండెన్స్ విధానంపై రాష్ట్ర కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్, డైరెక్టర్ గారి నుండి నిరంతర పర్యవేక్షణ ఉంటుందని, ఇంకా కొన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సిబ్బంది ఈ విధానం ద్వారా అటెండెన్స్ నమోదు చేయడం లేదని, వారందరూ కూడా సెప్టెంబర్ ఒకటి తేదీ నుండి కచ్చితంగా యాప్ ద్వారా మాత్రమే అటెండెన్స్ నమోదు చేయాలని లేనియెడల వారి వివరాలను రాష్ట్రస్థాయి అధికారులకు పంపించడం జరుగుతుందని తెలిపారు. టీఎస్ టీఎస్ అప్ ను ఉపయోగించడంలో ఎవరికైనా ఇబ్బందులు ఉంటే వెంటనే జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో తెలియజేయలని సూచించారు. జిల్లాలో కుక్కకాటు,పాముకాటుకు గురైన వారి వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేసుకుని వారికి వ్యాక్సినేషన్ చేయించాలని వారి వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలని సూచించారు. ప్రస్తుత వర్షాకాలంలో తరచుగా సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉంటుంది. కాబట్టి వైద్యాధికారులు మరియు సిబ్బంది అందరూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ముఖ్యంగా గర్భవతుల నమోదు , అన్ని రకాల పరీక్షలు, రక్తహీనత నివారణ మందులు, ప్రసవ ప్రణాళిక ఏర్పాటు చేసుకొని సేవలు అందించాలని, అధిక ప్రమాదకర లక్షణాలు ఉన్న గర్భవతులను నమోదు చేసుకొని, వారికి అన్ని రకాల సేవలు అందించి వారి పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి సుఖ ప్రసవం జరిగే విధంగా చూడాలని సూచించారు. జిల్లాలో మాతృ మరణాలు, శిశు మరణాలు జరగకుండా జాగ్రత్త వహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారని తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు కలెక్టర్ గారి చొరవతో మాతా శిశు సంరక్షణ కార్డులను అందించడం జరుగుతుందని తెలిపారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రసవాలు నిర్వహించాలని సూచించారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలోని డెలివరీ రూమును వారానికి ఒకసారి ఫ్యూమిగేషన్ చేయాలని సూచించారు .ప్రసవాలు ఇంటిదగ్గర గాని కొన్ని సందర్భాలలో ఆసుపత్రికి తీసుకెళుతున్నప్పుడు 108 వాహనంలో గాని జరగకుండా ప్రసవ ప్రణాళిక ఉండాలని సూచించారు. రోగులను కానీ గర్భవతులను గాని ఉన్నత శ్రేణి ఆసుపత్రులకు రిఫర్ చేస్తున్నప్పుడు ఖచ్చితంగా రిఫరల్ స్లిప్ ఇవ్వాలని సూచించారు. ఆరోగ్య మహిళా కార్యక్రమం ప్రతి మంగళవారం నిర్వహించి చికిత్సలు చేయలని స్క్రీనింగ్ అనంతరం ఉన్నతశ్రేణి చికిత్స అవసరం ఉన్న వారిని రెఫర్ చేయాలని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో నిర్వహిస్తున్న టీబీ ముక్త్ అభియాన్ కార్యక్రమం లో స్క్రీనింగ్, టీబీ నిర్ధారణ కేసులు, పోషణ్ అభియాన్ కింద నమోదు చేయబడిన వారి వివరాలు ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేయాలని సూచించారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రతి గురువారము మహిళల సంరక్షణ క్లినిక్ ను, ప్రతినెల 9వ తేదీన ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. అసంక్రమిత వ్యాధులు వంటి 13 జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలు గురించి సమీక్ష నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏం సి ఏచ్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ పవిత్ర, డాక్టర్ బి బి జానీ, డాక్టర్ గోపాల్, డాక్టర్ నిరోషా, డిప్యూటీ డెమో శ్రీనివాసులు పాల్గొన్నారు.




# జిల్లా కేంద్రంలోనే స్థలం కేటాయించాలి

## బార్ అసోసియన్ , అఖిలపక్షల డిమాండు

## విజయవంతమైన పౌర స్పందన సదస్సు

**నేటి సాక్షి: జోగులాంబ గద్వాల**

ఈరోజు జిల్లా కేంద్రంలోని హరిత హెూటల్ లో అఖిలపక్షము న్యాయవాదులు ప్రజా సంఘాలు పౌర సంఘాలు కార్మిక విద్యార్థి సంఘాలు జరిపిన పౌర స్పందన సదస్సుకు అనూహ్యంగా న్యాయవాదులు అఖిలపక్ష నాయకులు పెద్ద ఎత్తున హాజరై ఏకగ్రీవంగా జిల్లా కోర్టు సముదాయం పి,జె,పి క్యాంపు లోనే ఏర్పాటు చేయాలని గతంలో రెవెన్యూ శాఖ నీటిపారుదల శాఖ నుండి 30 ఎకరాలు మాత్రమే స్వాధీనం చేసుకుందని నీటి శాఖకు ఉన్న ఇంకా 31 మిగిలే ఉందని ఇందులోనే రెవెన్యూ ఇతర శాఖలు ఇష్టం వచ్చినట్టు భవనాలు నిర్మించుకొని న్యాయ శాఖకు కేటాయించడం లేదని అనేక శాఖలో జరుగుతున్న అవినీతిని న్యాయశాఖ భయపెడుతుందన్న ఉద్దేశంతోనే న్యాయ శాఖను ఊరు అవుతల పట్టణానికి 12 కిలోమీటర్ల దూరంలో ఉన్న అనంతపురం గుట్టల్లో నిర్మించాలని కుట్రలు పన్నుతున్నారని గతంలోనే ఈ కుట్రలను భగ్నం చేసే విధంగా నిరాహార దీక్షలు చేశామని ప్రభుత్వ హామీతో గద్వాల టౌన్ లోనే నిర్మిస్తామని ఒప్పుకున్నందుకు దీక్షల విరమించామని కలెక్టర్ గారు గద్వాలలోనే కేటాయిస్తామని ఆరు నెలలు న్యాయవాదులను కాళ్లు అరిగేలా తిప్పి చివరకు అనంతపురం గుట్టల్లో ఇస్తున్నట్టు లెటర్ ఇవ్వడం దారుణమని అనంతపురం గుట్టల్లో ఎటువంటి పరిస్థితుల్లో ఒప్పుకునే సమస్య లేదని గద్వాల పట్టణంలోని బిజెపి క్యాంపు లోనే న్యాయశాఖ కూడా కేటాయించేదాకా న్యాయపోరాటం ప్రజా పోరాటం చేస్తామని ఇందుకోసం ప్రజల మద్దతు కూడగట్టడానికి అవసరమైతే న్యాయం కోసం పల్లెబాట అనే కార్యక్రమాన్ని కూడా తీసుకుంటామని ప్రభుత్వాన్ని ఒప్పించి కుట్ర దారుల కుట్రాలను భగ్నం చేస్తామని న్యాయవాదులు ప్రజాసంఘాల నాయకులు అన్నారు. ఈ ప్రజా పోరాటానికి న్యాయ-పోరాటానికి గద్వాల పట్టణం గద్వాల జిల్లా ప్రజలు మద్దతు నివ్వాలని వారు విజ్ఞప్తి చేశారు అభివృద్ధి పేరు మీద జరుగుతున్న ఈ దాడిని ఖండించాలని అభివృద్ధి అనేది కేవలము వ్యాపారం కాదని అది ప్రజలకు సంబంధించిన అంశం అని కోర్టుకు వచ్చిన అమాయకుల జీవితాల మీద కష్టాల మీద వారి శ్రమ మీద వారి ఆవేదన మీద నిర్మించే అభివృద్ధి కాదని కేవలం కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారుల కోసం జరుగుతున్న ఈ అభివృద్ధి అనే నాటకాన్ని ప్రజలు గమనించాలని ఇప్పటికే మెడికల్ కళాశాల ప్రజలకు అందుబాటులో లేకుండా జరిగిందని ఇది కూడా ప్రజలకు అందుబాటులో లేకుండా చేయాలని పెద్ద ఎత్తున ధన దాహంతో కొంతమంది పెద్దల ప్రోత్బలంతో కలెక్టర్ గారు పదేపదే అదే స్థలాన్ని చూయించి సిద్ధాంతులకు ఉంటాను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించాలని చూస్తున్నారని వందల ఎకరాలు ఉన్న గద్వాలలో జిల్లా కోర్టు సముదాయాలకు స్థలము లేదంటే ఎలా నమ్మాలి సాక్షాత్తు కలెక్టరే ప్రజలను మోసం చేస్తే ఎవరు కాపాడాలి కలెక్టర్ ఎవరి ప్రయోజనాల కోసం తన దగ్గర మిగతా స్థలాన్ని ఉంచుకున్నారని ప్రతి సెంటు భవిష్యత్తులో ప్రజలకు సమాధానం చెప్పుకోవాల్సిన పరిస్థితి రాకముందే జిల్లా కోర్టు సముదాయాన్ని గద్వాల పట్టణంలోన స్థలం కేటాయించాలని ఏకగ్రీవంగా తీర్మానించి భవిష్యత్తు పోరాటానికి సిద్ధమవుతామని అవసరమైతే ముఖ్యమంత్రి గారిని కలిసి తమ ప్రతిపాదన నెరవేరే దాకా పోరాటాన్ని విరమించేదే లేదని ఏకగ్రీవంగా తీర్మానించారు భవిష్యత్తు పోరాటాన్ని త్వరలోనే ప్రకటిస్తామని వారు అన్నారు న్యాయవాదుల సమక్షంలో జరిగిన జరిగింది. ఈ సదస్సుకు పెద్ద ఎత్తున స్పందన రావడం అందరూ ఏకగ్రీవంగా ఒకే తాటిపై కొచ్చి భవిష్యత్తు పోరాటానికి సిద్ధం కావడం అభినందనీయమని బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు అఖిలపక్ష కమిటీ నాయకులు ప్రకటించారు

# రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాలి

**నేటి సాక్షి, గన్నేరువరం, (బుర్ర అంజయ్య గౌడ్):** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ బీహార్ లో పాల్గొన్న సభా వేదికపై నుంచి ప్రధాని మోదీ మాతృమూర్తిని దూషిస్తూ అసభ్యకర వ్యాఖ్యలు చేయడం కాంగ్రెస్ పార్టీ కు సంస్కారానికి నిదర్శనమని బీజేపీ మండల అధ్యక్షుడు తిప్పర్తి నికేష్ అన్నారు. ప్రధాని మోదీ తల్లిపై కాంగ్రెస్ వ్యాఖ్యలను నిరసిస్తూ మండల శాఖ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం చేపట్టారు. సొల్లు అజయ్ వర్మ మాట్లాడుతూ రాహుల్‌గాంధీ చేస్తున్న పనికిమాలిన రాజకీయాలను చూసి దేశవ్యాప్తంగా ప్రజలు అసహ్యించుకునే పరిస్థితి వచ్చిందన్నారు. మోడీ తల్లి పై రాహుల్ గాంధీ బీహార్లో నిర్వహించిన సభా వేదికగా ప్రధాని మోదీ తల్లిపై దూషణలు తలెత్తినందున ఆయన వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మోడీ తల్లి పేదరికంలో నుంచి వచ్చిన విలువలు నేర్పారని, అందువల్లే మోదీ ప్రధాని స్థాయికి చేరుకున్నారన్నారు. ఒక పేద తల్లి కుమారుడు 11ఏళ్లుగా ప్రధాని పీఠంపై ఉండడాన్ని కాంగ్రెస్ జీర్ణించుకోలేకపోతుందన్నారు. మోడీ తల్లిని దూషిస్తూ , కాంగ్రెస్ నేతలు చేసిన అసభ్యకర భాషను ప్రతి ఒక్కరూ ముక్తకంఠంతో ఖండించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సొల్లు అజయ్ వర్మ, ఎల్లేటి చంద్రారెడ్డి, విలాసాగారం రామచంద్రం,మచ్చ బాలరాజు, పుల్లెల రాము, కాంతాల రాజు రెడ్డి,బద్దం అనంతరెడ్డి, గాదె వెంకన్న, పుల్లెల జగన్మోహన్, మునిగంటి లింగయ్య, హరీష్, సాయి గణేష్, దొగ్గల జగన్ పాల్గొన్నారు.



# లోక్ అదాలత్ లో కేసుల పరిష్కారానికి కృషి చేయాలి



జూనియర్ సివిల్ జడ్జి కాసమల సాయి కిరణ్

**నేటిసాక్షి - లక్షెట్టిపేట, ఆగష్టు 30(రేగుంట ప్రసాద్):** వచ్చే నెల13 న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ లో అధిక సంఖ్యలో రాజీకి అనుకూలమైన కేసుల పరిష్కారానికి న్యాయవాదులు, పోలీసులు తగినంత కృషి చేయాలని జూనియర్ సివిల్ జడ్జి సాయి కిరణ్ సూచించారు. శనివారం పట్టణంలోని న్యాయస్థానంలో న్యాయవాదులు, పోలీసులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. లోక్ అదాలత్ ద్వారా కక్షిదారులకు సమయంతో పాటు ఆర్థికంగా కూడా కలిసి వస్తుందని అంతే కాకుండా పెండింగ్ కేసులకు పరిష్కారం దొరుకుంతుందని అవగాహన కల్పించారు. న్యాయస్థానం పరిధిలోని కేసుల సత్వర పరిష్కారానికి అందరూ సహకరించాలని న్యాయమూర్తి కోరారు. ఈ సమావేశంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కోమిరెడ్డి సతన్న, గడికొప్పుల కిరణ్ కుమార్, కారుకూరి సురేందర్, అక్కల శ్రీధర్, ఏ జి పి సత్యం, భూమా రెడ్డి, జి పద్మ, సిహెచ్ సుమన్, సంతోష్, తిరుపతి స్వామి, లక్షెట్టిపేట సిఐ రమ-ణమూర్తి,ఏఎస్ఐ రామయ్య, జన్నారం ఎస్సై గొల్లపల్లి అనూష, ఎక్సైజ్ ఎస్సై మౌనిక, దండేపల్లి ఎస్సై తాసిద్దిన్, హాజీపూర్ ఎస్సై స్వరూప్ రాజ్ పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితాపై అఖిలపక్ష సమావేశం



**నేటి సాక్షి, ఎండపల్లి (రియాజ్):** ఎన్నికల సంఘం గ్రామ పంచాయితీ ఓటర్ల జాబితా ప్రదర్శించడంతో గ్రామాల్లో స్థానిక సంస్థల ఎన్నికల సందడి మొదలైంది. మండల పరిషత్ కార్యాలయంలో ఇంచార్జీ ఎంపీడీవో కృపాకర్ ఆధ్వర్యంలో శనివారం వివిధ పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించి పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితాపై అభిప్రాయాలు సేకరించారు. మండలంలో 15 గ్రామ పంచాయతీలు ఉన్నాయని ఇందులో పురుషులు 11790, మహిళలు 12286, ఇతరులు 1 మొత్తంగా 24077 మంది ఓటర్లు ఉన్నట్లు వివరించారు. అసెంబ్లీ ఓటరు జాబితా ప్రకారం గ్రామ పంచాయితీ ఓటరు జాబితాను వార్డుల ప్రకారం విభజించామని ఓటర్ల తుది జాబితా ప్రకారం ఎన్నికలు జరుగనున్నట్లు ఎంపీడీవో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సింహచలం జగన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి, భాజాపా నియోజకవర్గ కన్వీనర్ కొమ్ము రాంబాబు,మండల అధ్యక్షులు రావు హనంతారావు, టిడిపి నాయకులు పెసరు స్వామి, బీఆర్ఎస్ నాయకులు పడిదం నారాయణ, గాజుల మల్లేశం, పడిదం వెంకటేష్, మ్యాకల అంజి, కాంగ్రెస్ నాయకులు వెంకటస్వామి, మన్నె జితేందర్, వివిధ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 2వ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికలు

- 2వ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికలు, 2025
- మండల ఎంపీడీవో వినయ్ కుమార్ అధ్యక్షతన.



**నేటి సాక్షి వికారాబాద్:** ముసాయిదా గ్రామ పంచాయతీ ఫోటో ఓటర్ల జాబిత (వార్డ్ ల వారిగా) ముసాయిదా గ్రామ పంచాయతీ పోలింగ్ స్టేషన్ ల తేది: 28.08.2025 నాడు మండల పరిషత్ కార్యాలయం, అన్ని గ్రామ పంచాయతీ లలో ప్రచురించడం జరిగింది. దానికి సంబంధించి మండలము లో గల అన్ని రాజకీయ పార్టీల మండల స్థాయి అధ్యక్షులు, వర్కింగ్ ప్రెసిడెంట్ లతో మండల పరిషత్ అభివృద్ధి అధికారి & సహాయ జిల్లా ఎన్నికల అధికారి అధ్యక్షతన పొలిటికల్ పార్టీల మీటింగ్ ఈ రోజు నిర్వహించడం జరిగింది. ఇట్టి మీటింగ్ కు 1.బి.శివయ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్, 2.ఎన్.మహిపాల్ రెడ్డి, అధ్యక్షులు, భారత రాష్ట్ర సమితి 3.జి.శివరాజ్ గౌడ్, అధ్యక్షులు, భారతీయ జనత పార్టీ 4.అశోక్, వర్కింగ్ ప్రెసిడెంట్, భారత రాష్ట్ర సమితి హజారుకావడం జరిగింది. ఈ మీటింగ్ లో ముసాయిదా గ్రామ పంచాయతీ ఫోటో ఓటర్ల జాబిత (వార్డ్ ల వారిగా) ముసాయిదా గ్రామ పంచాయతీ పోలింగ్ స్టేషన్ ల పై ఎలాంటి అభ్యంతరాలు ఉన్న 30.08.2025 లోపు అభ్యంతరాలు స్వికరించబడుతాయి అని ఏవైనా అభ్యంతరాలు ఉన్నచో తెలియచేయాలని, వాటిని సరిచేయడం జరుగుతుంది అని మండల పరిషత్ అభివృద్ధి అధికారి & సహాయ జిల్లా ఎన్నికల అధికారి అన్ని పార్టీల అధ్యక్షులు, వర్కింగ్ ప్రెసిడెంట్ లకు వివరించి చెప్పడం జరిగింది. అలగే ఫైనల్ గ్రామ పంచాయతీ ఫోటో ఓటర్ల జాబిత (వార్డ్ ల వారిగా) గ్రామ పంచాయతీ పోలింగ్ స్టేషన్ లు తేది: 02.09.2025 నాడు ప్రచురించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో అన్ని రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.